# ప్రజా విముక్తి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి:4 సంచిక:1 జనవరి-జూన్, 2019

విషయ సూచిక:

1.పార్లమెంట్ ఎన్నికల బహిష్కరణ - 1
2.విప్లవ ప్రత్యామ్నాయ కార్యక్రమం - 4
3.కేసీఆర్ అవినీతి పాలన - 9
4.ఆదివాసులపై సుప్రీంకోర్టు తీర్పు - 12
5.అంతర్జాతీయ మహిళ దినోత్సవం - 14
6.ఫ్రాన్స్‌లో పసుపు చొక్కా ఉద్యమం- 15
7. ఫాసిజం -డిమిట్రాన్ - 18
8.వెనెజులా సంక్షోభం - 29
9.అమరుల చరిత్రలు - 30
10.పోరాట వార్తలు - 34

## బూటకపు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించండి! ప్రజల విప్లవ రాజకీయాధికారాన్ని స్థాపించుకుందాం!

### బి.జె.పి, టి.ఆర్.ఎస్, కాంగ్రెస్, టి.డి.పి, సీ.పి.ఐ, సీ.పీ.ఎమ్ పార్టీలు సామ్రాజ్యవాద తొత్తులే! ప్రజా వ్యతిరేకమైనవే. దోపిడీ దొంగ పార్టీలే!

### బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడండి!

### నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయండి!

ప్రియమైన ప్రజలారా!

అర్ధరాత్రి స్వాతంత్ర్యాన్ని పొందిన 72సం॥రాల బూటకపు స్వాతంత్ర్య భారతంలో 67ఏళ్ల బూటకపు పార్లమెంటరీ ఎన్నికల చరిత్రలో పీడిత ప్రజల న్యాయమైన మౌళిక సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రజలకు ప్రాథమిక హక్కులు కల్పించబడలేదు. మళ్లీ అలాంటి ఎన్నికల తంతును 17వ లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీల ఎన్నికల నాటకం ఏప్రిల్ 11నుండి మే 19వరకు జరిపేటందుకు దోపిడీ పాలకులు ప్రకటించారు. అయితే మన దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, 1947 ఆఘష్టు 15 స్వాతంత్ర్య ప్రకటనలు ఒట్టి బూటకమైనవి. వాస్తవానికి ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష వలస, అర్ధ భూస్వామ్య స్థానంలో నయా వలసరూపంలోని సామ్రాజ్యవాద పరోక్ష పాలన, దోపిడీ, అజమాయిషీ క్రింద ఉండే అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థ ఏర్పడింది. అందుచేత ఇక్కడ నిజమైన ప్రజాస్వామ్యం ఉనికిలోకి రాలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అంటే బూర్జువా ప్రజాస్వామ్యమే. అది ప్రజల పేరుతో ప్రజల్ని మోసం చేసి, దోపిడి చేసే బూర్జువా నియంతృత్వమే. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గొప్పలు చెప్పుకుంటూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనే మేలిముసుగును ధరించి సామ్రాజ్యవాదులకు ఊడిగం చేస్తూ దళారి నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలు పాలన కొనసాగిస్తున్నాయి. ప్రతి పాలకవర్గ పార్టీ సామ్రాజ్యవాదులపై ఆధారపడి ప్రపంచీకరణ ఆర్థిక విధానాలను అమలుచేస్తూ వారి చెప్పుచేతల్లోనే నడుస్తున్నాయి. రకరకాల పథకాలను ప్రకటించి ప్రజలను ప్రలోభపెడుతున్నారు. సంస్కరణలు అంటేనే అసలు సమస్యలు పరిష్కరించలేక పక్కదారి పట్టించే విధానం అలాంటి సంస్కరణలు ఎంత ఎక్కువ సంఖ్యలో వుంటే అంత పెద్దఎత్తున పేదరికం వున్నట్టే. ప్రతి ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు కుల, మత, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొడుతూ డబ్బు, మద్యం వెదజల్లుతూ గుండాగిరి చేస్తూ, రిగ్గింగులకు పాల్పడుతున్నారు. అధికారంలో వున్నవారు పోలీసు బలగాలను, ఎన్నికల కమీషన్‌ను, ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకొంటూ ఐటీ, సి.బి.ఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి సంస్థలతో దాడులు చేస్తున్నారు. అవినీతి, అక్రమాలు, దోపిడీ అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యమ ప్రజలను అరెస్టు చేసి జైళ్ళో పెడుతున్నారు. విప్లవకారులను బూటకపు ఎన్‌కౌంటర్‌లలో హత్యలు చేస్తున్నారు. ఈ ఎన్నికలు న్యాయంగా స్వచ్ఛందంగా జరగడం లేదు. ఇందులో ప్రజల పాత్ర నామమాత్రమే అందుకనే ఈ ఎన్నికలను బూటకపు ఎన్నికలని, వీటిని బహిష్కరించాలని, నిజమైన ప్రజల రాజకీయాధికారాన్ని స్థాపించుకోవాలని పిలుపునిస్తున్నాం.

2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో యూ.పీఏ-2 ప్రభుత్వంపై ఉన్న ప్రజా అసంతృప్తిని, ఆక్రోశాన్ని వ్యతిరేకతను ఉపయోగించుకొని సామ్రాజ్యవాదుల, కార్పొరేట్ల అండతో, వాగాడంబరంతో ప్రజలకు అనేక వాగ్ధానాలను కురిపించి ఎన్‌డియే బి.జె.పి కూటమి మోడీ నాయకత్వాన భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. కానీ ఈ 5సం॥రాల పాలనలో అది ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలుచేయకుండా ప్రజలపై దోపిడీ పీడనలను తీవ్రతరం చేసింది. ప్రపంచాన్ని సర్వనాశనం చేసిన జాత్యహంకారి హిట్లర్ స్ఫూర్తితో అధికారాన్ని చేపట్టిన బి.జె.పి, సంఘ్ పరివార్‌లు బహుముఖ దాడులకు దిగాయి. లౌకికం అన్న మాటను తొలగించారు. అమెరికా సామ్రాజ్యవాదంతో మిలాఖత్ అయి వాళ్ళ దోపిడీకి, నియంతృత్వానికి రాజకీయ ముఖంగా బి.జె.పి అధికారంలో వుంది. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల రూపాయి విలువ దిగజారిపోయి

డాలరుకు 73రూపాయలకు చేరుకుంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్టీ, పెట్రోల్ ధరల పెంపు, నిత్యావసరాల సరుకుల ధరల పెంపు పారిశ్రామిక, వ్యవసాయ సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుని ప్రజానికాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. అనేక కార్మిక చట్టాలకు తూట్లు పొడిచింది. కుంభకోణాల్లో బి.జె.పి గత కాంగ్రెస్ పార్టీని మించిపోయింది. దేశ చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా రాఫెల్ వెలుగుచూస్తుంది. వేలకోట్ల రూపాయల బ్యాంకు కుంభకోణాల్లో నేరస్తులు లలిత్ మోడీ, విజయ్ మాల్యా, మెహుల్ చౌక్సీ వంటి వారిని రక్షిస్తూ విదేశాలకు దాటించింది. కార్పొరేట్ కంపెనీలకు 12లక్షల కోట్ల రూపాయల పన్నుల రాయితీలను కల్పిస్తున్నది. కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వరంగ బ్యాంకులకు రుణపడి వున్న ఒకలక్ష 32వేల కోట్ల రూపాయల రుణాల్ని మాఫీచేసింది. రుణభారంతో అల్లాడుతున్న, పెద్దఎత్తున ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతాంగానికి మాత్రం ఒక్క పైసాకూడా మాఫీ చేయలేదు. మోడీ పాలనలో దేశం అప్పుల ఊబిలోకి కొట్టుకుపోయింది. మొత్తం రుణలు దాదాపు 90లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. ఆరోగ్యం, విద్య, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, సామాజిక సేవలపై, మన్‌రేగా, ఆహార భద్రత, అంత్యోదయ మొదలైన ప్రజా సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఖర్చు తగ్గిస్తున్నది. విద్య, ఆరోగ్య రంగాలను ప్రైవేటీకరించింది. ఆయుష్మాన్ భారత్ పథకం కార్పొరేట్ ఆస్పత్రులకు భారీ లాభాలను ముట్టజెప్పే పథకంగా మారిపోయింది. జన్‌ధన్ యోజన ద్వారా జమచేసిన 70వేల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు పెట్టుబడిగా ఉపయోగపడ్డాయి. తప్పుడు గణాంకాలతో అనేక పథకాలను గోరంతలను కొండంతలుగా ప్రచారం చేసుకుంటున్నారు. కేవలం దేశ-విదేశి కార్పొరేట్ల ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడే బుల్లెట్ ట్రెయిన్ పథకం, డిజిటల్ ఇండియా, ఎక్స్‌ప్రెస్ వేలు, అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాల వంటి ప్రాజెక్టులను చేపట్టి తన దోపిడీ వర్గ స్వభావాన్ని చాటుకున్నది.

కనిష్ఠ ప్రభుత్వంతో గరిష్ఠ పాలన అని చెప్పిన మోడీ సమస్త అధికారాలను తన గుప్పెట్లో, తన ఆర్ఎస్ఎస్ గుప్పెట్లో, నమ్మిన బంట్ల గుప్పెట్లో పెట్టుకున్నాడు. రక్షణ హోం, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక రంగంతో పాటు నీతిఆయోగ్, రిజర్వు బ్యాంకుల కార్యకలాపాలన్నీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ద్వారా తన చేతిలో పెట్టుకున్నాడు. మోడీ-షా, భాగవత్‌ల ముఠా దేశ ప్రయోజనాలను, నామమాత్ర ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి దేశంలో హిందూ ఫాసిజాన్ని నెలకొల్పారు. విద్యను కాషాయికరిస్తున్నారు. న్యాయవ్యవస్థ, సిబిఐ, ఆర్‌బిఐ, ఎన్నికల కమీషన్ యావత్తు రాజ్యాంగబద్ధ స్వతంత్ర్య సంస్థలలో జోక్యం చేసుకొని వాటిని కబ్జా చేసే ప్రయత్నాలు చేశారు. నోట్లరద్దు కాలంలో రిజర్వు బ్యాంకు చేయాల్సిన నిర్ణయాలు ప్రభుత్వం చేస్తూ వుండింది. సుప్రీంకోర్టుకు చెందిన 4గురు జడ్జీలు ప్రజల ముందుకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో వుందని మాట్లాడవలసి వచ్చింది. తినను తిననీయనని అనేక ప్రగల్భాలు పలికిన మోడీ పలు అవినీతి కుంభకోణాల్లో మునిగిపోయాడు. దేశ జనాభాలో ఒక శాతంగా వున్న కుబేరుల వద్ద దేశసంపదలో 73శాతం వుంటే క్రింది స్థాయిలో వున్న 99శాతం మంది వద్ద మాత్రం 27శాతం వున్నది. దేశంలో 50శాతంగా వున్న నిరుపేదలకు ఎటువంటి సంపద లేకుండాపోయింది. దేశంలో 49కోట్ల మంది ప్రజలు రోజుకు 20రూపాయలు కూడా ఖర్చుచేయలేని స్థితిలో అర్ధాకలితో దారిద్ర్య రేఖకు దిగువున బతుకులెల్లదీస్తున్నారు.

దేశంలో హిందూ ఫాసిస్టు ముఠా సామ్రాజ్యవాద సంస్కృతిని, హిందూ ఫ్యూడల్ సంస్కృతిని మేలవించి అమలు చేస్తోంది. భారతీయులందరూ హిందువులేనంటూ రెచ్చగొడుతున్నది. ప్రజలు "ఏం తినాలి, ఏం కట్టుకోవాలి, ఏం మాట్లాడాలి, ఏం ఆలోచించాలి" అనేది ఆదేసిస్తున్నది. ఇందుకు భిన్నంగా ఎవరు మాట్లాడిన ఎవరూ ఏం చేసినా వారిని జాతివ్యతిరేకులనీ, దేశద్రోహులనీ ప్రకటిస్తున్నారు. కాశ్మీర్ ఈశాన్య తదితర పీడిత జాతులపై, ప్రజలపై దాడులు తీవ్రతరం చేసింది. 7 దశాబ్దాలుగా కాశ్మీర్ ప్రజల ఆకాంక్షలను కాలరాస్తూ, దుర్మార్గంగా కాశ్మీర్ ప్రజలను హత్య చేస్తున్నా క్రమంలోనే పుల్వామాలో ఫిబ్రవరి 14న సిఆర్‌పిఎఫ్ వాహన శ్రేణి మీద పేలుడు పదార్థాలతో నిండిన వాహనంతో ఒక ఆత్మహుతి దళ సభ్యుడు దాడిచేసి 40మందికి పై జవాన్లను చంపివేశారు. ఈ ఘర్షణ వాతావరణాన్ని బీ.జె.పి మోడీ దిగజారిపోతున్న ప్రతిష్ఠను పెంచుకోవడానికి ఎన్నికల్లో విజయావకాశాలను మెరుగుపర్చుకోవడానికి నరేంద్ర హిట్లర్, సంఘ్‌పరివార్ కుటిల పన్నాగాలు పన్నింది. ఓట్ల పంటలకోసం సరిహద్దు ఆవల బాలకోట్ భారత వైమానిక దళం విమానాలతో దాడిచేసింది. నెత్తుటి వానలు కురిపించింది. ఉద్దేశ్యపూర్వకంగానే యుద్ధోన్మాదాన్నీ, కుహన దేశభక్తిని రెచ్చగొట్టి ఓట్లుగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. పచ్చి అబద్ధాలు, అతిశయోక్తులు ప్రచారం చేస్తున్నారు. అయోధ్యలో రామజన్మభూమి సమస్యను ఆరనిమంటలా రగిలిస్తున్నది. మసీదులు, చర్చీలను కూలగొట్టి దేవాలయాలను నిర్మిస్తున్నది. యువతీయువకులను నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ సేవించే సంస్కృతిని పెద్దఎత్తున వ్యాపింపజేస్తున్నది. పబ్స్-మల్టీప్లెక్స్‌ల సంస్కృతిని బహిరంగంగా అనుమతిస్తూనే జీన్స్ ధరించిన యువతులను తీవ్ర అవమానాలకు గురిచేస్తున్నది. మతాంతర, కులాంతర వివాహం చేసుకున్న జంటలపై లవ్ జిహాదీలు అనే ముద్ర వేసి "పరువు" పేరుతో హత్యలు చేస్తున్నది. "గో"రక్షణ పేరుతో ముస్లింలను, దళితులను హత్య చేసిన వారిని సన్మానిస్తూ, మూక హత్యలను ప్రోత్సాహిస్తున్నది. ఈ బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు మూడులు ఆధునిక విజ్ఞానాన్ని అపహాస్యం చేస్తూ దేశంలో ప్రాచీనకాలంలోనే మోటారు కార్లు, విమానాలు, ప్లాస్టిక్ సర్జరీలు కనుగొనబడ్డాయనే పుక్కటిపురాణ కథలను వల్లిస్తూ బూటకపు సైన్సును ముందుకు తెస్తున్నారు. భగవద్గీతను జాతీయ గ్రంథంగా చెబుతూ, దేశభక్తిని సృష్టించి రెచ్చగొడుతున్నది. భరించలేని అసహనంతో బ్రాహ్మణిజం ఊగిపోతున్నది. అఖండ భారతం అనే సిద్ధాంతం ద్వారా దేశీయ వైవిధ్యాలను, భిన్నత్వాలను కౄరంగా అణచివేస్తున్నది. "నవభారత నిర్మాణం" పేరుతో హిందూ రాజ్యస్థాపనకు పథకాలు వేస్తున్నది. 1947 దేశ విభజన సందర్భంగా జరిగిన హత్యాకాండ, 1984 సిక్కుల హత్యాకాండ, 1987 హాషింపురా హత్యాకాండ, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం, 2002 గుజరాత్ హత్యాకాండ, 2013 ఉత్తర ప్రదేశ్‌లో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు ముఠాలు సృష్టించిన మారణహోమం మొదలైన వాటికి ఈ హిందూ ఫాసిస్టు ముఠా సాంస్కృతిక వారసురాలిగా నిలబడి మధ్యయుగాల నాటి చాణక్య నీతిని అమలుచేస్తున్నది.

మోడీ-అమిత్ షా-మోహన్ భాగవత్ నేతృత్వంలోని హిందూ

ఫాసిస్టు ముఠా సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో సమాజాన్ని మత ప్రాతిపదికన ధృవీకరించడం కోసం బ్రాహ్మణవాద హిందూ ఫాసిజం రూపంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితిని అమలు చేస్తున్నది. ఫలితంగా సంఘ్‌పరివార్ శక్తులు దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా హింసాకాండకు పాల్పడుతున్నాయి.

బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టుల పాలన తన లక్ష్యాలను ఇక ఎంతమాత్రం రహస్యంగా ఉంచదలచుకలేదు. హిందూ ఫాసిస్టులు "విభజించు–పాలించు"తో "రెచ్చగొట్టు–పాలించు" అనే ఎత్తుగడలను జోడించి అమలుచేస్తున్నారు. రాజకీయ శత్రువులుగా మావోయిస్టులు, లౌకికవాదులు, ప్రజాస్వామిక వాదులు మరియు సామాజిక వర్గాలైన ముస్లింలు, దళితులు, ఆదివాసులు, క్రైస్తవులు, మహిళలు, పీడిత జాతులను ప్రకటించి హత్యలు చేస్తున్నారు. బ్రాహ్మణీయ సంస్కృతికి అడ్డుగా వున్న శ్రామిక వర్గ పీడిత ప్రజాసమూహాల సంస్కృతిని ధ్వంసం చేస్తూ బ్రాహ్మణీయ హిందూ సంస్కృతిని ప్రవేశపెడుతున్నాయి. బ్రాహ్మణీయ హిందూయిజం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలకు గొడ్డలిపెట్టు. భిన్నాభిప్రాయాన్ని భరించలేనంత అసహనంతో గోవింద్ పన్సారే, కల్బుర్గీ, దభోల్కర్, గౌరీ లంకేష్‌లను హత్య గావించారు. మోడీ హత్యకు కుట్ర పన్నారంటూ అర్బన్ నక్సల్స్ పేరుతో ప్రజాస్వామిక, దళిత, సామాజిక, ప్రజాసంఘాల కార్యకర్తలను అరెస్టులు చేసి జైళ్ళో నిర్బంధించారు. ఉక్కుపాదంతో తెలంగాణ సాయుధ పోరాటం వంటి అనేక పోరాటాలను అణచివేసిన రక్తపుటేరుల్లో ముంచి, హత్యలు గావించిన నరహంతకుడు వల్లబాయ్ పటేల్ విగ్రహాన్ని 185మీటర్ల ఎత్తుతో 3వేల కోట్ల రూపాయలతో మోడీ ప్రభుత్వం నిర్మించింది. దీనిని సాహసోపేత చర్యగా పేర్కొంటూ జాతీయోన్మాదాన్ని రెచ్చగొడుతున్నది. మోడీ రాజ్యంలో పేదల కోసం పని చేయడం ఒక నేరంగా మారిపోయింది. బీ.జె.పి–ఆర్‌ఎస్‌ఎస్ ముఠా శబరిమల అయ్యప్ప దేవాలయంలో మహిళల ప్రవేశంపై సుప్రీంకోర్టు తీర్పు పట్ల అవకాశవాదంతో వ్యవహరించింది. దీని నాయకత్వంలో అక్కడ నల్లబట్టలు వేసుకున్న హిందూ ఫాసిస్టు మూకలు రౌడీయిజం చెలాయించాయి. కేరళలో సంభవించిన మానవ నిర్మిత భారీ ప్రకృతి విపత్తు నుండి ప్రజల దృష్టిని పక్కదారి పట్టించాయి. మోడీ పాలనలో దేశవ్యాప్తంగా విచక్షణారహితంగా ఆదివాసులు, దళితులు, రైతుల భూములను గుంజుకొని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం, గ్రామాలనుండి ఇళ్ళనుండి గెంటివేయడంతో నిర్వాసిత సమస్య విపరీతంగా పెదిగిపోయింది. ఆదివాసులను అడవులనుండి గెంటివేయాలని సుప్రీంకోర్టు ద్వారా తీర్మానించారు. 5వ షెడ్యూల్ అమలులో వున్న ఆదివాసి ప్రాంతాలలో జల్–జంగల్–జమీన్‌పై ఆదివాసుల హక్కును కాలరాస్తూ, ఐదున్నర లక్షల ప్రభుత్వ కిరాయి సాయుధ బలగాలను మోహరించి తీవ్రమైన అణచివేతను కొనసాగిస్తున్నది. ప్రకృతి వనరుల దోపిడీకి అడ్డుగా వున్న మావోయిస్టు పార్టీ నాయకత్వాన కొనసాగిస్తున్నా విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ప్రజలపై యుద్ధాన్ని తీవ్రతరం చేసింది. "ఆపరేషన్ గ్రీన్ హంట్", ఇప్పుడు "సమాధాన్ దాడి" ద్వారా బూటకపు ఎన్‌కౌంటర్‌లు, డజన్ల కొలది నరసంహారాల ద్వారా తెల్లభీభత్సాన్ని సృష్టించింది. ఇందులో 450మంది విప్లవకారులను, 400మంది ప్రజలను(ఇందులో మహిళలు 220మంది)ని హత్య చేసింది. అనేక గ్రామాలను, ఇళ్లను తగులబెట్టి ఉపా వంటి నిర్బంధ చట్టాలను మోపి వేలాది మందిని జైలుపాలు చేసింది. వందమందికి పైగా ఆదివాసి యువతులపై అత్యాచారాలు చేసి వారిలో అనేకమందిని హత్య చేసింది. ఈ అణచివేత గురించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన హక్కుల, సామాజిక కార్యకర్తలను, వకీళ్లను బెదిరించింది, జైళ్లో పెట్టింది. ఈ విధంగా మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, పట్టణ మధ్యతరగతి దేశీయ బూర్జువా వర్గం, మహిళలు, దళితులు, ఆదివాసులు, మత మైనార్టీలు, పీడిత జాతులను దోచుకొని అణచివేసి సామ్రాజ్యవాదుల, దళారి నిరంకుశ బూర్జువా, భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చింది. దీనితో దోపిడీకి, అణచివేతకు గురైనాపీడిత వర్గాల ప్రజలు బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. దీనితో బీ.జె.పి, మోడీ గ్రాఫ్ పడిపోతున్నది. విశాల ప్రజా ఉద్యమం ద్వారా బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని అంతం చేద్దాం.

దేశంలోని పార్లమెంటరీ పార్టీలలో మరో ముఖ్యమైన పార్టీ కాంగ్రెస్. ఇది సామ్రాజ్యవాదానికి దాస్యం చేస్తూ నూటికి 90మందిగా వున్న కోట్లాదిమంది భారత పీడిత ప్రజలను దోపిడీ చేయడంలో కుఖ్యాత పాత్ర పోషించడంలో మొదటి వరుసలో వుంది. ప్రస్తుత ఎన్నికలలో ఏ విధంగానైనా అధికారాన్ని హస్తగతం చేసుకొనేందుకు గత నవంబర్, డిసెంబర్‌లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాలలో అధికారాన్ని హస్తగతం చేసుకున్న విధంగానే బీ.జె.పిపై ప్రజల్లో వున్న వ్యతిరేకతను వినియోగించుకొని అధికారంలోకి రావాలని చూస్తున్నది. ప్రజాకర్షక పోజుపెడుతున్నది. నిజానికి కాగ్రెస్ చరిత్రంతా పీడిత వర్గాలను, పీడిత జాతులను, ప్రజాఉద్యమాలను అనేక హత్యాకాండల ద్వారా అణచివేసిన చరిత్రనే. అనేక కుంభకోణాల చరిత్రనే. వీటిని దేశ ప్రజలు ఎన్నటికి మరిచిపోలేరు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం గురించి నీతులు వల్లిస్తున్నది. దేశంలో వివిధ పార్లమెంటరీ పార్టీలతో మహాకూటమిని ఏర్పాటు చేసి ఎన్నికల్లో గెలుపొందాలని కలలుగంటున్నది. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి తనకు ఓటు వేయమని అడిగే నైతికహక్కు లేదు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడమే కాకుండా నాయకత్వం కోసం ముఠా కొట్లాటల కారణంగా డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరాపరాజయం పొందింది.

టి.ఆర్.ఎస్ కేసిఆర్ పార్టీ 2014 మొదటి దశ ఎన్నికల్లో తెలంగాణ సాధన ఉద్యమ పార్టీగా తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలు ఓట్లువేసి గెలిపించారు. ఇలాంటి ఉద్యమ పార్టీ "బంగారు తెలంగాణ" పేరుతో అప్రజాస్వామిక, అవినీతి, నియంతృత్వ, కుటుంబ పాలన విధానాల వలన ఈ లోక్‌సభ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలు జరిగితే రెండవ ధపా అధికారంలోకి రాననే భయం పుట్టింది. మోడీతో లోపాయికారి ఒప్పందంతో ముందస్తు ఎన్నికల ఎత్తుగడతో ముందుకు వచ్చింది. అనేక జిమ్మిక్కులతో మోడీ ప్రభుత్వం మద్దతుతో, ఎలక్షన్ కమీషన్, పోలీసు యంత్రాంగాన్ని, కార్పొరేట్ మీడియా సహకారం, కార్పొరేట్ సంస్థలు అందించిన వేల కోట్ల రూపాయలు ఉపయోగించుకొని డబ్బు, మద్యం పారించి, కొన్ని జనాకర్షక పథకాలు, ప్రజలకు విశ్వాసం లేని ప్రతిపక్ష పార్టీల వలన టి.ఆర్.ఎస్ పార్టీ తిరిగి గెలిచింది. టి.ఆర్.ఎస్ పార్టీపై ప్రజలకు వ్యతిరేకత వున్నప్పటికి విశ్వాసం కోల్పోయిన ప్రతిపక్ష పార్టీలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు మరొక్కసారి చూద్దామని టి.ఆర్.ఆర్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారు.

తప్పా టి.ఆర్.ఎస్ పార్టీ బంగారు తెలంగాణ నిర్మిస్తుందనే భ్రమతో కాదు. ఇలా విజయం సాధించి కేసిఆర్ 2వ ధపా ముఖ్యమంత్రి అయ్యాడు. రెండునెలలు గడిచినా సరైన ముహూర్తం లేదని తీవ్ర విమర్శల తర్వాత ముఖ్యమైన పదవులను తన చేతిలో పెట్టుకొని కొద్దిమందిని మాత్రమే మంత్రి వర్గంలోకి తీసుకున్నాడు. యదావిధిగా కుటుంబ పాలనను కొనసాగిస్తున్నాడు. ప్రాంతీయ పార్టీలకు దేశంలో బి.జె.పి, వ్యతిరేక కూటమి అవసరం వుంది. కానీ వీరి మధ్య ఐక్యత లేదు. కొన్ని పార్టీలకు కాగ్రెస్ మీద నమ్మకం కుదరడం లేదు. దీనితో ప్రాంతీయ పార్టీల్లో చీలికలను టి.ఆర్.ఎస్, టి.డి.పి వినియోగించుకొని రెండు అవకాశవాద కూటమిలుగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే కేసిఆర్ బి.జె.పికి అనుకూలంగా లోపాయికారి ఒప్పందంతో ఫెడరల్ ఫ్రంట్ నినాదంతో కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లే కసరత్తులు మొదలుపెట్టాడు. అందుకే తప్పకుండా 16సీట్లు గెలవాలనీ టార్గెట్ పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోకి దిగాడు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను బట్టి కొడుకు కేటిఆర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమించి తాను ప్రధానమంత్రిగా లేదా కీలకమైన వ్యక్తిగా కావాలని కళలు కంటున్నాడు. రెండవ ధపా అధికారాన్ని చేపట్టినప్పటి నుండి తిరిగి కేసిఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో, కలప స్మగ్లర్ల పేరుతో సుప్రీంకోర్టు తీర్మానం ప్రకారం ఆదివాసులపై, వడ్రంగులపై, పీడిత ప్రజలపై ఫారెస్టు, పోలసుల ద్వారా ఉక్కుపాదం మోపుతున్నాడు. తాను కన్నకళలు నెరవేర్చుకోవడానికి "ఆపరేషన్ ఆకర్ష్" పేరుతో ప్రతిపక్ష పార్టీల ఎమ్.ఎల్.ఏలను తన పార్టీలోకి విలీనం చేసుకుంటున్నాడు. అందుకే తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు కేసిఆర్ ప్రజాకర్షక పథకాలతో నెరవేరవు. ప్రజాస్వామిక తెలంగాణ ద్వారానే సాధ్యమవుతాయి. టి.డి.పి చంద్రబాబునాయుడు మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో చక్రం తిప్పడం తెలంగాణ ప్రజలకు నచ్చలేదు. తిరస్కరించారు. గత్యంతరం లేని స్థితిలోనే ఇప్పుడు కాంగ్రెస్‌తో జతకట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నది. విప్లవోద్యమ నిర్మూలనకు కంకణం కట్టుకుని పని చేస్తున్నది. ఇది ప్రజా వ్యతిరేకమైనదే. సీపీఐ, సీపీఎమ్ వంటి రివిజనిస్టు పార్టీలు పీడిత ప్రజల సెక్షన్ల పోరాటాలను విప్లవ మార్గం నుంచి పక్కదారి పట్టిస్తున్నాయి. ఇందులో సీపీఎమ్ అధికారంలో వున్నప్పుడు ప్రజాఉద్యమాలను అణచివేస్తూ అధికారంలో లేనపుడు ప్రజలపక్షం వహిస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నది. ఇది విప్లవోద్యమాన్ని అణచివేయడంలో ప్రధాన పార్టీలతో పోటీపడుతున్నది.

ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలతో సహా ఈ పార్టీలన్నీ సామ్రాజ్యవాద దోపిడీవర్గ ప్రయోజనాలను కాపాడుతూ ప్రతిఘాతుక పాత్రను పోసిస్తున్నాయి. వీటి వర్గ స్వభావాన్ని ఎక్కడికక్కడ ఎండగట్టాలి. ఎన్నికల పార్టీలన్నీ ప్రజల నిజమైన ప్రజాస్వామ్యానికి, స్వావలంబనకు, దేశ సార్వభౌమాధికారానికి పూర్తిగా వ్యతిరేకం. అందుకే ఈ పార్టీలన్నింటినీ నిలదీయండి. ఓట్లు వేయకండి. ఎన్నికల బహిష్కరణ ప్రజల ప్రజాస్వామిక హక్కు. అందుకే మీరు ఈ ఎన్నికలను బహిష్కరిస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కండి. విప్లవ రాజ్యాధికారాన్ని సాధించుకుందాం.

## విప్లవ ప్రత్యామ్నాయ కార్యక్రమం

భారతదేశాన్ని సమూలంగా మార్చడం కోసం కార్మికవర్గ అగ్రగామిగా మా పార్టీ నాయకత్వంలో నాలుగు ప్రజాస్వామిక వర్గాల, పీడిత సామాజిక సెక్షన్ల, పీడిత జాతుల మైత్రిపై ఆధారపడిన విప్లవకర ఐక్యసంఘటనా ప్రభుత్వం – నూతన ప్రజాస్వామిక రాజ్యం వివిధ రంగాలలో చేపట్టే మౌలిక కార్యక్రమం గురించిన సంక్షిప్త చిత్రణను ఇక్కడ మేము అందిస్తున్నాం.

### నూతన రాజ్యయంత్రం–రాజ్యాంగం ఆవశ్యకత

మొట్టమొదట నూతన సామాజిక వ్యవస్థ కోసం, దాని పురోభివృద్ధి కోసం నూతన రాజ్యయంత్రాన్నీ, నూతన రాజ్యాంగాన్ని ఏర్పరచుకోవడం అవసరం. నిజానికి ప్రస్తుత రాజ్యయంత్రం–రాజ్యాంగమే దేశంలోని అశేష ప్రజానీకాన్ని అంతులేని నయావలస దోపిడీ పీడనలకు గురిచేయడంలో, పిడికెడు మంది ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా మారే క్రమం కొనసాగించడంలో ప్రధాన సాధనంగా ఉంది. దీంతో పాటు, ఇదే భారత సమాజంలో నిరంతరాయంగా వర్గాల మధ్య, సామాజిక సెక్షన్ల మధ్య వైరుధ్యాలు కొనసాగడానికి ప్రధాన సాధనంగా ఉంది. ఉదాహరణకు, వ్యవసాయంలో కులాధారిత అర్ధభూస్వామ్య సంబంధాలు, పరిశ్రమలలో నిరంకుశ దళారీ బడా పెట్టుబడి ఆధిపత్యం, కేంద్ర, రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు, కపటమైన రిపబ్లిక్కు సమాఖ్య, జాతుల అణచివేత, కులపరమైన అణచివేత–వివక్ష, మతపరమైన అణచివేత–వివక్ష, మహిళల పట్ల పితృస్వామిక ఆచరణతో పాటు వివిధ రకాల అణచివేత–వివక్ష, బాలలపై దోపిడీ, అణచివేత మొదలైనవి.

ఈ వైరుధ్యాలను, సమస్యలన్నింటినీ మార్క్సిజం–లెనినిజం–మావోయిజం మార్గదర్శకత్వంలో సవ్యంగా పరిష్కరిస్తూ సోషలిస్టు సమాజంగా విజయవంతంగా పరివర్తన జరిగేందుకు నూతన ప్రజాస్వామిక అధికారం నెలకొల్పడం తప్పనిసరి అవసరం. ఇందుకు ఒక నూతన రాజ్యయంత్రాన్నీ నిర్మించుకోవలసిన, ఒక నూతన రాజ్యాంగాన్ని–చట్టాలను రూపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉంటుంది. ఇందులో భాగంగా నూతన ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఎన్నుకునే ఎన్నికల వ్యవస్థ ఉంటుంది. నూతన రాజ్యయంత్రం నూతన ఎన్నికల వ్యవస్థ, నూతన రాజ్యాంగంపై ఆధారపడి ఉంటుంది.

నూతన ప్రజాస్వామిక రాజ్యయంత్రం–రాజ్యాంగం కార్మికవర్గ నాయకత్వాన కార్మిక–కర్షక పునాదిపై ఆధారపడి కార్మిక, కర్షక, పట్టణ మధ్యతరగతి, దేశీయ పెట్టుబడిదారుల, పీడిత సామాజిక సెక్షన్ల, పీడిత జాతుల ప్రజాస్వామిక రాజ్యయంత్రంగా–రాజ్యాంగంగా ఉంటుంది. ఇది ఈ నాలుగు వర్గాల, పీడిత సామాజిక సెక్షన్ల, పీడిత జాతుల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తూ వాటి పురోభివృద్ధికీ, ఉన్నత పరివర్తనకు ప్రధాన సాధనంగా ఉంటుంది. ఇందుకు మొట్టమొదట నేటి దోపిడీ పీడనలకు మూలమైన ఉత్పత్తి సంబంధాలను రద్దు చేసి,

నూతన ప్రజాస్వామిక రాజ్యానికి పునాదిగా ఉండే ఉత్పత్తి సంబంధాలను నెలకొల్పడంతో పాటు గత ఉత్పత్తి సంబంధాల పునాదిపై ఏర్పడిన, దోపిడీ వర్గాలకు సేవ చేస్తూ వాటికి ప్రాతినిధ్యం వహించిన రాజకీయాలను, సంస్థలను రద్దు చేస్తుంది. సామాజిక అణచివేత– వివక్షలను రద్దు చేస్తుంది. సాంస్కృతిక రంగంలో నిరంతరం విప్లవాన్ని కొనసాగిస్తుంది. ఇది దోపిడీ వర్గాల అవశేషాలను, కూలదోయబడిన దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే శక్తులను అదుపు చేస్తూ, విద్యావంతం చేస్తూ పరివర్తన చెందించడానికి వారిపై, సామ్రాజ్యవాద ఏజెంట్లపై, విప్లవ ప్రతీఘాతకులపై, దేశద్రోహులపై నూతన ప్రజాస్వామిక నియంతృత్వాన్ని అమలు చేస్తుంది. అశేష ప్రజల, దేశ సర్వతోముఖాభివృద్ధికీ దేశ స్వాతంత్ర్యాన్ని–సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికీ ఆర్థిక, రాజకీయ, సామాజిక, సైనిక, సాంస్కృతిక, పర్యావరణ తదితర కార్యక్రమాలన్నింటిలోనూ రాజ్య వ్యవహారాలన్నింటిలోనూ ప్రజల చైతన్యపూర్వక, క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తుంది. దేశంలోని వివిధ పీడిత వర్గాల, సామాజిక సెక్షన్ల, జాతుల మధ్య వివిధ రంగాలలో గల అంతరాలను తొలగిస్తూ మార్క్సిజం–లెనినిజం–మావోయిజం మార్గదర్శకత్వంలో సమాజాన్ని నూతన ఉన్నత దిశగా–సోషలిజం దిశగా నడిపించడానికి అన్ని రంగాల్లో ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వపరంగానూ, ప్రజలపరంగానూ కృషి చేస్తుంది. పార్టీ, ప్రభుత్వం, సైన్యం తదితర రంగాల్లోని అధికార యంత్రాంగంలో తలెత్తే నిరంకుశత్వం, అవినీతి, బంధుప్రీతి, వివక్ష తదితర ప్రజావ్యతిరేక, అభివృద్ధినిరోధక పోకడలను సకాలంలో అరికట్టడానికి చట్టపరంగా కృషి చేయడమే కాకుండా ప్రజలను–ప్రజా సంస్థలను (ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక రాజకీయ పార్టీలు, సాంస్కృతిక సంస్థలు తదితరమైనవి) ప్రోత్సహిస్తుంది, వాటికి ప్రజాస్వామిక హక్కులు కల్పిస్తుంది.

### వ్యవసాయ రంగం

నూతన ప్రజాస్వామిక రాజ్యం వ్యవసాయంలో దోపిడీ ఉత్పత్తి సంబంధాలను రూపుమాపుతుంది, వ్యవసాయం సామ్రాజ్యవాదంపై, బహుళజాతి కంపెనీలపై ఆధారపడేతత్వాన్ని అంతం చేసి, వ్యవసాయాన్ని వాస్తవికంగా అభివృద్ధి చేస్తుంది. ప్రస్తుతం దేశంలో మొత్తం వ్యవసాయ యోగ్యమైన 30 శాతం పైగా భూమి జనాభాలో 5 శాతంగా ఉన్న భూస్వాముల చేతుల్లో ఉంది. మొత్తం రైతుల్లో 65 శాతంగా ఉన్న భూమిలేని పేద రైతులచేతుల్లో ఉన్న భూమి ఒక హెక్టారు కంటే కూడా చిన్నది. నూతన ప్రజాస్వామిక రాజ్యం భూస్వాముల, మత సంస్థల భూమినంతటినీ జప్తు చేసుకుంటుంది, 'దున్నేవారికే భూమి' ప్రాతిపదికపై ఆధారపడి భూమిలేని, పేద రైతులకు, రైతుకూలీలకు అదనపు భూమిని పంపిణీ చేస్తుంది, ఇది భూమిలేని, పేద రైతుల ప్రభుత్వ, సహకార, ప్రైవేటు రుణాలను, రద్దు చేస్తుంది. రైతాంగాన్ని దోపిడీ చేసే రుణ వ్యాపార సంస్థలను తన నియంత్రణలోకి తీసుకుంటుంది. ఇది సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రజల శ్రమ, పెట్టుబడే ఈ సహకారానికి ముఖ్య ఆధారంగా ఉంటాయి, ఇందులో కీలకమైన అంశం శ్రమ. ఇది వినియోగదారుల–రుణదాతల సహకార సమితులను ప్రోత్సహిస్తుంది. ఇది పెట్టుబడిదారీ రైతుల పెద్ద వ్యవసాయ క్షేత్రాలను, కార్పొరేట్ రంగాలకు చెందిన వ్యవసాయ క్షేత్రాలను, ఫారం హౌసులను, ప్లాంటేషన్లు, తోటలు మొదలైన వాటి భూమినంతటినీ జప్తు చేసుకొని వాటిలో సమిష్టిగా వ్యవసాయం చేయించేందుకు ప్రాముఖ్యత ఇస్తుంది.

ఇది నీటిపారుదల, విద్యుదుత్పాదన కోసం నదీ లోయల్లో భారీ ప్రాజెక్టులను నిర్మించడం కాకుండా భూమి ఆకృతికి అనుగుణంగా, చిన్న–చిన్న ప్రాజెక్టులను, అంటే, చెక్‌డ్యాములు, చిన్న నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తుంది. తద్వారా పర్యావరణం దెబ్బతినకుండా చేస్తుంది, ప్రజలను విస్థాపన నుండి కాపాడుతుంది. ఏదేనీ భారీ ప్రాజెక్టును అనివార్యంగా నిర్మించాల్సిన పరిస్థితి ముందుకు వస్తే స్థానిక ప్రజల ఆమోదంతో, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మాత్రమే నిర్మిస్తుంది.

ఇది మార్కెట్ ఎగుడు–దిగుళ్లు, అప్పుల భారం నుండి రైతులను విముక్తి చేస్తుంది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నుండి బయటకు వస్తుంది. రైతుకు వ్యతిరేకమైన ప్రతీ విధానాన్ని తిరస్కరిస్తుంది. వ్యవసాయంలో బహుళజాతి కంపెనీల దోపిడీ చొరబాటును అడ్డుకుంటుంది. వ్యవసాయంలో నపుంసక, సంకర విత్తనాలను, భూమిని బంజరుగా మార్చే వ్యవసాయ ఉత్పాదితాలను (ఇన్‌పుట్లు) నిషేధిస్తుంది. మట్టిని, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని దేశవాళీ విత్తనాలను, ఎరువులను వినియోగిస్తుంది, వాటిపై పరిశోధనలను ప్రోత్సహిస్తుంది. ఇది వ్యవసాయంలో సహకార సమితులకు, చిన్న రైతులకు అవసరమైన వస్తువులపై సబ్సిడీ ఇస్తుంది. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తుంది. ఇది మొట్టమొదటగా ఆహారం విషయంలో, పోషకాహారం విషయంలో దేశాన్ని స్వయంసంపూర్ణం చేస్తుంది, సబ్సిడీలు ఇచ్చి చౌక ధరలకు ఆహార పంపిణీని గ్యారంటీ చేస్తుంది. ఇది ప్రభుత్వ పథకాలలో వ్యవసాయంపై ఖర్చుని పెంచుతుంది, దీనికి ప్రాధాన్యతనిస్తుంది. ఈ విధంగా ఇది "వ్యవసాయాన్ని పునాదిగా తీసుకొని పరిశ్రమను నాయకత్వంలో ఉంచే" సూత్రాన్ని, "రెండు కాళ్ల మీద నడిచే" వరుస విధానాలనూ అనుసరిస్తుంది.

### పారిశ్రామిక రంగం

నూతన ప్రజాస్వామిక రాజ్యం పరిశ్రమలను, వ్యాపారాలను సామ్రాజ్యవాద నియంత్రణ నుంచి దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల నియంత్రణ నుంచి పూర్తిగా విముక్తి చేస్తుంది. దానిని స్వావలంబనపై ఆధారపడినదిగా పునర్నిర్మాణం చేస్తుంది. ఇది సామ్రాజ్యవాదులకు, దళారీ బడా పెట్టుబడిదారులకు చెందిన యావత్తు పారిశ్రామిక, బ్యాంకు పెట్టుబడిని, సట్టా వ్యాపారుల పెట్టుబడిని, వారి భూమిని, భవనాలను, తోటలు మొదలైన వాటిని, ఉన్నతాధికారుల అపరిమితమైన సంపదను, బ్యాంకులలో ఉన్న వారి డబ్బును జప్తు చేసుకుంటుంది. ఇది బడా పెట్టుబడిదారులకు, విదేశీ పెట్టుబడిదారులకు చెందిన యావత్తు ఫ్యాక్టరీలను, బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను, ఇతర ద్రవ్య సంస్థలను, పరిశోధన–అభివృద్ధి విభాగాలు మొదలైన వాటిని <u>జాతీయం/దేశీయం</u> చేస్తుంది. ఇది

బడా పరిశ్రమల్లో దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, విదేశీ పెట్టుబడిదారుల పెట్టుబడి ఉనికిని పూర్తిగా రూపుమాపుతుంది. ఇది పాలకవర్గాల ద్వారా సామ్రాజ్యవాద ద్రవ్య సంస్థల నుంచి, దేశాల నుంచి తీసుకున్న రుణాలను రద్దు చేస్తుంది. ఇది మన పరిశ్రమలను ఆధారపడేలా చేసే/పరాధీనం చేసే ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థ మొదలైన సామ్రాజ్యవాద సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేస్తుంది. ఇది సామ్రాజ్యవాద ప్రాయోజిత ఉదారీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలను తిరస్కరిస్తుంది. ఇది సాధారణంగా ప్రభుత్వ పెట్టుబడిని బలోపేతం చేస్తూ పట్టణ, గ్రామీణ రంగాలలో పెట్టుబడి సంచయనంపై సీలింగును విధిస్తుంది.

ఇది వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకోవడం ద్వారా పరిశ్రమల స్థాపన-అభివృద్ధి జరుగుతాయి. ఇది శ్రమ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ప్రస్తుత అసమతుల్యతను దూరం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలను తగిన విధంగా అభివృద్ధి చేయడం, అక్కడ పరిశ్రమలను, వ్యాపారాలను అభివృద్ధి చేయడం ద్వారా పట్టణాలలో పెరుగుతున్న జనాభా వత్తిడిని తగ్గిస్తుంది. గ్రామీణ ప్రాంతాల నుండి పని-వ్యాపారం కోసం పట్టణ ప్రాంతాలకు వలసపోయే స్థితిని క్రమంగా అంతం చేస్తుంది.

నేడు సంఘటిత రంగంలో కేవలం 7 శాతం మంది పనిచేస్తున్నారు. నూతన ప్రజాస్వామిక రాజ్యం పరిశ్రమలలో ఉపాధి కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తుంది తప్ప లాభాలకు కాదు. ఇది కాంట్రాక్టు కార్మిక పద్ధతిని అంతం చేస్తుంది. ఇది ఆరు గంటల పని విధానాన్ని అమలు చేస్తుంది. ఇది మహిళలు, పురుషుల కోసం సమాన పనికి సమాన వేతనాన్ని గ్యారంటీ చేస్తుంది. ఇది బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపుతుంది. కార్మికులకు సామాజిక భద్రతనూ, భద్రమైన పని పరిస్థితులనూ కల్పిస్తుంది. ఇది పని చేసే హక్కును మౌలిక హక్కుగా గుర్తిస్తుంది. నిరుద్యోగ నిర్మూలన వైపుగా పురోగమిస్తుంది. నూతన ప్రజాస్వామిక రాజ్యం సెజ్ (ప్రత్యేక ఆర్థిక జోన్లను)లను రద్దు చేస్తుంది.

నూతన ప్రభుత్వం చిన్న, మధ్యతరహా పరిశ్రమలను కాపాడుతుంది. దేశీయ పెట్టుబడిదారీ పరిశ్రమలను, వ్యాపారాలను పరిమితం చేసి నియంత్రిస్తుంది. పరిశ్రమల, వ్యాపార వాణిజ్యాల, గృహ పరిశ్రమల, చేతివృత్తుల బహుముఖ అభివృద్ధి కోసం సహకార ఉద్యమాన్ని పూర్తిగా ప్రోత్సహిస్తుంది.

### జాతులకు స్వయంనిర్ణయాధికార హక్కు-స్వచ్ఛంద సమాఖ్య నిర్మాణం

నూతన ప్రజాస్వామిక రాజ్యం ప్రస్తుతం జరుగుతున్నట్లుగా సాయుధ బలంపై ఆధారపడి ఏ జాతినీ కూడా భారత సమాఖ్యలో భాగం చేసేందుకు పూనుకోదు. నేటి భారత విస్తరణవాద ప్రభుత్వం కశ్మీర్‌ను 5 లక్షల భారత సైన్యం ఉక్కుపాదాలతో అణగదొక్కుతున్నది. మణిపూర్, నాగాల్యాండ్, అసోంతో సహా యావత్తు ఈశాన్య ప్రాంతం నిజానికి సైనిక రాజ్యంగా మార్చివేసింది. నూతన రాజ్యం యావత్తు జాతులకు విడిపోయే హక్కుతో సహా స్వయంనిర్ణయాధికార హక్కును గుర్తిస్తుంది, వాటన్నింటికీ సమాన స్థాయిని కల్పించి, సమానతపై ఆధారపడి దేశాన్ని ఐక్యం చేస్తుంది. భారత సమాఖ్యలో ఉండే జాతి, రక్షణ, విదేశీ వ్యవహారాలు, కరెన్సీ మొదలైన విషయాలు మినహా యావత్తు ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక వ్యవహారాలలో స్వావలంబనను కలిగి ఉంటుంది. ఈ విధంగా ప్రజాస్వామికంగా, పరస్పర ఆమోదంపై, సహకారంపై ఆధారపడి ఫెడరల్ రిపబ్లిక్కుల స్వచ్ఛంద సమాఖ్యను ఈ రాజ్యం స్థాపిస్తుంది. ఈ రాజ్యం యావత్తు జాతుల భాషలకు సమాన స్థాయిని కల్పిస్తుంది. ఇది లిపి లేని భాషల అభివృద్ధికి తోడ్పడుతుంది. దేశీయ భాష లేదా అనుసంధాన భాష అనే పేరుతో ఏ రూపంలోనూ ఈ రాజ్యం ఇతర జాతులపై ఏ భాషను కూడా రుద్దబోదు. ఇది వివిధ జాతుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుంది. జాతుల నడుమ ఉన్న వివిధ సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తుంది.

### కుల అణచివేత-వివక్షల నిర్మూలన

నూతన ప్రజాస్వామిక రాజ్యం భూస్వాముల రాజకీయ అధికారాన్ని ధ్వంసం చేయడం ద్వారానూ, దున్నేవారికే భూమి ప్రాతిపదికన వారి భూమిని పంపిణీ చేయడం ద్వారానూ, భూమిలేని, పేద రైతుల నాయకత్వం కింద ఉండే కొత్త అధికారం ద్వారానూ (వీరిలో పెద్ద సెక్షన్లు దళితులు, ఆదివాసులు, ఇతర పీడిత కులాల నుండి వచ్చినవారే అయి ఉంటారు), సమాజంలో కుల ఆధారిత భూస్వామ్య పునాదిలో పాతుకుపోయి ఉన్న కులవ్యవస్థను రూపుమాపే క్రమాన్ని ఆరంభిస్తుంది. ఇందుకు ప్రత్యేక నిర్మాణ, పోరాట రూపాలను ఎంచుకోవడం ద్వారా శాస్త్రీయ సోషలిస్టు దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా బ్రాహ్మణవాద భావజాలాన్నీ, కులవివక్షనూ, అసమానతలనూ నిర్మూలించి, అంటరానితనాన్ని, మొత్తంగా కులవ్యవస్థనూ సంపూర్ణంగా నిర్మూలించే వైపు కృషి చేస్తుంది. ఇది కులవివక్ష పాటించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తుంది. అప్పటి వరకూ దళితులకూ, ఇతర సామాజిక పీడిత కులాలకు ఊతమివ్వడానికి రిజర్వేషన్లతో సహా ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుంది.

### మహిళలకు సమాన హక్కు

ఇది మహిళలకు వ్యతిరేకంగా అన్ని రకాల వివక్షను రూపుమాపే దిశగా పురోగమిస్తుంది. ఇది పురుషాధిపత్యాన్నీ, పితృస్వామ్యాన్నీ రూపుమాపేందుకు పోరాడుతుంది. ఇది భూమితో పాటు ఆస్తిపై వారి సమాన హక్కును కూడా గ్యారంటీ చేస్తుంది. ఇది సతీసహగమనం, బాల్య వివాహాలు, వరకట్నం, లింగ వివక్ష మొదలైన మహిళా వ్యతిరేక తప్పుడు రుగ్మతలపై నిషేధం విధిస్తుంది. ఇందుకు ఒడిగట్టిన దోషులకు శిక్ష విధిస్తుంది. ఇది వినియోగవాదాన్నీ (కన్‌జ్యూమరిజం), మహిళలను అంగడి సరుకుగా వాడుకునే - అశ్లీల సాహిత్యం, నగ్న విజ్ఞాపనలు, అందాల పోటీలు మొదలైన ప్రతీ ఒక్క సామ్రాజ్యవాద-పెట్టుబడిదారీ రుగ్మతలను నిషేధిస్తుంది. ఈ రాజ్యం వేశ్యావృత్తిలో కూరుకుపోయిన మహిళలకు పునరావాసం కల్పిస్తుంది. వారికి సామాజిక గుర్తింపును కల్పిస్తుంది. ఇది మహిళలను ఇంటిపని అనే జైలు నుంచి విముక్తి చేస్తుంది, సామాజిక ఉత్పత్తి, ఇతర కార్యకలాపాలలో వారి భాగస్వామ్యాన్ని గ్యారంటీ చేస్తుంది. స్త్రీలు ఎదుర్కొనే అణచివేత, వివక్షలను వేగంగా నిర్మూలించడానికి ప్రత్యేక విధానాలను ప్రోత్సహిస్తుంది. వారికి రిజర్వేషన్లతో సహా ప్రత్యేక సదుపాయాలను ఖాయం చేస్తుంది.

### ఆదివాసులకు స్వయం ప్రతిపత్తి

ఇది జల్-జంగల్-జమీన్‌పై ఆదివాసుల-మూలవాసుల సమిష్టి యాజమాన్యాన్ని గుర్తిస్తుంది. వాటిని ప్రజా ప్రయోజనాల కోసం

వినియోగించడం కోసం, ఆ సముదాయాలను ప్రోత్సహిస్తుంది. ఇది యావత్తు ఆదివాసీ సముదాయాల సంపూర్ణ అభివృద్ధి కోసం, వాటికి వివిధ స్వావలంబన అధికారాలను గ్యారంటీ చేస్తుంది. దానికి అనుగుణంగా ప్రత్యేక విధానాలను అమలు చేస్తుంది.

### లౌకిక రాజ్య నిర్మాణం

రాజ్యాంగం లౌకికమైనదని ప్రకటించినప్పటికీ, భారత రాజ్యం 'హిందీ, హిందు, హిందుస్తాన్' అనే బ్రాహ్మణవాద, జాతీయోన్మాద భావజాలంతో కూడుకొని ఉంది. నూతన ప్రజాస్వామిక రాజ్యం రాజ్యానికి మతం రంగు పులమడానికీ, అన్ని రకాల మత ఛాందసత్వాలకూ వ్యతిరేకమైనది. ఇది మత మైనారిటీలపై అత్యాచారాలను, మత ప్రాతిపదికతో కూడిన సామాజిక అసమానతలను రూపుమాపుతుంది. ఇది మత మైనారిటీల సామాజిక–ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక విధానాలను అమలు చేస్తుంది. ఇది మత వ్యవహారాలలో రాజ్యం జోక్యాన్ని రూపుమాపుతుంది. దీంతో పాటు, ఇది రాజకీయ లక్ష్యాల కోసం మతాన్ని వినియోగించడాన్ని అడ్డుకుంటుంది. ఇది మతాన్ని పాటించడంలో, పాటించకపోవడంలో వ్యక్తిగత స్వేచ్ఛకు గ్యారంటీ కల్పిస్తుంది.

### నూతన ప్రజాస్వామిక సంస్కృతి నిర్మాణం

భారత సమాజం వేలాది యేళ్లుగా కులపరంగా విభజించబడిన బ్రాహ్మణవాద కుల, సామాజిక అంతరాలు, వివక్ష, ఆచారాలు, అంధవిశ్వాసాలపై ఆధారపడిన సమాజంగా ఉంది. బ్రాహ్మణవాదం ఇక్కడి భూస్వామ్య విధానానికి సాంస్కృతిక వెన్నెముక లాంటిది. నూతన రాజ్యం ఉన్మాదపూరిత కులతత్వాన్నీ, పుట్టుకపై ఆధారపడి సామాజికంగా ఉన్నత, నీచ భేదాలు, అంటరానితనం, వివక్షలను పూర్తిగా రూపుమాపే వైపు పురోగమిస్తుంది.

ఇది ఆదివాసుల పట్ల వివక్షను రూపుమాపుతుంది.

ఇది దేశంలో బ్రాహ్మణవాద హిందూ మతోన్మాద భావజాల ప్రభావంతో మతమైనారిటీల పట్ల వ్యాప్తి చెందిన అణచివేత–వివక్షను నిర్మూలిస్తుంది.

సమాజంలో శాస్త్రీయ, హేతువాద దృక్పథాన్ని ప్రోత్సహిస్తుంది.

ఇది శిథిలమవుతున్న భూస్వామ్య, వలసవాద, సామ్రాజ్యవాద సంస్కృతి స్థానంలో నూతన ప్రజాస్వామిక, ప్రగతిశీల సంస్కృతిని స్థాపిస్తుంది. మార్క్సిజం–లెనినిజం– మావోయిజం మార్గదర్శకత్వంలో సోషలిస్టు–కమ్యూనిస్టు సంస్కృతి సాధన దిశలో పురోగమిస్తుంది.

### కేంద్ర–రాష్ట్ర సంబంధాలు

ఈ నూతన రాజ్యం అన్ని స్థాయిల్లో ప్రజల ప్రజాస్వామిక రాజ్యాంగానికి అనుగుణంగా, దానిపై ఆధారపడి విప్లవ ప్రజా సమితుల ద్వారా, ప్రజా ప్రభుత్వ పరిషత్తుల ద్వారా ప్రజల రాజకీయాధికారాన్ని స్థాపిస్తుంది. ఇది ప్రతినిధి సభలను బాతాఖానీ క్లబ్బులుగా, వంతపాడేవిగా కాకుండా, సరైన కార్యనిర్వహణాధికార కేంద్రాలుగా అభివృద్ధి చేస్తుంది. ఇది భారత రాజకీయాలు, పాలన, సంస్కృతిలో కొనసాగుతున్న యావత్తు వలసవాద చట్రాలను, చట్టాలను, ప్రభావాలను రూపుమాపుతుంది.

యావత్తు ప్రజల కోసం అభివ్యక్తి స్వాతంత్ర్యం (మాట్లాడే స్వాతంత్ర్యం, రాసే స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం)తో పాటు సమావేశ హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె హక్కు, ప్రదర్శన జరుపుకునే హక్కు వంటి ప్రజాస్వామిక హక్కులను ఈ రాజ్యం గ్యారంటీ చేస్తుంది. ఇది రాజ్యాధికారం ద్వారా ప్రతి రోజూ పాలనా పనులను నడపడంలో ప్రజల భాగస్వామ్యాన్నీ, రాజ్యాధికారంపై ప్రజల నియంత్రణాధికారాన్ని గ్యారంటీ చేస్తుంది, ఈ అధికారాన్ని తగ్గించే ప్రతీ ప్రయత్నాన్నీ అడ్డుకుంటుంది.

ఇది కేంద్ర, రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నెలకొని ఉన్న యావత్తు అసమాన సంబంధాలను రూపుమాపి ఆరోగ్యవంతమైన సంబంధాలుగా పునర్నిర్మిస్తుంది. ఇది కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆచరణ క్రమంలో తలెత్తే ఏ సమస్యనైనా సమాఖ్య మౌలిక కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామికంగా, పరస్పర సహకారంతో సంప్రదింపుల ద్వారా పరిష్కరిస్తుంది. రాష్ట్రాలకు రక్షణ, విదేశీ వ్యవహారాలు, కరెన్సీ మొదలైన విషయాలు మినహా ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక వ్యవహారాలలో స్వావలంబనను కల్పిస్తుంది. కేంద్ర, రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉనికిలో ఉన్న ఆధిపత్య సంబంధాలను రూపుమాపుతుంది.

ఇది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి ద్వారా ప్రాంతీయ అసమానతలను రూపుమాపే వైపు పురోగమిస్తుంది. ఇది ప్రాంతాల మధ్య నదీజలాల పంపిణీ, సరిహద్దు వివాదాలు వంటి సమస్యలను ఉమ్మడి ఆమోదంతో పరిష్కరిస్తుంది.

### సంక్షేమ రాజ్యం

ఇది ఉపాధి, విద్య, వైద్యం హక్కులను మౌలిక హక్కులుగా గ్యారంటీ చేస్తుంది. నిరుద్యోగాన్ని నిర్మూలించే వైపుగా ప్రణాళికాబద్ధ కృషిచేస్తుంది. ఇది నిరంకుశ బడా పెట్టుబడికి, సామ్రాజ్యవాదానికి సేవ చేసే లక్ష్యంతో రూపొందించబడిన విద్యా విధానాన్ని రూపుమాపుతుంది. కార్మిక, కర్షక తదితర శ్రమజీవి ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా, దేశ ప్రయోజనాలు, ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకునే, ఉత్పత్తితో సంబంధాన్ని కలిగి ఉండే ప్రజాస్వామిక, శాస్త్రీయ విద్యా విధానాన్ని అభివృద్ధి చేస్తుంది. ఈ రాజ్యం నిరుద్యోగ భృతిని, సామాజిక బీమాను అమలు చేస్తుంది. ప్రజల జీవనస్థాయిని మెరుగుపరిచేలా గ్యారంటీ ఇస్తుంది.

ఇది శారీరక వికలాంగులకు, మానసిక అసమర్థులు–వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, అంగలోపంతో బాధపడే ఇతర ప్రజలకు తగిన ఆర్థిక, సామాజిక భద్రతను, ఆరోగ్యకరమైన సామాజిక–సాంస్కృతిక వాతావరణాన్ని కల్పిస్తుంది.

ఇది యావత్తు ప్రజల కోసం, ప్రత్యేకించి, కార్మికులు, రైతులు, ఇతర శ్రమజీవి ప్రజల కోసం ఉన్నత ఆరోగ్య, ఉచిత వైద్య సేవలకు గ్యారంటీ కల్పించే ఒక ప్రజా వైద్య విధానాన్ని అమలు చేస్తుంది. యావత్తు దేశ ఆరోగ్య రంగం ప్రజా ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది. వైద్యులు ఆసుపత్రికి వెళ్లడం అనివార్యం చేస్తుంది.

ఇది తాగునీరు, కరెంటు, రవాణా, కమ్యూనికేషన్, ఇతర ప్రజోపయోగ రంగాలలో లాభం కోసం పనిచేసే ప్రైవేటు వ్యవస్థలను రూపుమాపుతుంది. యావత్తు రంగాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకొస్తుంది. ఇది మానసిక, శారీరక శ్రమకు మధ్య అంతరాన్ని క్రమంగా తగ్గించేందుకు ప్రయత్నిస్తుంది. ఇది యావత్తు భారీ పన్నులను రూపుమాపుతుంది. ప్రస్తుత పన్నుల విధానాన్ని రద్దు చేస్తుంది,

సరళమైన, ప్రగతిశీల పన్నుల విధానాన్ని అమలు చేస్తుంది.

### ప్రజా న్యాయ విధానం

ఇది ప్రజా అనుకూల ప్రగతిశీల, ప్రజాస్వామిక దృక్పథాన్ని అవలంబిస్తూ అందరినీ సంస్కరించడం కోసం హేతబద్ధ న్యాయాన్ని గ్యారంటీ చేసే న్యాయ విధానాన్నీ, న్యాయ వ్యవస్థను అమలు చేస్తుంది. ఈ దిశలో ఇది అధిక ఖర్చుతో కూడిన నేటి న్యాయ విధానాన్ని తొలగించి ప్రజలకు అందుబాటులో ఉండే న్యాయ విధానాన్ని తయారు చేస్తుంది.

### పర్యావరణం–విస్థాపన

లాభాల వేటలో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ప్రత్యేకించి అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడిదారులు పర్యావరణానికి ఎంతగా ధ్వంసం చేసారంటే భూమి అస్తిత్వమే సంక్షోభంలో పడిపోయింది. నూతన ప్రజాస్వామిక రాజ్యం ప్రపంచంలో భావసారూప్యత ఉన్న ఇతర దేశాలతో కలిసి కాలుష్యాన్ని తగ్గించే విధంగా, దానికి అయ్యే ఖర్చు భరించే విధంగా సామ్రాజ్యవాద దేశాలపై ఒత్తిడి తీసుకువస్తుంది. ఇది పెద్ద నదీలోయ ప్రాజెక్టులను, అడవుల నరికివేతను, ఇతర పర్యావరణ వ్యతిరేక ప్రాజెక్టులను నిరుత్సాహపరుస్తుంది, అవసరమైతే వాటిని నిషేధిస్తుంది.

భారతదేశంలో నిర్మించిన వివిధ ప్రాజెక్టుల కోసం 1947 నుంచి ఇప్పటి వరకు 6 కోట్ల మందికి పైగా ప్రజలు విస్థాపితులయ్యారు. ఇందులో ఎక్కువగా ఆదివాసులు ఉన్నారు. ఈ రాజ్యం ప్రజాభిప్రాయాన్ని సేకరించకుండా, పర్యావరణానికి నష్టం కలిగిస్తూ, ఏ ప్రదేశంలోనూ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టదు. ప్రజా ప్రయోజనం కోసం చేపట్టే ఏ ప్రాజెక్టు వలన అయినా విస్థాపన జరిగే స్థితిలో సంపూర్ణ పునరావాసానికీ, ఉపాధికీ గ్యారంటీ ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టును ప్రారంభించడం జరుగుతుంది.

### అంతర్జాతీయంగా సౌహార్ద సంబంధాలు కలిగిన సార్వభౌమాధికార దేశం

ఇది సామ్రాజ్యవాదదేశాలతో ప్రస్తుత అభివృద్ధి నిరోధక, ప్రజావ్యతిరేక ప్రభుత్వం చేసుకున్న యావత్తు అసమాన, దేశవ్యతిరేక, దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ఒప్పందాలను రద్దు చేస్తుంది. ఈ రాజ్యం దేశ భద్రత కోసం ప్రజలను సాయుధం చేస్తుంది, దేశ రక్షణలో ప్రజల పాత్రను పెంపొందిస్తుంది.

ప్రస్తుత పాలకుల విస్తరణవాద కోర్కెలకు వ్యతిరేకంగా ఈ రాజ్యం తన పొరుగు దేశాలతో సౌహార్ద సంబంధాలను నెలకొల్పుకుంటుంది. ఇది పొరుగు దేశాలతో గల సరిహద్దు సమస్యలను, నీరు, ఇతర సమస్యలను శాంతియుతంగా, న్యాయమైన విధంగా పరిష్కరించుకునేందుకు పూర్తిగా ప్రయత్నం చేస్తుంది. ఈ రాజ్యం పొరుగు దేశాలతో ఎన్నటికీ విస్తరణవాద పద్ధతుల్లో వ్యవహరించదు.

నేటి ప్రపంచంలో వివిధ సామాజిక వ్యవస్థలు గల దేశాలతో సంబంధాలలో ఈ రాజ్యం కింద పేర్కొన్న ఐదు సూత్రాలను అమలు చేస్తుంది 1. ప్రాదేశిక సమగ్రత, 2. సార్వభౌమాధికారం పట్ల పరస్పరం గౌరవం, 3. పరస్పరం దురాక్రమణలకు పూనుకోకపోవడం, 4. ఒకరు మరొకరి అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం, 5. సమానత్వం–పరస్పర ప్రయోజనం–శాంతియుత సహజీవనం.

☆

భారత కార్మికవర్గ అగ్రగామి దళం, భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ అయిన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కార్మికవర్గ అంతర్జాతీయతకు కట్టుబడి వుంటుంది. రివిజనిజం, ప్రత్యేకించి మితవాద, అవకాశవాదం, నేడు ప్రపంచ కార్మికవర్గ విప్లవానికీ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రధాన ప్రమాదకారి. దీనితో పోరాడకుండా, దీన్ని ఓడించకుండా ఏ దేశంలోనైనా విప్లవం వైపుకు ఒక్క అడుగు అయినా వేయడం సాధ్యం కాదు. అందుకనే వర్గపోరాటాన్ని, విప్లవ యుద్ధాన్ని పురోగమింపజేయడంలో భారత కార్మిక వర్గం మితవాద, 'అతివాద' అవకాశవాదాలు రెండింటితో పోరాడాలి. గత విప్లవాల నుండీ, తదుపరి రష్యా, చైనాల్లో పెట్టుబడిదారీ పునరుద్ధరణ నుండీ గుణపాఠాలు తీసుకున్న పార్టీ. ముఖ్యంగా రివిజనిస్టు వ్యతిరేక పోరాటంలో అత్యంత ఆధునికమైన శ్రామిక వర్గ మహత్తర సాంస్కృతిక విప్లవానుభవాల ఔచిత్యాన్ని తప్పక సమర్థించాలి. అందుకని నేడు ప్రపంచంలోని అన్ని నిజమైన మార్క్సిస్టు–లెనినిస్టు–మావోయిస్టు పార్టీలతో, గ్రూపులతో, శక్తులతో అది ఐక్యతను ఏర్పర్చుకోవాలి. అది ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంతో, పీడిత జాతులూ, ప్రజలతో కూడా ఐక్యతను నెలకొల్పుకోవాలి. వారితో ఐక్యం కావడం ద్వారా ఒకరి నుండి మరొకరు నేర్చుకోవడం అనే ఆచరణ ద్వారా ఈ భూమండలం నుండి విప్లవ ప్రతీఘాతుక శక్తులనూ, సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించానికి జరిగే పోరాటంలో అది భాగం అవుతుంది.

**– భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), పార్టీ కార్యక్రమం – 33వ పాయింట్**

## తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు కేసీఆర్ ప్రజాకర్షక పథకాలతో నెరవేరవు. అప్రజాస్వామిక, అవినీతి అధికార టీఆర్ఎస్ పార్టీకే మళ్ళీ తిరిగి అధికార పట్టం కట్టిన తెలంగాణ ప్రజలు.

పార్లమెంట్ ప్రజాస్వామ్యం వట్టి బూటకమని అది ప్రజల మౌళిక సమస్యలు పరిష్కరించదని కొనసాగుతున్న అభివృద్ధి నిరోధకుల పాలనను ఎన్నికల తంతును ప్రజలు అర్థం చేసుకున్నారు. వ్యతిరేకిస్తున్నారు. అయినా అనివార్యంగానే దోపిడీ వర్గ పార్టీలలో ఏది కొంత బెటర్‌గా ఉంటే దానికి ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అది మళ్ళీ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకోవడంతో దాని స్థానే మరో పార్టీకి ప్రజలు పట్టం కడుతున్నారు. అంటే ఎన్నికల ద్వారా ప్రభుత్వాలు మారుతాయే గాని వాటి విధానాలు మారవు. బూర్జువా పార్లమెంటరీ వ్యవస్థలో ఎన్నికల్లో పాల్గొనే పార్టీల వర్గ స్వభావం అంతా ఒకటే. ఎవరు గెలిచినా ఎవరు ఓడినా ప్రజల సమస్యలు తీరవు. సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య అనుకూలమైన పాలన మాత్రమే కొనసాగిస్తారు. వాళ్ళంతా అధికారం కోసం ఆస్తుల సంపాదన కోసం ఎన్నికల్లో పోటీ పడుతుంటారు తప్పా ప్రజల మేలు కోసం కాదు. అందువల్లనే రాజకీయ నాయకుల ఆదాయాలు వందల రెట్లు అధికంగా పోగుపడుతున్నాయి. అందుకే నేతి బీరలో నెయ్యి లేదనేది ఎంత వాస్తవమో-పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రజాస్వామ్యం, స్వావలంబనా, పౌరహక్కులు, స్వేచ్ఛ లేదనేది అంతే వాస్తవం. అయినప్పటికీ ఈ విధానం ప్రజలకు ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పడేవరకు కొనసాగుతుంది.

ఈ నేపథ్యంలో నుండే తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 7న జరిగిన ముందస్తు బూటకపు అసెంబ్లీ ఎన్నికలను చూడాలి. అధికార టీఆర్ఎస్ పార్టీని వ్యతిరేకిస్తునే రెండవ సారి తిరిగి గెలిపించారు. ఇది ఆ పార్టీపై ప్రజలు అమిత ప్రేమతో చేసింది కాదు. 2014లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్‌ను ఇష్టం ఉన్న లేకున్నా తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. ఇలాంటి ఉద్యమ పార్టీ ఈ నాలుగున్నర సం॥రాల కాలంలో తాను అవలంభించిన అప్రజాస్వామిక, అవినీతి, నియంతృత్వ విధానాల ఫలితంగా తాను అధికారంలోకి రాననే భయం పుట్టింది. ముందస్తు ఎన్నికల ఎత్తుగడ వేసింది. అది ఫలించింది. టీఆర్ఎస్ (కేసీఆర్) పార్టీ గెలవడానికి అనేక (కారణాలు) అంశాలు దోహదపడ్డాయి. 1.ఎన్నికలకు పోయేముందు కూడా ఇతర బూర్జువా పార్టీలకన్నా టీఆర్ఎస్ పార్టీయే బలంగా వుంది. 2.మలి దశ ఉద్యమ కాలం నుండే కాంగ్రెస్, టీడిపి, బీజెపి, సీపిఐ, సీపిఎం తదితర పార్టీలు తెలంగాణ ప్రజల విశ్వాసం కోల్పోయి అవి ఇంకా ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేదు. అందుకే కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజాకూటమిగా ఏర్పడినా చిత్తుగా ఓడిపోయాయి. 3.ప్రజలు చాలా నియోజకవర్గాల్లో అధికార పార్టీ అభ్యర్థులను మొదటి ప్రచార దశలోనే అడ్డుకున్నా, నిలదీసినప్పటికీ వారికి ప్రత్యామ్నాయంగా ప్రతిపక్ష పార్టీలు విశ్వసనీయత, బరోసాను కల్గించలేకపోయాయి. పోలింగ్‌కు 15రోజుల ముందు కూడా కూటమి అభ్యర్థులను ప్రకటించకపోవడం, అభ్యర్థులు ఎవరో ప్రజలకు తెలియకపోవడం కాంగ్రెస్ మేనిఫెస్టో టీఆర్ఎస్ మేనిఫెస్టో కన్నా కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా వున్నప్పటికీ ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ఫెయిల్ అయ్యింది. ప్రాపగండ చేయడంలో, టీఆర్ఎస్ విధానాలను ఎండగట్టడంలో ఫెయిల్ అయినవి. 4.మళ్లీ చంద్రబాబు తెలంగాణ రాజకీయాల్లో చక్రము తిప్పడం కొంత తెలంగాణలోని వివిధ సెక్షన్ల ప్రజలకు నచ్చలేదు. తీవ్రంగా వ్యతిరేకిస్తూ న్యూట్రల్‌గా ఉన్నవారు కూడా టీఆర్ఎస్ వైపు మొగ్గుచూపారు. చంద్రబాబు రూపంలో కూటమికి మైనస్-నెగెటివ్ ప్రభావం పడింది. తెలంగాణ సెంటిమెంట్‌ను టీఆర్ఎస్ పార్టీ రెచ్చగొడుతూ ప్రచారం చేసుకొని తన ఓటు బ్యాంకును పెంచుకున్నది. 5 జనాకర్షణ పథకాలైన రైతుబంధు, కళ్యాణలక్ష్మి, సాదిముబారక్, కంటివెలుగు, కేసీఆర్ కిట్టు, 24 గంటల కరెంట్, అంగన్‌వాడి, ఆశావర్కర్ల జీతాలపెంపు, వృద్ధులా, వికలాంగుల, విడో, బీడీ వర్కర్స్ పెన్సన్స్, గొర్రెల పంపిణీ, చాపల పంపిణీ లాంటి జనాకర్షణ పథకాలు, కాకతీయ మిషన్‌లో కొన్ని చెరువులు బాగుచేయడం, కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఎగువ ప్రాంతాలకు నీళ్ళు అందిస్తామనే వాగ్ధానాలతో వివిధ సామాజిక గ్రూపులను, వృత్తుల వారిని, కులాల ప్రజలను టీఆర్ఎస్ పార్టీ వెంట ర్యాలీ చేసుకోగలిగారు. సాదిముబారక్ పథకంతో హైదరాబాద్‌లో 33 శాతం ఉన్న ముస్లీంలు టీఆర్ఎస్‌కే ఎక్కువ శాతం జై అన్నారు. టీఆర్ఎస్‌కు ఫ్రెండ్లీ పార్టీగా ఎంఐఎం సహకారాన్ని అందించడంతో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో మెజార్టీ స్థానాలను టీఆర్ఎస్ కైవసం చేసుకొనే అవకాశం ఏర్పడడం, సెటిలర్స్, కమ్మ, సీమాంధ్ర పెట్టుబడిదారులు, సినీ పరిశ్రమ మొత్తము టీఆర్ఎస్ వెనుకాల ర్యాలీ అయ్యేలా కేటీఆర్, అండ్ వివిధ ఎంఎన్‌సిల అధిపతుల కృషి, హైదరాబాద్‌లో అమెరికా అధ్యక్షుడి కూతురు ఇవాంకా రావడం ఆమె అనుయాయుల కంపెనీలలో సినీప్రముఖులతో ఐటి మినిస్ట్రీన్‌గా కేటీఆర్ పెట్టుబడులు పెట్టించడంతో అనివార్యంగా టీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో సెటిల్ అయిన కమ్మ, రాయలసీమ రెడ్లు చంద్రబాబుపై విశ్వాసం కన్నా టీఆర్ఎస్ కేటీఆర్ వెనుక నిలబడేందుకే మొగ్గుచూపారు.

6.తన అప్రజాస్వామిక విధానాలు అంటే సభలు, సమావేశాలపై నిషేదం, అక్రమ అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు, ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకపోవడం, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళపథకం అమలు చేయక పోవడం రైతుబంధు పథకం భూస్వాములకే వర్తింపచేయడం తదితర విధానాల వల్ల

రైతాంగంలో, యువతలో, నిరుద్యోగుల్లో, విద్యార్థుల్లో, దళితుల్లో, ఆదివాసుల్లో, మధ్యతరగతి ప్రజలల్లో వస్తున్న వ్యతిరేకతను ప్రతిపక్ష పార్టీలు సొమ్ముచేసుకునేందుకు అవకాశం ఇవ్వకుండా భయంతో మోడీతో లోపాయికారీ ఒప్పందం చేసుకొని గడువుకు 9 నెలల ముందుగానే మరో ఐదేళ్ళ పాటు అధికారం పొడిగింపు కోసం అసెంబ్లీని రద్దు చేసి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి హోదాలో ప్రభుత్వ యంత్రాంగంను తన కనుసన్నల్లోనే వుంచుకొని తన గజ గోకర్ణ రాజకీయ ఎత్తులతో బారీ మొత్తంలో డబ్బు సంచులతో ఓట్లు, సీట్లు సంపాదించుకోవడానికి ఒక్కో అభ్యర్థికి పార్టీ ఫండ్ 20 కోట్లు ప్రతి నియోజక వర్గంలో ప్రతి ఓటర్‌కి 2వేల నుండి 5వేల రూపాయల వరకు పంపకాలు చేశారు. అధికార యంత్రాంగం పూర్తిగా టీఆర్ఎస్‌కు సహకరించేలా మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దానిలో భాగంగానే టీఆర్ఎస్ వ్యతిరేక ఓటర్లను లక్షల సంఖ్యలో తొలిగించినా ఎలక్షన్ కమీషన్, పోలీస్ వ్యవస్థ టీఆర్ఎస్ పార్టీ డబ్బు సంచులకు అమ్ముడుపోయి అనుకూలంగా వ్యవహరించాయి. ప్రతిపక్ష పార్టీ నాయకులకు, అభ్యర్థులకు సంబంధించిన డబ్బునేమో ఎక్కడ పడితే అక్కడ జప్తుచేసుకొన్న ఎన్నికల సంఘం అధికారులు, పోలీసు అధికారులు అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల పంపిణీ డబ్బును ఐపిఎస్ అధికారుల వాహనాలలో తీసుకొని పోయి పంపిణీ చేశారంటే ఏ స్థాయిలో పోలీసు శాఖ టిఆర్ఎస్‌కు సహకరించిందో అర్థం చేసుకోవచ్చు. ఒక రకంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను షార్ట్‌కట్‌లో చెప్పాలంటే కార్పోరేట్ మీడియా సహకారం, కార్పోరేట్ సంస్థలు అందించిన వేలకోట్ల రూపాయలు, బీజేపీ కేంద్రప్రభుత్వ, టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాల కృషి ఫలితాలని చెప్పవచ్చు. 7.ఈ విధంగా తెలంగాణ ప్రజల్లో అధికార టిఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకత వున్నప్పటికీ, విశ్వాసం కోల్పోయిన ప్రతిపక్ష పార్టీలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు మరొక్కసారి చూద్దామని టిఆర్ఎస్ పార్టీకే పట్టం కడుదామని ఓట్లు వేసి గెలిపించారు. తప్పా టిఆర్ఎస్ పార్టీ నిజంగానే బంగారు తెలంగాణ నిర్మిస్తుందని భ్రమతో కాదు. ఇది టిఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్‌కు అర్థం కానిది కాదు. అనేక జిమ్మిక్కులతో, గారడివేశాలతో, డబ్బు, మద్యం పారించి, కొన్ని జనాకర్షణ పథకాలతో అధికార టిఆర్ఎస్ పార్టీ గెలిచింది. ఇలా విజయం సాధించి కేసిఆర్ రెండోసారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగల్గినాడు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి మొదలు జయశంకర్, కోల్‌బెల్టు, ఉమ్మడి ఆదిలాబాద్ వరకు ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు, గైరాదివాసీ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఓడించి, తిరస్కరించి ప్రజాకూటమి అభ్యర్థులను గెలిపించారు. మావోయిస్టుల పేరుతో ఆదివాసులపై నిరంతరం దాడులు చేయడం, జైళ్లో పెట్టడం, బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్యలు చేయడం, హరితహారం, ఓసీలు, పెద్ద ప్రాజెక్టుల పేరుతో ఈ ప్రాంత ప్రజలపై నిరంతరం పోలీసులతో దాడులు చేయించి, చిత్రహింసలకు గురిచేస్తూ, జైళ్లో బంధిస్తూ భూములను ఆక్రమించుకొని నిర్వాసితులను చేయడంతో టిఆర్ఎస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా దాన్ని తిరస్కరించారు. ఆదివాసి ప్రజలను మావోయిస్టుల పేరుతో అరెస్టులు చేసి జైల్లో బందించినా, బెదిరించినా, ఓట్లు వేయకుంటే సంస్కరణలు అందవని అభద్రతకు గురిచేసినా, ఓట్ల భూతులకు, బ్యాలెట్ బాక్సులకు రక్షణ కవచాలుగా ఉంచినా, గ్రేహౌండ్స్, సిఆర్‌పిఎఫ్ బలగాలతో ఏజెన్సీ ప్రాంతాన్ని కూంబింగ్‌లతో జల్లెడపట్టినా, 50–55శాతం మాత్రమే ఓట్లు వేశారు. సగం మంది ప్రజలు ఓట్లను బహిష్కరించారు. ఓట్లు వేయలేదు. ఆదివాసి ఏజెన్సీ ప్రాంతంలో–రోడ్స్ మీద, పోలీసు క్యాంపులలోనే బ్యాలెట్ డబ్బాలను పెట్టి పోలింగ్ నిర్వహించారు.

మావోయిస్టు పార్టీ నాయకత్వాన బూటకపు ఎన్నికలను బహ్కిరించాలని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం జరిగింది. అలాగే ప్రజాసంఘాల నాయకత్వాన ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను, పార్టీలను నిలదీద్దాం. ప్రజాస్వామిక తెలంగాణను సాధించుకుందాం అనే నినాదాలతో ప్రజా చైతన్య యాత్రను కొనసాగించారు. దీనితో కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం, పోలీసులు ప్రజాసంఘాల నాయకులను , ప్రజలను మావోయిస్టుల పేరుతో అరెస్టులు చేసి జైళ్లో పెట్టారు. ఇలా ఎన్ని అడ్డంకులు కల్గించినప్పటికీ 35రోజుల పాటు 1500 గ్రామాలు, బస్తీలు, పట్టణ కేంద్రాలలో ప్రజా చైతన్య యాత్రను కొనసాగించి ప్రజలలో చైతన్యాన్ని కల్గించారు. ముగింపు సందర్భంగా హైదరాబార్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ప్రజా అసెంబ్లీ మీటింగ్‌ను నిర్వహించి పరిచయ పత్రాన్ని విడుదల చేశారు.

మొత్తంగా చూసినపుడు గత ఎన్నికలతో పోల్చినపుడు ప్రజలకు ఈ వ్యవస్థపై నమ్మకం పోయి అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులను నిలదీశారు. కొన్ని గ్రామాల ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. ఓట్ల బహిష్కరణ రాష్ట్ర వ్యాప్తంగా పెరిగింది. మల్కాజ్‌గిరి జిల్లా (హైదరాబాద్)లో 40శాతం మాత్రమే ఓట్లు పడ్డాయి. చివరికి రాష్ట్ర వ్యాప్తంగా 65శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. గత సంIIరం కంటే ఈ సంవత్సరం తక్కువ ఓట్లు పోలైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. మళ్లీ అదే ఎన్నికల సంఘం తెల్లవారగానే 73–75శాతం ఓట్లు నమోదైనట్లుగా అనుమానస్పదంగా ప్రకటించింది. నోటాకు పడిన ఓట్ల శాతం కూడా పెరిగింది. ఇక ప్రతిపక్ష పార్టీల విషయానికొస్తే ఎన్నికలు ఎప్పుడు జరిగినప్పటికీ ప్రతిపక్ష పార్టీలు తమ అవకాశవాద ఓట్ల రాజకీయాలతో లబ్ధి పొందేందుకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఓట్లు, సీట్లు సంపాదించుకోవడం పరిపాటి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణాలో ప్రతిపక్ష పార్టీలుగా చెప్పబడుతున్న కాంగ్రెస్, తెలుగుదేశం, బీజేపీ, సీపీఐ, సీపీఎంలు ప్రజానుకూల ప్రతిపక్ష పాత్ర నిర్వర్తించకపోవడమే గాక మలిదశ తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటి వరకు కూడా ప్రజల వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. విశ్వాసాన్ని కోల్పోయాయి.

కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడమే కాకుండా

నాయకత్వ గొడవలు, ముఠా కొట్లాటలతో పోలింగ్‌కు 15రోజుల ముందు కూడా కూటమి అభ్యర్థులను ప్రకటించలేదు. ప్రజలు చాలా నియోజక వర్గాలలో అధికార పార్టీ అభ్యర్థులను మొదటిదశ ప్రచారంలో అడ్డుకొని, నిలదీసినప్పటికీ, అధికార టిఆర్‌ఎస్ పార్టీపై ఉన్న తీవ్రమైన అసంతృప్తిని వినియోగించుకోలేని అసమర్థతో ప్రజలకు విశ్వసనీయతను కల్పించలేకపోయింది. కాంగ్రెస్ మేనిఫెస్టో టిఆర్‌ఎస్ మేనిఫెస్టో కన్నా కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నప్పటికీ ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఫెయిల్ అయ్యింది. కూటమికి ఉన్న అన్ని ఓట్లు కలిస్తే తమకు ఎదురులేదనే ధీమా ఉన్నప్పటికీ కూటమిలో సీట్ల సర్దుబాటుపై కీచులాట ప్రభావం, చంద్రబాబు కూటమిలో చేరడంతో కూడా నెగెటివ్ ప్రభావం పడి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 21 సీట్లు గెలిస్తే ఈసారి 19సీట్లకు దిగజారింది. మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో చంద్రబాబు చక్రము తిప్పడం తెలంగాణ ప్రజలకు కొంత నచ్చలేదు. దీనితో గత ఎన్నికల్లో 15స్థానాలు సాధించిన టీడీపీ పార్టీ ఈసారి 2స్థానాలకు పడిపోయింది. బీజెపీ ప్రభుత్వం సామ్రాజ్యవాదుల ఎజెండాను దూకుడుగా అమలు చేస్తూ, నోట్ల రద్దు, జిఎస్టీ లాంటి నిర్ణయాలు, ముస్లింలు, దళితులు, ప్రజాస్వామిక వాదులపై దాడులు, హత్యలతో బీజెపీ పార్టీ సంఘ్‌పరివార్ తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నది. ఈ ప్రభావంతో దేశంలో బీజెపీ, మోది గ్రాఫ్ క్రమంగా తగ్గుతున్నది. ఈ కారణంగానే రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లలో అట్టర్లీగా(ఘోరంగా) ఓడిపోయింది. తెలంగాణాలో గత ఎన్నికల్లో 5సీట్లు సాధించిన బీజెపీ పార్టీ దిక్కులేని స్థితిలో ఒక్కస్థానంలో మాత్రమే గెలిచింది. సీపీఐ, సీపీఎమ్, టిజెఎస్(కోదండరాం) పార్టీలకు ఒక్కసీటు కూడా రాలేదు. గద్దర్, బీసి ఆర్ క్రిష్ణయ్య, చెరుకు సుధాకర్(ఇంటి పార్టీ) లాంటి వాళ్లు ప్రజాకూటమి కాంగ్రెస్‌తో జతకట్టినా ప్రజా పక్షముగా నిజాయితీగా నిలబడని వీరి ఆచరణలేని, కమిట్‌మెంట్‌లేని దిగజారుడు ఆచరణ మరింతగా మసకబారిపోయి ప్రజల విశ్వసనీయతను కోల్పోయిన స్థితిని ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సైద్ధాంతికత పేరుతో వ్యతరేకించిన సీపీఎమ్ పార్టీ టిఆర్‌ఎస్ అధికార పార్టీతో లోపాయకారి ఒప్పందం చేసుకొని 100కోట్ల ప్యాకేజీనీ, 30ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు, వ్యాపార వాణిజ్య కేంద్రమైన ఎస్‌వీకేకు జీవితకాలపు పన్నురద్దు ప్యాకేజీలతో మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి బిఎల్‌ఎఫ్ గా బరిలోకి దిగింది. అందుకే దీన్ని కూడా ప్రజలు చిత్తుగా ఓడించారు.

ఇప్పుడు మళ్లీ 3నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. దోపిడి వర్గపార్టీలు అధికారం కోసం మళ్లీ ముందుకు అనేక రకాల గారడీవేశాలతో, అనేక వాగ్దానాలతో రావడానికి సిద్ధమవుతున్నారు. అధికారంలో ఉన్న మోది బీజెపీ ప్రభుత్వం, ఏపిలో చంద్రబాబు , రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజాకర్షణ పథకాలతో ప్రజలకు గాలం వేస్తున్నారు. తెలంగాణాలో గెలిచిన ఉత్సాహంతో కేసీఆర్ చండీయాగం కొనసాగిస్తున్నాడు. మళ్లీ అధికారంలోకి వచ్చి 5సం॥రాలు సామ్రాజ్యవాదులకు, దళారీ పెట్టుబడిదార్లకు దోసిపెడుతూ తాము దోచుకుంటూ ఉక్కుపాదంతో ప్రజలను అణచివేస్తారు. ఇప్పుడు బీజెపీ సంఘ్ పరివార్ హిందూమతోన్మాదులు మోది నాయకత్వాన ఫాసిజాన్ని కొనసాగిస్తున్నారు. బీజెపీ, టిఆర్‌ఎస్, కాంగ్రెస్ తదితర పార్టీలన్నీ సామ్రాజ్యవాద తొత్తులే. దొరల పార్టీలే. ప్రజావ్యతిరేకమైనవే. అందుకని వీళ్లందరికీ ఓట్లు వేయవద్దని ఓటువేసే హక్కుతోపాటు ఓట్లను బహిష్కరించే హక్కు కూడా ఉంది. ఈ పార్లమెంట్ బూర్జువా ప్రజాస్వామ్యంలో, అర్ధవలస-అర్ధ భూస్వామ్య వ్యవస్థలో పీడిత ప్రజల సమస్యలు పరిష్కారం కావు. మీరు ఈ దోపిడి దార్లకు ఎన్ని సార్లు ఓట్లు వేసినా న్యాయం జరగదు. పాలకులు గ్రద్ధ లాంటి వాళ్ళు కోడిపిల్లలకు గ్రద్ధ న్యాయం చేయదు. పాలకులు పులిలాంటి వాళ్ళు పులి మేకపిల్లలకు న్యాయం చేయదు. వాటిలాగానే ఈ దోపిడి పాలకకులు కూడా ప్రజలకు న్యాయం చేయరు. అందుకనే వీళ్లను అంతం చేయాలి. ఆ లక్ష్యంతోనే మావోయిస్టు పార్టీ నాయకత్వాన నూతన వ్యవస్థను స్థాపించే లక్ష్యంతో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో కొనసాగుతున్నది. అందుకని మీరందరూ ఓట్లను బహిష్కరిస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు అయ్యి నిజమైన ప్రజాస్వామ్యం, స్వావలంబనను సాధించుకుందాం. యువతీయువకులు వందలాదిగా ప్రజాగెరిల్లా సైన్యంలోకి భర్తీకాండీ, దోపిడి వర్గ దొంగ పార్టీల మాటలకు మోసపోకండి. రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండని పిలుపునిస్తున్నాం.

★

## శ్రద్ధాంజలి

**2019 మార్చ్ 26వ తారీఖున గొమ్ముగూడెం-భీమారంలో జరిగిన దాడిలో అమరులైన కా.జగదీష్ (ఏసీఎమ్), కా.దుర్గేష్ (పీఎమ్), కా.ఐతే (పీఎమ్), కా.సుద్రి (పీఎమ్)లకు వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిద్దాం. వాళ్ళ ఆశయాలను కొనసాగిద్దాం!**

**` తెలంగాణ రాష్ట్ర కమిటి**

# ఘరానా కార్పొరేట్ సంస్థల దోపిడీ కోసమే

# అడవుల నుంచి ఆదివాసులను గెంటివేయాలని సుప్రీంకోర్టు తీర్పు!

## ఆదివాసులను అడవుల నుండి, వాళ్ళు సేద్యం చేసుకుంటున్న భూముల నుండి ఖాళీ చేయించాలని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించండి! ఆదివాసులు, పీడిత ప్రజలు, ప్రజాస్వామికవాదులు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పోరాడండి!

## ఆదివాసులకు అండగా ఉండండి!

ఆదివాసుల భూమి సమస్య నాగరిక సమాజం, వర్గ సమాజం మొదలైనప్పటి నుండే మొదలైంది. ఆదివాసుల భూములను, భూభాగాలను దోపిడీ వర్గాలు ఆక్రమించుకోవడం నేటి వరకు కొనసాగుతూనే ఉంది. ఈ ఆక్రమణలకు వ్యతిరేకంగా ఆదివాసులు జల్–జంగల్–జమీన్, ఆత్మగౌరవం ఆధికారం కోసం ప్రతిఘటనా పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ పోరాటాల ఫలితంగానే బ్రిటిష్ వలస పాలకుల నుండి మొదలు నేటిపాలకుల వరకు తప్పని పరిస్థితులలో, ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతామంటూ, హక్కుల పరిరక్షణ అంటూ 5,6వ షెడ్యూల్స్, 1/70 చట్టం, 1996 పెసాచట్టం, 2006లో అటవి హక్కుల చట్టాలు పాలక వర్గాలు కల్పించాయి. కానీ ఆచరణలో మాత్రం వాటిని అమలు చేయకుండా, తుంగలో తొక్కేస్తున్నాయి. ఆదివాసి ప్రాంతాల్లో నిక్షిప్తమై ఉన్న ఖనిజ సంపదను, నీళ్ళు, భూమిని, అడవిని సామ్రాజ్యవాదులు, దళారీపెట్టుబడి దారులు, భూస్వాములు దోచుకోవడానికి పై చట్టాలన్నింటినీ పాలక వర్గాలు కాలరాస్తున్నాయి.

ఇప్పుడు అధికారంలో వున్న బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదుల కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడానికి, అడవి జంతువులను రక్షించాలంటూ అక్రమంగా అడవుల్లో వుంటున్న ఆదివాసీలను జూలై 27లోగా బలవంతంగానైనా ఖాళీచేయించాలనీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తో సహా 16 రాష్ట్రాలను ఫిబ్రవరి 13వ తారీకున సుప్రీంకోర్టు తీర్పును (ఆర్డర్‌ను) ప్రకటించింది. ఈ తీర్పు ద్వారా దేశవ్యాప్తంగా 30లక్షల మంది ఆదివాసీలు అడవిలో పుట్టి, అడవిలో పెరిగి అడవి నుంచి, పోడుభూముల నుంచి గెంటివేయబడి నిర్వాసితులు అవుతారు. హక్కులను కోల్పోతారు. 2005 డిసెంబర్ 13వ తర్వాత తిరస్కరణకు గురైన ధరఖాస్తు దారులందరినీ అడవుల నుంచి వెళ్ళగొట్టాలనీ పాలకుల, సుప్రీంకోర్టు కుట్ర, నిర్ణయం. ఏజెన్సీలోని ఖనిజ సంపదను దోచుకోవడానికి కార్పోరేట్ సంస్థలు పాలకులతో కుమ్మక్కై సుప్రీంకోర్టు ద్వారా ఈ తీర్మానాన్ని వెలువరించారు. ఇదే సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఐదో ఆర్టికల్ ప్రకారం అడవిపై ఆదివాసులకు వందశాతం హక్కులు కల్పించింది. 2006 అటవి హక్కుల చట్టం ప్రకారం రక్షిత అడవులైనా, రిజర్వు అడవులైనా వాటిలో నివసిస్తున్న ఆదివాసులకు హక్కులు దఖలు చేయాలని, పోడుభూములకు పట్టాలివ్వాలని హక్కు కల్గించింది. అయితే ప్రభుత్వం విధించిన గడువులోగా ధరఖాస్తు చేసుకోలేనివారు లక్షల సంఖ్యలో ఉండే అవసరం వుంది. ఎందుకంటే ప్రజల దగ్గర సరియైన ధృవపత్రాలు ఉండే అవకాశం లేదు. కాబట్టి వారంతా పట్టాలకు అర్హులైనప్పటికి పట్టాలు పొందలేకపోయారు.

అనాదిగా తరతరాలుగా అడవితో అవినాభావ సంబంధం కల్గి వుంటూ అడవులు ధ్వంసం కాకుండా కాపాడుతున్నది, గౌరవిస్తున్నది ఆదివాసులే. తమ భూముల్లో గౌరవంగా బ్రతుకుతున్న ఆదివాసులను ఆక్రమణదారులుగా పాలకులు ముద్రలు వేసి అన్యాయం చేస్తున్నారు. వారి జీవనాన్ని, మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారు.

ఇప్పటికే పాలక వర్గాలు ప్రపంచ బ్యాంకు షరతులకు తల ఒగ్గి వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో తెలంగాణలో హరితహారం పేరుతో ఆదివాసి సమూహాలను తరిమివేస్తూ ఆదివాసుల భూములను, అటవి భూములను వేలాది ఎకరాలను ఆక్రమించుకొని కార్పోరేట్ సంస్థల పరిశ్రమలకు కట్టబెడుతున్నారు. వివిధ రకాల మైనింగ్స్, ఓసీలు, పోలవరం లాంటి పెద్దపెద్ద ప్రాజెక్టుల నిర్మాణాల వలన లక్షలాది మంది ఆదివాసులు ఇప్పటికే నిర్వాసితులు అవుతున్నారు. తిరుగుబాట్లు చేస్తున్న ఆదివాసులను ఆపరేషన్ గ్రీన్ హంట్, సమాధాన్ దాడిలో భాగంగా మావోయిస్టులుగా ముద్రలువేసి ఉపా, పీడియాక్టు చట్టాలు మోపి జైళ్లల్లో బంధిస్తున్నారు. చిత్రహింసలకు గురిచేస్తూ బూటకపు ఎన్‌కౌంటర్‌లలో హత్యలు గావిస్తున్నారు.

తెలంగాణలో రెండవసారి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన కేసిఆర్ "జంగల్ బచావో, జంగల్ బడావో, పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే నినాదంతో తెల్లదొరలను, నైజం సర్కారును మించిన విధానాలతో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఫారెస్టు అధికారులు, పోలీసులతో ఆదివాసులపై, గైర్హాదివాసులపై సంయుక్తంగా దాడులు కొనసాగిస్తున్నారు. కార్పోరేట్ కంపెనీల సరుకుల అమ్మకాల కోసం కేసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రతోనే ఆదివాసి గూడాలపై, వడ్రంగులపై దాడులు చేస్తూ పనిముట్లను, తమ ఇళ్ల నిర్మాణం కోసం తెచ్చుకున్న కలపను అక్రమంగా జప్తు చేస్తూ కులవృత్తిని దెబ్బతీస్తున్నారు. హరితహారం పేరుతో, కలప స్మగ్లర్ల పేరుతో పోడుభూములను సాగుచేసుకుంటున్న రైతులపై ఏజెన్సీలో కేసిఆర్

ఉక్కుపాదం మోపుతున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ జిల్లాలలో అక్రమ భూముల పేరుతో అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గుత్తికోయలను టార్గెట్ చేసి గ్రామాలపై దాడులు చేస్తున్నారు. పీడియాక్టు, ఉపా చట్టాలను మోపుతున్నారు. పదులసంఖ్యలో ఆదివాసుల గూడేలను తగలబెట్టారు, చిత్రహింసలకు గురిచేశారు. ఫారెస్టు అధికారులు ఆదివాసి మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారు. చితి పేర్చడానికి అడవికి కర్రల కోసం పోతే చావబాది పంపించారు. గ్రామాలు ఖాళీ చేసి పోవాలని హుకుం జారీచేస్తున్నారు. ఫారెస్టు రెవెన్యూ సింగరేణి డిపార్ట్‌మెంట్స్ పోలీసుల అండతో సంయుక్తంగా ప్రజల పట్టా భూములతో సహా ఆక్రమించుకుంటున్నారు. నల్లమల అడవులనుండి దాదాపు 40వేల మంది చెంచు ఆదివాసీలను అడవులనుండి గెంటి వేశారు. ఆదిలాబాదులోని కవ్వాల్ టైగర్ జోన్ ప్రాంతంలోని ఆదివాసులను గెంటివేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నా కార్పోరేట్ కంపెనీలను, ఓసీల యాజమాన్యాన్ని, బడా కలప స్మగ్లర్లను కేసిఆర్ ప్రభుత్వం కంటికి రెప్పల కాపాడుతున్నది.

ఇక ఛత్తీస్‌ఘడ్(డీకే)లో, మధ్యభారతంలో వున్న అపార ఖనిజ సంపదపై కన్నేసిన రిలయన్స్, జిందాల్, టాటాలు, విదేశి కార్పోరేట్ సంస్థల యాజమాన్యాలతో వేలకోట్ల రూపాయలు, ఎంఒయూలు రాసుకొని కమీషన్లు పొందిన బీజేపీ, కాంగ్రెస్ తదితర రాజకీయ పార్టీలు భాజపా నేతృత్వంలోని రమణ్‌సింగ్ ప్రభుత్వం గత 15సం॥లుగా సల్వాజుడుం పేరుతో ప్రైవేట్ హంతక ముఠాను, పారామిలిటరి బలగాలను దించి ఆదివాసులపై పాశవిక దాడిని కొనసాగించారు. ఆదివాసి గ్రామాలనుండి, అడవుల నుండి ప్రజలను ఖాళీ చేయించారు. వందలాది మంది ఆదివాసి యువతి, యువకులను హత్య చేశారు. మహిళలపై అత్యాచారాలు చేశారు. వేలాది మందిని ఉపా చట్టం కింద జైళ్లల్లో బంధించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ భూపేష్ బగేల్ ప్రభుత్వం కూడా గత మూడు నెలలుగా భాజపా తరహాలోనే ఛత్తిస్‌ఘడ్‌లో, బస్తర్ సంభాగ్‌లో అమాయకులైన ఆదివాసులపై ఎస్టీఎఫ్, డిఆర్జీ, కోబ్రా సైనిక బలగాలతో గ్రామాలపై మూకుమ్మడి దాడులు చేస్తున్నది. 2019 ఫిబ్రవరి 4న సుక్మ జిల్లాలోని గొడ్డలిగూడ గ్రామం మహిళలు పొయ్యిల కర్రల కోసం అడవికి వెళ్లగా డీఆర్జీ పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో పొడియం సుక్కి అనే ముగ్గురు పిల్లల తల్లి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. మరో మహిళ కల్ము దేవే తీవ్రంగా గాయపడింది. 2019 ఫిబ్రవరి 7న బీజాపూర్ జిల్లా భైరంఘడ్ పరిధిలోని మాడుకు ఆనుకొని వున్న తాడుబల్ల, బోర్గ గ్రామాల పరిసర అడవిలో ఎస్టీఎఫ్, డీఆర్జీ పోలీసుబలగాలు ప్రజలపై విచ్చలవిడిగా జరిపిన కాల్పుల్లో పదిమంది ఆదివాసి యువతీయువకులు ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనల సందర్భంగా పోలీసు అధికారులు మావోయిస్టులతో జరిగిన హోరాహోరీ కాల్పుల్లో మావోయిస్టులు చనిపోయినట్లుగా సిగ్గులేకుండా పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఛత్తీస్‌ఘడ్‌లో మాపార్టీని గెలిపిస్తే అక్రమ అరెస్టులు వుండవని నిర్దోషులను జైలునుండి విడుదల చేస్తామంటూ నమ్మబలికింది. గెలిచిన వెంటనే బుల్లెట్ ద్వారా కాదు చర్చల ద్వారా సమస్యను పరిష్కారిస్తామని మోసపు ఎత్తుగడలు వేసింది. అందుకే తిరిగి ఆదివాసులపై మోసపు దాడులు కొనసాగిస్తున్నది. పాలకులకు, కార్పోరేట్ కంపెనీలకు, పోలీసులకు పర్యావరణ సమతుల్యత అవసరం లేదు. కాబట్టి అడవులు, ఆదివాసులు వుంటే మావోయిస్టులను అణచివేయలేము, లాభాలు పొందలేమని అడవులను నాశనం చేస్తూ ఆదివాసులను హత్యలు చేస్తూ అడవులనుండి బేదఖలు చేస్తున్నారు. నేషనల్, మల్టీనేషనల్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారమే ఖనిజ సంపదను దోచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సమాధాన్ పేరుతో ఆదివాసులను, ఆదివాసి ప్రజలకు అండగా వున్న మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతోనే దండకారణ్య వ్యాప్తంగా ముమ్మరంగా దాడులు కొనసాగిస్తున్నది.

అడవిలో అసలు అక్రమదారుడు, ఆక్రమణదారుడు ఆదివాసులు కాదు. ఈ రాజ్యం, ఈ పాలకులే, ఈ పెట్టుబడిదారులే ఆక్రమణదారులు. సామ్రాజ్యవాదులు, దళారీ పెట్టుబడిదారులు, భూస్వాములు, మైదాన ప్రాంత వ్యాపారులు కలిసి ఈ రాజ్యం అండతో అన్ని వైపుల నుండి ఆదివాసులను దోచుకుంటున్నారు. పీల్చిపిప్పి చేస్తున్నారు. ఈ రాజ్యం, పెట్టుబడిదారులు, భూస్వాములు అడవిని ఆక్రమించుకోకపోతే, ఖనిజ సంపదలే దోచుకోకపోతే అడవి ఆదివాసుల జీవనాన్ని సంపూర్ణంగా పోసిస్తుంది. తిరిగి అడవులు రక్షించబడి జీవం పోసుకుంటాయి. పెట్టుబడిదారి వ్యవస్థ వున్నంతకాలం ప్రకృతి, పర్యావరణం, అడవులు రక్షించబడవు. విధ్వంసానికి గురౌతూనే వుంటాయి. ఆదివాసులు గెంటివేయబడుతూనే వుంటారు. అందుకని సామ్రాజ్యవాద పెట్టుబడిదారి విధానాన్ని, అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేయటం ద్వారానే ఇవన్ని కాపాడబడతాయి. ఆదివాసులకు రాజ్యాధికారం, స్వయం పాలన సిద్ధించినప్పుడే నిజమైన న్యాయం జరుగుతుంది.

ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్డినెన్సును తీసుకురావాలి. లేనట్లైతే పాలకులు దిగివచ్చేవరకు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాలి. ఆదివాసులు, ప్రజాస్వామిక వాదులు, అన్నివర్గాల ప్రజలు ఆదివాసులకు అండగా వుంటూ పోరాడాలని పిలుపునిస్తున్నాం. రాబోయే 17వ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మీ ప్రాంతాలకు వచ్చే రాజకీయ పార్టీల, నాయకుల ముందు మీ సమస్యలు పెట్టి నిలదీయండి. బూటకపు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి. ప్రజల విప్లవ రాజకీయాధికారం కోసం పోరాడాలని పిలుపునిస్తున్నాం.

★

# బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడికి వ్యతిరేకంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళదాం!

దోపిడీ పీడనల నుంచి విముక్తి కోసం పోరాడిన శ్రామిక మహిళల సంకల్ప దినం మార్చ్ 8. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఫ్యాక్టరీలలో కార్మికులయిన శ్రామిక మహిళలు తమ హక్కుల సాధన కోసం ప్రదర్శనలు చేయనారంభించారు. మహిళా కార్మికుల ప్రథమ మహాసభ 1909 ఫిబ్రవరి 28వ తేదీన జరిగింది. 1910లో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాయకురాలు కామ్రేడ్ క్లారా జెట్కిన్ నాయకత్వంలో కోపెన్‌హాగన్‌లో 17 దేశాల నుంచి వచ్చిన 99 మంది ప్రతినిధులతో సోషలిస్టు మహిళల అంతర్జాతీయ మహాసభ జరిగింది. ఈ మహాసభలో మార్చ్ 8ని అంతర్జాతీయ దినంగా జరపాలని నిర్ణయించారు.

మన దేశంలోనూ మహిళల పోరాటానికి సుదీర్ఘ చరిత్ర వుంది. నేడు మహిళలు పితృస్వామ్య వ్యతిరేక పోరాటాల్లోనే కాక, అనేక ప్రజాస్వామిక, జాతి విముక్తి పోరాటాల్లోనూ చురుకైన పాత్ర వహిస్తున్నారు. అన్నింటికంటే మించి నిజమైన మహిళా విముక్తి సమసమాజ స్థాపనలోనే సాధ్యమనే సైద్ధాంతిక అవగాహనతో వర్గ పోరాటంలో భాగమై, సాయుధ మార్గాన తమ వర్గ సోదరులతో భుజం భుజం కలిపి ముందుకు నడుస్తున్నారు. ఉద్యమించే మహిళలకు మార్చి 8 అంటే ఒక ప్రేరణ, స్ఫూర్తి, ఉత్తేజం. అందుకే ప్రతి సంవత్సరం మార్చి 8ని సమరోత్సాహంతో జరుపుకుంటూ ఆ వారసత్వాన్ని ఎత్తిపడుతామని ప్రతిన పూనుతున్నారు. ఈ సంవత్సరం మార్చి 8 సందర్భంగా సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఎక్కుపెట్టాల్సిందిగా పిలుపునిచ్చింది.

మనుస్మృతి బ్రాహ్మణీయ హిందూ మతోన్మాద రాజ్యం మనుస్మృతి భావజాలంతో దళిత, ఆదివాసీ, మహిళల మీద పెత్తనం, దౌర్జన్యాలకు పూర్తిగా అవకాశం ఇస్తూ, 'దళితులు, ఆదివాసులు, మహిళలు పీడన కోసమే ఉన్నారు' అంటూ వారి మీద జులుం, అత్యాచారాలను పూర్తిగా అనుమతించింది. వేదకాలం నుంచి నేటి వరకు శ్రామిక ప్రజల మీద బ్రాహ్మణీయ కుల పీడన అమలవుతున్నది. మనువు వారసులైన మోహన్ భాగవత్, నరేంద్ర మోదీ, అమిత్‌షా త్రయం భారతీయ సమాజాన్ని పూర్తిగా కాషాయీకరణ చేస్తూ మనుస్మృతిని భారత రాజ్యాంగంగా, భారతదేశాన్ని హిందూ రాజ్యంగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా సంఘటితమై ఉద్యమించవలసిన అవసరం ఉంది.

వర్గ సమాజం ఆవిర్భవించిన నాటి నుంచి మహిళను ద్వితీయ స్థానానికి తోసివేశారు. క్రమేపీ సామాజిక శ్రమకు మహిళ దూరమయింది. ఈ క్రమంలోనే ఆస్తితో పాటుగా సంతానం మీద కూడా హక్కు కోల్పోయింది. మనువు రూపొందించిన సూత్రాల ప్రకారం స్త్రీ పుట్టుకతో అబల. ఆమె స్వతంత్రంగా ఉండరాదు. పురుషుని గొడుగు నీడలోనే ఆమె జీవితం సాగాలి. పురుషుడికి అన్ని విధాల సేవ చేయాలి. అదే ఆమె ధర్మం, విధి. మనుస్మృతి వర్ణవ్యవస్థని ఒక పటిష్టమైన సిద్ధాంతంగా చేసింది. ఆనాటి రాజ్యాంగయంత్రం వర్ణవ్యవస్థకి దివ్యత్వాన్ని కల్పించింది. స్త్రీలు ఆయా వర్ణధర్మాన్ని అనుసరించి పూర్తిగా మగపెత్తనంలో ఉండాలి. శీలమే ఆమెకు ప్రాణం. ఆమెకు ఏ పనీ స్వతంత్రంగా చేసే అర్హత లేదు. స్త్రీలు సంతానం కోసమే సృష్టించబడ్డారు.

భారతీయ సమాజం మీద హిందుత్వ ఆధిపత్యం ఉన్నది. ఇది వేళ్లూనుకుని ఉన్నది. దోపిడీ ఉన్నంత కాలం మతం కూడా కొనసాగుతుంది. మతం మనిషి విశ్వాసాల మీద ఆధారపడి ఉంటుంది. దోపిడీ వర్గం మతాన్ని సాధనంగా ఉపయోగించుకుంటుంది. మతం మత్తు నుంచి బయటకు తీసుకురావడానికి ప్రజలను ముందుగా దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో సంఘటితం చేయాలి. మహిళలు ప్రధానంగా దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో భాగమై పితృస్వామ్యానికి వ్యతిరేకంగా చైతన్యం పెంపొందించుకోవాలి. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి.

నేడు భారతదేశంలో పీడిత ప్రజల మీద అమలవుతున్న ఆర్థిక, భావజాల దోపిడీకి సైద్ధాంతిక పునాది మనుస్మృతే. మహిళల కట్టూ–బొట్టూ విషయలలో మనువు చాలా విషయాలే రాసిపెట్టాడు. స్వంత ఆస్తిని నిలపడంలో భాగంగా మహిళల పవిత్రతకు, నైతికతకు పెద్ద పీట వేశాడు. బాల్య వివాహాలను ఎత్తిపట్టాడు. స్త్రీ–పురుష సంబంధాలలో కుల కట్టడులను అతిక్రమించిన వారికి భయంకరమైన శిక్షాస్మృతిని రూపొందించాడు.

శ్రామిక కులాల ముఖ్యంగా అంటరానివిగా పరిగణించబడే కులాల మహిళలపై బహిరంగంగానే భూస్వాముల లైంగిక దోపిడి జరిగేది. అగ్రకుల దొరబాబులకు తమ లైంగిక వాంఛలు తీర్చుకోవడంలో  కులం–అస్పృశ్యత అడ్డొచ్చేది గాదు. ఇప్పుడు రాజ్యం అండదండలతో జల్, జంగల్, జమీన్, ఆత్మగౌరవం, అధికారం కొరకు పోరాడుతున్న వందలాది ఆదివాసీ యువతులూ, మహిళలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు అసంఖ్యాక అత్యాచారాలకు పాల్పడుతున్నారు. కాశ్మీర్ జాతి పోరాటాన్ని అణచడంలో భాగంగా మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కాశ్మీర్‌లో కథువాలో సంచార తెగకు చెందిన ఎనిమిదేళ్ళ బాలిక అసిఫాపై బీజేపీ కార్యకర్తలు ఆ తెగ ప్రజల్ని భయపెట్టి పారదోలడం లక్ష్యంగా అత్యాచారం చేసి హత్య చేసారు. ఈ సంఘటన దేశ వ్యాపితంగా సంచలనం రేపింది. ఒడిస్సాలో కుందిలిలో సీఆర్‌పీఎఫ్ పోలీసులు ఒక యువతిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన లాంటివి నిత్యం ఎక్కడో ఒక చోట వింటూనే ఉన్నాం.

ఒక పక్కన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి తూట్లు పొడిచి వారికి రక్షణను లేకుండా చేస్తూ మరో పక్కన అత్యాచారాలను అధికం చేస్తున్నారు. హర్యానాలో దళిత బిడ్డల సజీవ దహనం, దేశమంతా జరుగుతున్న దళిత స్త్రీలను అవమానించి అత్యాచారాలు చేయడం లాంటివి సాధారణంగా మారాయి. ముజఫర్‌నగర్‌లో ముస్లిం కుటుంబాలపై దాడులు చేసి 42 మందిని హత్యచేసారు. ఎందరో స్త్రీలపై లైంగిక అత్యాచారాలు చేసారు. పసిపిల్లలను చంపేశారు.

*మిగతా 15వ పేజీలో...*

## ఫ్రాన్స్‌లో రెక్క విప్పిన మెరుపు పసుపు చొక్కా ఉద్యమం

మెరుపు పసుపు చొక్కా పారిస్ వీధులతో సహా దేశమంతటా మిరుమిట్లు కొల్పుతున్నది. ప్రతివారం ఈ చొక్కాలు ధరించిన ప్రజలు జరుపుతున్న ఉద్యమం ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రభుత్వానికి సవాలుగా మారుతున్నది. ఏమిటి ఈ మెరుపు పసుపుపచ్చ చొక్కా? ప్రభుత్వానికి సవాలుగా మారిన ఈ ఉద్యమం ఎక్కడి నుండి పుట్టుకొచ్చింది? ఈ ఉద్యమంలో పాల్గొంటున్న వాళ్ళు ఎవరు? అనేవి అత్యంత ఆసక్తి దాయకమైన విషయాలు.

ఈ ఉద్యమంలో పాల్గొంటున్న వారంతా మెరుపు పసుపు చొక్కాలు ధరించి వీధుల్లోకి వస్తున్నందున ఈ ఉద్యమాన్ని 'పసుపు చొక్కా' (ఎల్లోవెస్ట్) ఉద్యమం అంటున్నారు. అలాగే 'గిలెట్స్ జావునెస్' ఉద్యమం అని కూడ అంటున్నారు. వాహనంలో ఇంధనం లేకగాని, ఇతర సాంకేతిక సమస్యలు, ఏదైన ప్రమాదం జరిగినప్పుడు అత్యవసరమైన సమయంలో సహాయం కోసం ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ఫ్రాన్స్ ప్రభుత్వం వాహనదారులు మెరుపు పసుపు చొక్కాలు ఉంచుకోవాలని చెప్పింది. కారు ఆకస్మికంగా ఆగిపోతే ఆ వాహనం నుండి ఆ చొక్కా వేసుకొని దిగిపోతే ఏదో సమస్య తలెత్తిందని రోడ్లపై వెళ్ళేవారికి తేలికగా అర్థమవుతుందని, అప్పుడు పోలీసులు కూడ వచ్చి సహాయం చేస్తారు. ఈ చొక్కాలు ప్రతి ఒక్కరి దగ్గర విధిగా ఉండి తీరాలని ప్రభుత్వం కిందటి అక్టోబర్‌లో మళ్ళీ ఆదేశించింది. లేనిచో ప్రభుత్వం భారీగా జరిమాన విధిస్తుందని కూడ తెలియజేసింది. దీనితో ఫ్రాన్స్ ప్రజలు ఈ చొక్కాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేసారు. ఈ చొక్కానే మేక్రాన్ ప్రభుత్వం పై ప్రజల మెరుపు ఉద్యమానికి, వారి సమైఖ్యతకు ఆలంబన అయ్యింది.

*మిగతా 16వ పేజీలో...*

*14వ పేజీ తరువాయి...*

50 వేల మంది ముస్లిం కుటుంబాలకు చెందిన వాళ్ళు నెలల తరబడి ప్రాణభయంతో ఇల్లువాకిలి వదిలి బిక్కు బిక్కు మంటూ బతకాల్సి వచ్చింది.

తమ భావాలకు భిన్నమైన భావాలను మాట్లాడితే జాతి వ్యతిరేకులుగా రాజద్రోహులుగా ముద్రలు వేసి శిక్షలు విధించే స్థితికి హిందూ మతోన్మాద శక్తుల చర్యలు పెరిగిపోయాయి. సంఘ్ పరివార్ శక్తులను గౌరీ లంకేశ్ సాహసోపేతంగా ఎదుర్కొన్నందుకు ఆమెను హత్యచేసారు. మేధావుల హత్యలు, ఉద్యమకారుల నిర్బంధం, వారిపై కుట్ర కేసులు అన్నీ హిందూ మతోన్మాద చర్యలే.

మన దేశంలో హిందూమతం ప్రబల మతమే అయినప్పటికీ అనేక మతాలకు నిలయమైన మన దేశంలో దాదాపు రెండువేలకు పైగా కులాలు, పలు జాతులు, నాలుగు వందలకు పైగా ఆదివాసీ తెగలు సహజీవనం చేస్తున్నాయి.

శ్రామిక కులాల మహిళలు సామాజిక శ్రమలో ఎంతగా పురుషులతో పాలుపంచుకుంటున్నప్పటికీ రాజకీయ, మత, సాంస్కృతిక విషయాలలో మాత్రం వారి పాత్ర తక్కువేనని చెప్పవచ్చు. శ్రామిక మహిళలలో వుండే స్వతంత్రతను, వ్యక్తిత్వాన్ని వెలికి తీసి వారిలో అణచబడి ఉండే ఆత్మవిశ్వాసాన్ని తెగింపుగా మలచాలంటే హైందవం బిగించిన సంకెళ్ల గుట్టు వారికి విప్పి చెప్పాలి. శ్రామికుల మధ్య వర్గ ఐక్యతకు భంగకరంగా ఉన్న హిందుత్వ కుట్రలను బట్టబయలు చేయాలి. వర్తమాన పార్లమెంటరీ రాజకీయాల పంచాయితీ వ్యవస్థలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పటికీ మహిళలను ఆ రాజకీయాలలో నియంత్రించేది పురుషులే.

భారత పాలకవర్గాలు రాజ్యాంగంలో ఏం రాసుకున్నా అవన్నీ హిందూమతాన్ని ఆచరించేవేనన్న విషయం జగద్విదితమే. రాజ్యాంగ పీఠికలో లైంగిక సమానత్వంతో పాటు సామ్యవాదం, లౌకికవాదం పేర్కొన్నప్పటికీ హైందవాన్ని ఆచరించే పాలకవర్గాలు, ఎంతో చలాకీగా సెక్యులర్‌కు "సర్వమత సమభావన" అనే వ్యాఖ్యానాన్ని చేర్చి ఆచరణలో బ్రాహ్మణీయ హిందుత్వను ఎత్తి పడుతున్నాయి. 2014లో కేంద్రంలో ఎలాంటి దాపరికాలు అవసరం లేని కరుడుగట్టిన హిందుత్వ శక్తులు అధికారంలోకి వచ్చాయి. బీజేపీ పాలనలో దేశం హిందుత్వ శక్తుల దాడులతో అట్టుడుకిపోతోంది.

పీడిత ప్రజలపై రాజకీయ ఆధిపత్యం, తెగ ఆధిపత్యం, మత ఆధిపత్యం వుండగా మహిళలపై అదనంగా పురుషాధిపత్యం కొనసాగుతోందని కా.మావో చెప్పాడు. మన దేశంలో తెగ వ్యవస్థలోనూ, కులవ్యవస్థలోనూ పితృస్వామ్య సంకెళ్లలో మహిళ బందీగా వుంది. వర్తమాన పాలకులు చాతుర్వర్ణ వ్యవస్థను ఎత్తిపట్టిన భగవద్గీతను రాజ్యాంగంగా ప్రకటించే కుట్రలలో నిమగ్నమై వున్నారు. 80 శాతం హిందువుల భారతాన్ని వందశాతం హిందువుల భారతంగా మార్చాలని సంఘ్ పరివార్ శక్తులు పదేపదే రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తూనే ఉన్నాయి. ఇవన్నీ మత మైనారిటీల అస్తిత్వానికి ఎంతటి ప్రమాదకరంగా తయారయ్యాయో 2002లో గుజరాత్ ముస్లిం ప్రజలపై సాగిన మారణకాండ, దేశంలో ఏదో ఓ మూల నిరంతరం జరిగే దాడులు తెలియజేస్తున్నాయి.

హిందూ మహిళలను పిల్లలు కనే యంత్రాలుగా, ఇంటి చాకిరి చేసే యంత్రంగా పరిగణించే ఈ కరడుగట్టిన హిందుత్వవాదులు మరోవైపు ఇస్లాం మహిళల ఉద్ధరణ ముసుగులో ప్రజాస్వామిక చర్చ అంటూ ముమ్మారు తలాక్‌పై చట్టాన్ని రూపొందించడానికి ఎడతెగని ప్రయత్నాలు చేస్తూన్నారు.

వర్గసమాజం అంతమైతేనేగాని మతం అంతరించిపోదు. భారత సమాజంలో హిందుత్వం ఊడలు దిగిన మతం. దోపిడి కొనసాగినంత వరకూ మతం కొనసాగుతుంది. సామాజికంగా మహిళ దోపిడీ వ్యతిరేక పోరాటంలో ప్రధానంగా పాల్గొంటూ పితృస్వామ్య వ్యతిరేక చైతన్యాన్ని పెంచుకోవాలి, పితృస్వామ్యంతోనూ పోరాడాలి.

ఎదుగుతోన్న బిడ్డల రెక్కలను కత్తిరించకుండా ఎగురనివ్వాలనీ, ఆడపిల్లలను కాపాడాలనీ, వారిని చదివించాలనీ, పురుషులతో సమాన హోదా ఇవ్వాలనీ ప్రచార, ప్రసార సాధనాలతో ఊదరగొడుతూనే, సామ్రాజ్యవాద అనుకూల భారత పాలక హిందుత్వ శక్తులు మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలలో నవయవ్వన ప్రాయంలోకి అడుగిడుతున్న ఆడబిడ్డల జీవితాలను చిదిమేస్తున్నాయి. అయినా ఆ ఆదివాసీ వీరాంగనలు వెరవడం లేదు. పురుషులకు దీటుగా విప్లవోద్యమంలో చేరుతూ రోజు రోజుకూ తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ నేడు సరిసమానంగా నిలుస్తున్నారు.

ఇది పోరాడే సమయం. నిన్నటి కన్నా మరింత దృఢంగా పోరాడే సమయమిది. పోరాడకుండా విముక్తి లేదని గట్టిగా నినదిద్దాం. భూస్వామ్య–సామ్రాజ్యవాదానికి గోరీ కడుదాం. బ్రాహ్మణీయ హిందుత్వ సంకెళ్లను తెంచుకుందాం.

*15వ పేజి తరువాయి...*

గత సంవత్సరంలో అక్టోబర్‌లో మేక్రాన్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోయినట్టు ప్రకటించింది. జనవరి 1, 2019 నుండి ఈ ధరలు అమల్లోకి వస్తాయని, దీనికి 'కార్బన్ టాక్స్' అని ప్రభుత్వం పేరు పెట్టింది. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఉద్దేశించిన పారిస్ ఒప్పందాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయాలంటే కార్బన్ టాక్స్ విధింపు అవసరమని, ఈ టాక్స్ ఎంతగా పెంచితే వాహన వినియోగదారులు అంతగా ఇంధనం వినియోగాన్ని తగ్గిస్తారని మేక్రాన్ ప్రభుత్వం చెబుతున్నది. ఒకప్పుడు పెట్రోల్ వినియోగాన్ని తగ్గించమని చెప్పిన ప్రభుత్వం డీజిల్ వినియోగాన్ని ప్రోత్సహించింది. దీనితో దేశంలో కాలుష్యం పెరిగిపోయింది. దీనికి పరిష్కారం కోసమని ప్రజలపై కార్బన్‌టాక్స్ విధించడం 'చల్లకోసం వచ్చి ముంత దాచిన' విధంగా ఉంది. దేశంలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోయి ప్రజలపై పన్నుల భారం వేసి సంక్షోభం నుండి గట్టెక్కాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ విధమైన విధానాలను చేపడుతున్నది. కాని పర్యావరణాన్ని కాపాడాలనే ఏకైక ఉద్దేశ్యంతో ఈ చర్య చేపట్టలేదు. ఈ రకంగా ప్రజలపై పన్నుల భారం మోపి ఫ్రాన్స్ ప్రభుత్వం ఆశిస్తున్నట్లుగా 2040 నాటికి దేశంలో పెట్రోల్, డీజిల్‌తో నడిచే కార్లను నిషేధించడం సాధ్యం కాదు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున ఉద్యమాలకు రావడం జరుగుతుంది. పారిస్ ఒప్పందాన్ని అమలు చేయాలంటే ప్రజల సహకారం లేకుండా ఏ విధంగాను సాధ్యం కాదు.

పసుపు చొక్కా ఉద్యమం సోషల్ మీడియాలో ప్రారంభమై. ఆకస్మికంగా ఫ్రాన్స్ దేశపు వీధుల్లోకి వచ్చింది. ప్రభుత్వం ఊహించనంత వేగంగా ఈ ఉద్యమం ముందుకు వచ్చింది. ఈ ఉద్యమం జరుగుతున్నప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు జి-20 దేశాల సమావేశాల్లో పాల్గొంటున్నాడు. ఈ ఉద్యమకారులు నవంబర్ 17ను దేశవ్యాప్త నిరసన దినంగా ప్రకటించారు. రోడ్లను బ్లాక్ చేస్తూ, రోడ్లపై వెళుతున్న ప్రజలను ఈ ఉద్యమానికి మద్దతు తెలియజేయవలసిందిగా కోరడం కోసం ఈ పిలుపునిచ్చారు. అయితే ఎవరు ఊహించని విధంగా ప్రజలు రోడ్లపైకి వచ్చారు. నవంబర్‌లో జరిగిన రెండు శనివారాల్లో 3 లక్షల 80 వేల మందికిపైగా పాల్గొన్నారు. 2400 చోట్ల రోడ్లు దిగ్బంధించారు. రెండవ రోజు అయిన నవంబర్ 24న దేశవ్యాప్త నిరసనోద్యమంలో పట్టణం కూడళ్ళ కేంద్రాలుగా మారాయి. లయన్, లిల్లి, టేలేజ్, మెంటొపిల్లర్ మార్శిల్లర్స్ లాంటి చోట్ల గిలెట్స్ జావున్‌లు నిరసన ప్రదర్శనలు చేసారు. మేక్రాన్ నివసిస్తున్న 'ఇలీస్‌ప్యాలెస్'కు కొన్ని అడుగుల దూరంలో ఉన్న 'ఛాంప్స్-ఇలీసస్ ఎవెన్యూలోకి ప్రవేశించి 5 వేల మందికి పైగా రోజంతా ప్రదర్శన నిర్వహించారు. (దీన్ని 50 ఏళ్ళ క్రితం డీగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1968 మే-జూన్‌లో విద్యార్థులు, కార్మికులు జరిపిన తిరుగుబాటు సంఘటనగా పేర్కొంటున్నారు) ఇక్కడ ప్రదర్శన కారులకు, ఫ్రెంచ్ పోలీసులకు మధ్య ఘర్షణ రణరంగంగా మారింది. ప్రదర్శకులు వీధుల్లో కర్రలతో బారికేడ్లను నిర్మించి రాళ్ళను తీసికొని పోలీసులతో తలపడగా, పోలీసులు పొగబాంబులు, నీటి గొట్టాలు, టియర్‌గ్యాస్ షెల్స్‌తో ప్రదర్శన కారులుపై దాడి చేసారు. పోలీసులు జరిపిన దాడిలో 600 మంది గాయపడ్డారు. ఫ్రాన్స్ ప్రధాన భూభాగానికి దూరంగా ఎక్కడో మెడగాస్కర్‌కు తూర్పుదిశగా హిందూ మహాసముద్రంలో ఉన్న ఫ్రెంచ్ ఆధీనంలోని దీవిలో ఇంధన ధరలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేస్తే మేక్రాన్ ప్రభుత్వం దాన్ని అణిచివేయడానికి వేలాది మంది సైన్యాన్ని దించింది. దేశవ్యాప్తంగా సమ్మెలు, ప్రదర్శనలపై నిషేధం విధించింది. అయినప్పటికీ ప్రజలు ఆందోళన విరమించలేదు.

మొదటివారం ఆందోళనల తర్వాత దేశ ప్రధాని ఎడ్వర్డ్ ఫిలిప్ ప్రదర్శకులపై విరుచుకపడినాడు. మీరు ఏమి చేసుకొంటారో చేసుకొండి, ధరలు మాత్రం తగ్గించేది లేదు అని ప్రకటించగా, ఇంటీరియర్ మినిష్టర్ క్రిష్టఫో క్యాస్టనర్ ఆందోళనకారులపై దుర్భాషలాడాడు. దీనితో ఆందోళన కారులు మరింతగా ఉద్యమాన్ని తీవ్రం చేసారు. ఒకవైపు ధనికులకు పన్నుల్లో అనేక రాయితీలు ఇస్తూ, సాధారణ ప్రజలపై కార్బన్‌టాక్స్ విధించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

ఈ ఉద్యమాన్ని సాధారణ ప్రజలు ప్రారంభించారు. అయితే ఈ ఉద్యమానికి అన్ని పార్టీలు, సంస్థలు ట్రేడ్ యూనియన్‌లు మద్దతు ప్రకటించాయి. ఈ ఉద్యమం పుంజుకుంటున్న నేపథ్యంలో ఫ్రాన్స్‌లో ఫాసిస్టు పార్టీలైన నేషనల్ ఫ్రంట్, డిబేట్ లా ఫ్రాన్స్ నాయకులు లీపెంగ్, నికోలస్‌లు ఈ ఉద్యమానికి మద్దత్తు పలికారు. ఫ్రాన్స్‌లో ఈ ఉద్యమం 'గొప్ప రాజకీయ ఉద్యమ పునరుద్ధనంగా' ఫ్రాన్స్ కమ్యూనిస్టు పార్టీ పేర్కొంది. ఎల్‌ఎఫ్‌ఐ పార్టీ నాయకుడైన జీన్స్-లుక్ మెల్కన్ మాట్లాడుతూ గిలెట్స్ జావునెస్ ఉద్యమం బహుళ ప్రజాదరణతో కూడిన స్వచ్ఛంధ నిర్మాణం కలిగిన ఉద్యమం అని చెప్పాడు. ఈ ఉద్యమంలో ఫాసిస్టుల నుండి వామపక్ష, మితవాద పార్టీల వరకు పాల్గొంటున్నారు. చివరకు మేక్రాన్ పార్టీకి చెందిన 'లా రిపబ్లిక్' సభ్యులు 49% మంది ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు.

దేశవ్యాప్తంగా ట్రేడ్‌యూనియన్లు ఈ ఉద్యమంను బలపరచడానికి ముందుకు రావడమే గాకుండా, ఆందోళనల్లో చురుకుగా పాల్గొంటున్నాయి. వామపక్షాలకు చెందిన పిజిటి ట్రేడ్‌యూనియన్ మొదట ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించినప్పటికీ, ఆ వెనువెంటనే ఈ ఉద్యమానికి పూర్తి మద్దత్తు ప్రకటించింది. ఫ్రాన్స్ డాక్‌యార్డులు, రిఫైనరీలు, కెమికల్ ఇండస్ట్రీలు, టాన్స్‌పోర్టులతో సహ నిర్మాణ రంగంలో గల కార్మికుల్లో బలం గలిగిన ఈ సంస్థలు ముందుకు రావడంతో పెద్దమొత్తంలో కార్మికవర్గం ఈ ఉద్యమంలో పాల్గొంటున్నది. గిలెట్‌జావునెస్ ఉద్యమంలో చేతి వృత్తులవారు, ఇంటి పనులు చేసేవారు. నర్సులు, నిరుద్యోగులు, వివిధ తరగతుల ప్రజలు పాల్గొంటున్నారు.

మేక్రాన్ ప్రభుత్వం ఒక వైపు దేశంలోని కార్పొరేట్ వర్గాలకు పన్నుల్లో భారీ రాయితీలు కల్పిస్తూ మరోవైపు కార్మికవర్గంపైన తీవ్రమైన భారం మోపుతున్నది. ప్రజలపై పన్నులు పెంచింది. జీతాలు, పెన్షన్‌లకు కోతలు విధించింది. ప్రభుత్వరంగ ఉద్యోగులను తొలగించి, కార్మికులకు చాలీచాలని జీతాలు ఇచ్చే ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్నది. మరోవైపు దేశ వనరులను సైనికీకరణ వైపు మళ్ళిస్తోంది. ఈ ఏడాది జులై 13న మేక్రాన్ 2019-25 సంవత్సరాలకు గాను ఆరేళ్ళకు సైనిక ప్రణాళిక చట్టం ప్రకటించాడు.

దీని ప్రకారం 2025 నాటికి ఫ్రెంచ్ సైనిక ఖర్చులు దేశ జీడీపీలో 2 శాతానికి పెరగాలి. ఈ వ్యయం 2018లో 2,420 కోట్ల యూరోలు (సుమారు 3 లక్షల కోట్ల రూపాయలు) నుండి 2025 నాటికి 20,000 కోట్ల యూరోలకు (24 లక్షల కోట్ల రూపాయలు) పెరుగుతోంది. జర్మనీ కూడ సైనికీకరణవైపు పరుగులు పెడుతోంది. మేక్రాన్, జర్మనీ చాన్సలర్ మెర్కెల్ ఇద్దరూ సైనికీకరణ గురించి చెబుతూ 'యూరోపియన్ సైన్యం' ఏర్పాటు చేసుకోవాలని నొక్కి చెబుతున్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల్లో ఇదే పరిష్కార మార్గం అంటున్నారు.

రెండో ప్రపంచ యుద్ధానికి ముందు కూడ యూరప్‌లో ఇటువంటి పరిణామాలే జరిగాయి. మహా మాంద్యం సృష్టించిన సంక్షోభం ప్రజలను దివాళ తీయించింది. నిరుద్యోగం, పేదరికం, విలయతాండవం చేసాయి. ఫలితంగా ప్రజాందోళనలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చాయి. వీటిని అణిచివేయడానికి పాలకవర్గాలు తీవ్ర దమనకాండకు పూనుకొన్నాయి. జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ నాయకత్వంలో ఫాసిజం అధికారంలోకి వచ్చింది. ఇతర దేశాల పాలకవర్గాలు కూడ ఫాసిస్టు చర్యలను చేపట్టాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుడులు తిరుగుతున్న ద్రవ్య, ఆర్థిక సంక్షోభ భారాన్ని ప్రజలపై మోపాలని పాలక వర్గాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే ఫ్రాన్స్‌లో కార్బన్ పన్ను విధింపు మేక్రాన్ ప్రభుత్వం చేపట్టింది. పర్యావరణ పరిరక్షణ మంత్రంతో మేక్రాన్ ప్రజలపై భారాన్ని మోపుతున్నాడు. పారిస్ ఒప్పందాన్ని రక్షణ కవచంగా వాడుకుంటున్నాడు. అయితే ఫ్రాన్స్‌లో ప్రజలు పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అలాగే యూరప్ అంతటా కార్మిక, ప్రజల ఆందోళనలు సాగుతున్నాయి. ఫ్రెంచ్ నిరసనోద్యమం యూరప్ అంతటికి విస్తరిస్తున్నది. ఫ్రెంచ్ ప్రజాపోరాటానికి మద్దత్తుగా బెల్జియంలో శనివారం నాడు రిఫైనరీల దిగ్బంధనానికి కార్మికవర్గం పూనుకొంది. బెల్జియం సెర్బియాలో కూడ ఇంధనంపై పన్నుల పెంపుకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి.

నవంబర్ 23న ఐరోపాలోని అన్ని దేశాల్లో అమెజాన్ సంస్థ గోదాముల్లో పనిచేసే వేలాది మంది కార్మికులు ఐక్య ఉద్యమానికి దిగారు. జర్మనీ, స్పెయిన్, పోలాండ్, బ్రిటన్ తదితర దేశాల్లో కార్మికవర్గం పై మోపుతున్న పని భారాన్ని నిరసిస్తూ ఒకరోజు వేలాది మంది కార్మికులు సమ్మె చేసారు. నవంబర్ 8వ తేదీన లండన్‌లో అండర్ గ్రౌండ్ రేల్వేడ్రైవర్లు 24 గం॥ల సమ్మెకు దిగడంతో రోజు 8 లక్షల మంది ప్రయాణికులను గమ్యానికి చేరవేసే రైల్వే వ్యవస్థ ఎక్కడికక్కడ నిలిచి పోయింది. బ్రిటన్‌లోని రెండు ప్రైవేట్ రైల్వే సంస్థల్లో 6000 మంది కండక్టర్లను తొలగించి డ్రైవర్లతో సర్వీసులు నిర్వహించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా నవంబర్ 3 నుండి 24 వరకు ప్రతి శనివారం కార్మికులు 24 గం॥ల సమ్మె నిర్వహించారు. ఐరోపాలోని ర్యాన్ ఎయిర్ సంస్థ విమాన సిబ్బంది సెప్టెంబర్‌లో బెల్జియం, నెదర్లాండ్స్, స్పెయిన్, పోర్చుగల్, జర్మనీ తదితర దేశాల్లో ఒకేసారి సమ్మెకి దిగారు. గ్రీస్‌లో ప్రభుత్వ కోతలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు సమ్మెకు దిగారు. బుఖారెస్టు మెట్రో కార్మికులు మెరుగైన వేతనాల కోసం సమ్మెచేస్తున్నారు. ఈ పోరాటాలన్నింటిలోకి ప్రస్తుతం ఫ్రాన్స్‌లో జరుగుతున్న పోరాటం విస్తృతమైనది. 14 వారాలైనా ఇంకా సాగుతూనే ఉంది.

ఐరోపాను ఆర్థిక సంక్షోభం అతలాకుతలం చేస్తుంటే, అక్కడ ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని దారి మళ్ళించేందుకు ఐరోపా పాలక పక్షాలు మితవాద, ఫాసిస్టు శక్తులకు ఊతమిస్తున్నాయి. దేశాలను సైనికవాదం వైపు మళ్ళీస్తున్నాయి. సామాజిక వాదం సృష్టించిన యుద్ధ బీభత్సాలు పేదరికం నుండి తప్పించుకోవడానికి ఐరోపాకు వస్తున్న వారికి వ్యతిరేకంగా స్థానిక ప్రజల్లో ప్రచారం చేస్తూ జాత్యాహంకారాన్ని రెచ్చగొడుతున్నాయి.

గిలిట్స్ జావునెస్ పోరాటం ఫాసిస్టు, మితవాద శక్తుల ప్రభావంలోకి వెళ్ళకుండా, కార్మికుల, ప్రజాస్వామిక వాదుల, వివిధ తరగతుల ప్రజల పై ఆధారపడి పాలక వర్గాల దమననీతికి వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే తమ హక్కులు సాధించుకోవడంతో సహ ఫాసిస్టు, ప్రతిఘాతుక, సామ్రాజ్యవాద దోపిడి పాలక వర్గాలకు వ్యతిరేకంగా నిజమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించగలుగుతారు. అందుకే నేడు ఫ్రాన్స్‌లో వినిపిస్తున్న ఈ నినాదాన్ని వారి ఉద్యమంలో ప్రతిబింబించాలి.

"నేడు ఫ్రాన్స్ నిస్సహాయత, నిరాశ, దారిద్ర్యంలో ఉంది: మెక్రానైజేషన్, యుబరైజేషన్, అమెజానైజేషన్‌ను వ్యతిరేకించండి"! ★

**ఓట్లు అడగడానికి వచ్చే రాజకీయ పార్టీలను, నాయకులను తరిమికొట్టండి!**

**ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడండి!**

**ఓట్లు వేసే ప్రజలకు ఓట్లను బహిష్కరించే హక్కు కూడా వుంది!**

**కాబట్టి ఓట్లను బహిష్కరించి నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాం!**

**నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేద్దాం!**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన సమాధాన్ దాడికి వ్యతిరేకంగా పోరాడండి!**

**బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడండి!**

**కేసీఆర్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడండి!**

# ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడండి!

## కా॥ జార్జి డిమిట్రావ్ (1882–1952)

## ఫాసిజం–కార్మిక వర్గం

**కామ్రేడ్స్,**

రాబోయే కొత్త ఫాసిస్టు దాడిని గురించి ప్రపంచ కార్మిక వర్గాన్ని హెచ్చరిస్తూ, దానిని ఎదుర్కొని పోరాడవలసిందిగా కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తన ఆరవ కాంగ్రెస్‌కు ముందు పిలుపునిచ్చింది. "తక్కువగానో, ఎక్కువగానో అభివృద్ధి చెందిన రూపంలో ఫాసిస్టు ధోరణులు, ఫాసిస్టు ఉద్యమ బీజాలు ప్రతిచోట కాన వస్తున్నాయని" కాంగ్రెస్ పేర్కొన్నది.

ప్రస్తుతం అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభం బ్రద్దలు కావడంతో పెట్టుబడిదారీ విధానంలోని సాధారణ సంక్షోభం మరింతగా పదునెక్కడంతో, శ్రమజీవులు మరింతగా విప్లవాత్మకంగా మార్పుచెందడంతో ఫాసిజం విస్తృతమైన దాడికి పూనుకున్నది. శ్రమజీవులను అణచివుంచడానికి అవసరమైన అసాధారణ నిర్బంధ చర్యలను (Predatory Measures) కొనసాగించడానికి, కొల్లగొట్టడానికి సామ్రాజ్యవాద యుద్ధానికి తయారవడానికి, సోవియట్ యూనియన్‌పై దాడిచేయడానికి, చైనాను పాదాక్రాంతం జేసుకొని విభజించుకోవడానికి, ఈ విధమైన అన్ని చర్యల ద్వారా ఆశ్రయిస్తున్నాయి.

సామ్రాజ్యవాద శక్తులు సంక్షోభ భారాన్ని మొత్తంగా శ్రమజీవుల వీపులపై మోపడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. అందుకు వాటికి ఫాసిజం అవసరం.

వీరు తమ మార్కెట్ల సమస్యలను బలహీన దేశాలను పాదాక్రాంతం చేసుకొనుట ద్వారా, వలసవాద దోపిడీ తీవ్రం చేయడం ద్వారా పరిష్కరించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. యుద్ధం ద్వారా ప్రపంచాన్ని తిరిగి పునర్విభజించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. అందుకు వాటికి ఫాసిజం అవసరం.

ప్రపంచ కార్మిక వర్గానికి రక్షణ దుర్గమైన సోవియట్ యూనియన్‌పై మిలటరీ దాడులు చేయడం ద్వారా, రైతుల విప్లవోద్యమాన్ని నాశనం చేయుటకు, విప్లవ శక్తుల పెరుగుదలను అరికట్టాలని ప్రయత్నించుతున్నారు. అందుకే వాటికి ఫాసిజం అవసరం అనేక దేశాలలో, ముఖ్యంగా జర్మనీలో, ఈ సామ్రాజ్యవాద శక్తులు ప్రజలు నిర్ణయాత్మకంగా విప్లవోన్ముఖం గాకముందే కార్మిక వర్గాన్ని ఓటమికి గురిచేసి ఫాసిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పుటలో విజయం సాధించారు.

కాని ఫాసిజం విజయం పొందడానికి దారితీసిన లక్షణాలేమిటి? ఒకవైపు బూర్జువా వర్గంతో చేతులు కలిపే సోషల్ డెమోక్రసీ వర్గ సంకర, విచ్ఛిన్నకర విధానం కారణంగా నిర్మాణరాహిత్యమై, నిర్వీర్యమై (paralysed) పోయిన కార్మిక వర్గపు బలహీనతను ఎత్తి చూపిస్తుంది. మరొకవైపు కార్మిక వర్గపు ఐక్య పోరాటాలు విప్లవమంటేనే భయపడుతున్న, ఇంకెంత మాత్రము పాత పద్ధతులైన బూర్జువా ప్రజాస్వామ్యం, బూర్జువా వర్గపు బలహీనతను కూడా ఎత్తి చూపిస్తున్నది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 17వ కాంగ్రెస్‌లో కామ్రేడ్ స్టాలిన్ జర్మనీలో ఫాసిజం విజయాన్ని గురించి ఈ విధంగా చెప్పారు.

"...సోషల్ డెమోక్రసీ కార్మిక వర్గానికి చేసిన విద్రోహం ఫలితంగా ఫాసిజానికి దారి సుగమం అయ్యింది. ఫాసిజం విజయం పొందడమంటే అది కార్మిక వర్గం యొక్క బలహీనతకు మాత్రమే నిదర్శనంగా పరిగణించరాదు. అది బూర్జువా వర్గం ఇప్పటికే బూర్జువా ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ పంథా అనే పాత పద్ధతులలో పరిపాలించే శక్తిని కోల్పోయింది. తత్ఫలితంగ దేశీయంగా అది అత్యంత భయానకమైన పరిపాలన విధానాల్ని చేపట్టాల్సి వచ్చింది. ప్రస్తుతం అది తనెదుర్కొంటున్న పరిస్థితికి శాంతియుత విదేశాంగ విధాన ప్రాతిపదికపై పరిష్కారాన్ని కనుగొనుట దానికి సాధ్యం కాదన్న వాస్తవానికిది నిదర్శనంగా పరిగణించాలి. అందుకే అది యుద్ధోన్మాద విధానాలను చేపట్టాల్సిన పరిస్థితికి నెట్టబడింది." (విజయమైన సోషలిజం. పే.–11–12)

### ఫాసిజం యొక్క వర్గ స్వభావం

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ యొక్క 13వ ప్లీనరీ కార్యవర్గపు సమావేశంలో ఫాసిజాన్ని గురించి సరిగ్గానే చెప్పబడింది. అధికారంలో వున్న ఫాసిజం అత్యంత అభివృద్ధి నిరోధకమైన, అత్యంత జాతీయ దురహంకార పూరితమైన, ఫైనాన్స్ పెట్టుబడి యొక్క తీవ్ర సామ్రాజ్యవాద శక్తుల భయానక నగ్న నియంతృత్వమే.

జర్మనీ తరహా ఫాసిజం అత్యంత అభివృద్ధి నిరోధకమైన ఫాసిస్టు రకం సోషలిజంలో తనకు ఏ మాత్రం సంబధం లేకపోయినప్పటికీ ఎగ్గూ, సిగ్గూ లేకుండా (Effrontery) తనను జాతీయ సోషలిజంగా పిలుచుకుంటున్నది. హిట్లర్ ఫాసిజం బూర్జువా జాతీయవాదమే కాదు. అది అనాగరిక జాతీయ దురహంకారం. కార్మిక వర్గాన్ని, రైతాంగం, పెటీ బూర్జువా, మేధావి వర్గాల్లోని విప్లవ శక్తులను రెచ్చగొట్టి అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేసే రాజకీయ బంధిపోట్ల ప్రభుత్వం, అది మధ్యయుగాల నాటి క్రూరత్వానికి ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం.

జర్మన్ ఫాసిజం అంతర్జాతీయ అభివృద్ధి నిరోధకుల కూటమికి అగ్రగామిగా పనిచేస్తున్నది. అది సామ్రాజ్యవాద యుద్ధానికి ప్రధాన ప్రోత్సాహకారికగా (Spear head) పనిచేస్తున్నది. అది మొత్తం ప్రపంచ శ్రమజీవులందరి మహత్తర పితృభూమి అయిన సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని మొదలుపెట్టుటకు

ప్రయత్నిస్తున్నది.

ఓటో బాయర్ పేర్కొన్నట్లు, ఫాసిజం రాజ్యాధికారం యొక్క రూపం కాదు. "కార్మిక వర్గం, బూర్జువా వర్గం రెండింటికీ అతీతంగా వుంటుంది." బ్రిటిష్ సోషలిస్టు నాయకుడు బ్రెయిల్ ఫోర్డు "రాజ్యాంగ యంత్రాన్ని పెటీ బూర్జువా వర్గం హస్తగతం చేసుకున్న తిరుగుబాటు"కాదని పేర్కొన్నాడు. ఇది పూర్తిగా తప్పు. ఫాసిజం వర్గాతీత ప్రభుత్వమెంత మాత్రం కాదు. ఫైనాన్సు పెట్టుబడిపై అధికారం చెలాయించే పెటీ బూర్జువా వర్గం యొక్కగాని, కిరాయి కార్మిక వర్గపు (Lumsen) ప్రభుత్వంగాని ఏ మాత్రం కాదు. ఫాసిజం ఫైనాన్సు పెట్టుబడి యొక్క భయానకమైన కక్ష్య సాధింపు చర్యలు కొనసాగించటానికి ఏర్పర్చబడిన నిర్మాణ సంస్థే ఫాసిజం. విదేశాంగ విధానానికి  సంబంధించినంత వరకు ఇతర దేశాల పట్ల అతి హేయమైన విద్వేషాన్ని రెచ్చగొట్టే అత్యంత కరుడుగట్టిన భారతీయ దురహంకారమే ఫాసిజం.

ఫాసిజం యొక్క ఈ నిజమైన లక్షణాన్ని ప్రత్యేకించి నొక్కి చెప్పాల్సి వుంది. ఎందుకంటే అనేక దేశాలలో ఫాసిజం తన సోషల్ వాగాడంబరతతో సంక్షోభ భారంతో గాడితప్పిన పెటీ బూర్జువా ప్రజానీకాన్ని, కార్మిక వర్గంలోని అత్యంత వెనుకబడిన విభాగానికి చెందిన కొంతమంది కార్మికులను కూడా తన అనుచరులుగా మలుచుకోగలిగింది. వీరు ఫాసిజం యొక్క నిజ వర్గ స్వభావాన్ని గురించి గాని, దాని నిజ లక్షణాన్ని గురించి గాని అర్థం చేసుకొని వుంటే దాన్ని ఎన్నటికి బలపరచి వుండరు.

ఫాసిజం యొక్క అభివృద్ధి, ఫాసిస్టు నియంతృత్వం ఆ దేశం యొక్క చారిత్రక, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను బట్టి, ఆ దేశం యొక్క జాతీయ ప్రత్యేకతలను బట్టి, అంతర్జాతీయంగా ఆ దేశం ఉ నికిని బట్టి వివిధ దేశాల్లో వివిధ రూపాల్లో వుంటుంది. కొన్ని దేశాలలో, ప్రధానంగా ఫాసిజానికి విస్తృత ప్రజా పునాది లేనటువంటి, ఫాసిస్టు బూర్జువా వర్గ శిబిరంలోని వివిధ గ్రూపుల మధ్య పోరాటం తీవ్ర రూపంలో సాగుతున్నటువంటి దేశాలలో ఫాసిజం పార్లమెంట్‌ను వెంటనే రద్దు చేయడానికి సాహసించదు. అంతేగాక బూర్జువా పార్టీలు, సోషల్ డెమోక్రటిక్ పార్టీలు కూడా కొంతమేరకు చట్టబద్ధంగా పనిచేయడానికి అవకాశమిస్తుంది. మిగతా దేశాలలో ఎక్కడ విప్లవం బ్రద్ధలవుతుందని పాలక బూర్జువా వర్గం భయపడుతుందో, అక్కడ ఫాసిజం తనకు ఎదురులేని (Unredtricted) రాజకీయ గుత్తాధికారాన్ని వెంటనే నెలకొల్పుకోవడానికి పూనుకోవడమో లేక తనకు ప్రత్యర్థులుగావున్న పార్టీలు, గ్రూపులపై భయోత్పాత పాలనను, బాధించడాన్ని తీవ్రం చేస్తుంది. ప్రధానంగా దాని పరిస్థితి గడ్డుగా (acute) తయారయినపుడు, తన వర్గ స్వభావాన్ని మార్చుకోకుండా నగ్నమైన భీతావహమైన నియంతృత్వాన్ని, పచ్చిదగాకోరు పార్లమెంటరీ పద్ధతులను మిళితం చేసి తన పునాదిని విస్తృతం చేసుకోవడానికి ఫాసిజాన్ని ఇది అడ్డుకోలేదు.

ఫాసిజం అధికారానికి రావడమంటే ఒక బూర్జువా ప్రభుత్వం స్థానంలో మరొక బూర్జువా ప్రభుత్వం మామూలుగా అధికారానికి రావడం కాదు. బూర్జువా వర్గం యొక్క రాజ్యాంగాధికారం అంటే బూర్జువా ప్రజాస్వామ్యం యొక్క స్థానంలో మరొక తరహా ప్రభుత్వ రూపాన్ని –బహిరంగ భయానక నియంతృత్వాన్ని నెలకొల్పడమే. ఈ తేడాను గమనించకపోవడమంటే తీవ్రమైన తప్పు జేయడమే. ఈ తప్పు జేయడమంటే ఫాసిస్టులు అధికారం స్వాధీనం చేసుకొనే ప్రమాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలోకి పట్టణ, గ్రామీణ, ప్రాంతాలలోని విశాలమైన శ్రమజీవులను సమీకరించడానికి, బూర్జువా వర్గ శిబిరంలోని వైరుధ్యాలను వినియోగించుకోకుండా విప్లవ కార్మిక వర్గాన్ని అడ్డుకొనడమే. ఫాసిస్టు నియంతృత్వ స్థాపనకై బూర్జువా ప్రజాస్వామిక దేశాలు ప్రస్తుతం శ్రమజీవుల ప్రజాస్వామిక స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను నాశనం చేయుటకు, పార్లమెంటరీ హక్కులను కుదించి, అపహాస్యం చేస్తూ, విప్లవోద్యమంపై నిర్బంధం తీవ్రం చేయుటకు అవసరమైన బూర్జువా అభివృద్ధి నిరోధక చర్యలు వేగంగా తీసుకుంటున్న విషయాన్ని తక్కువ అంచనా వేయడం చాలా తీవ్రమైన తప్పు అవుతుంది.

కామ్రేడ్స్ ఫాసిజం అధికారంలోకి రావడం మామూలుగా ఏదో ఒక కమిటీ లేక ఫైనాన్సు పెట్టుబడి ఏదో ఒక తేదీని నిర్ణయించుకొని ఫాసిస్టు నియంతృత్వాన్ని ఏర్పరుస్తారని అతితేలికగా అనుకోకూడదు. వాస్తవానికి ఫాసిజం సాధారణంగా బూర్జువా పార్టీల పరస్పర అంగీకారంతోనూ, కొన్ని సందర్భాలలో కొత్త బూర్జువా పార్టీలు పాత బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా జరిపే పోరాట క్రమంలోనూ లేదా ఈ సందర్భాలలో జర్మనీ, ఆస్ట్రియా మొదలైన దేశాలవలె సాయుధ ఘర్షణ రూపం తీసుకోవచ్చు. ఇవన్నీ ఒక విషయాన్ని మరుగుపర్చలేవు. అదేమంటే ఫాసిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పే ముందు బూర్జువా ప్రభుత్వాలు సాధారణంగా అనేక ప్రాథమిక దశలు దాటవలసి వుంటుందని, ఆ క్రమంలో అనేక అభివృద్ధి నిరోధక చర్యలు ప్రవేశపెట్టుట ద్వారా ఫాసిజం అధికారంలోనికి రావడానికి ప్రత్యక్షంగా మార్గం సుగమం చేస్తాయనే వాస్తవాన్ని మరుగుపర్చలేవు. బూర్జువా వర్గం చేపట్టే అభివృద్ధి నిరోధక చర్యలను ఫాసిజం పెరుగుదలను దాని సన్నాహక దశలలోనే ఎవరైతే ఎదిరించి పోరాడరో వారు ఫాసిజం విజయాన్ని అడ్డుకోవడంలో విఫలమగుటయే గాక ఫాసిజం విజయానికి మార్గం సుగమం చేసినవారు కూడా అవుతారు.

సోషల్ డెమోక్రటిక్ నాయకులు ప్రజానీకంపై ప్రభావం కటుగజేయుటకు గల కారణాలేమిటి? ప్రజల యొక్క తక్షణ అవసరాలు, డిమాండ్లపై తన వాగాడంబర విజ్ఞప్తులతో ఫాసిజం ప్రజలను తనవైపు ఆకర్షించుకోగలిగింది. ఫాసిజం ప్రజలలో బలంగా పాతుకుపోయిన ఈర్ష్యా ద్వేషాలను రెచ్చగొట్టడానికి పూనుకోవడమే గాక, వారి విప్లవ సాంప్రదాయలను, న్యాయ పక్షపాతాన్ని , అభివృద్ధికర మనోభావాలను కూడా చాకచక్యంగా ఉపయోగించుకోగలిగింది. బడా బూర్జువా వర్గానికి తొత్తులు, సోషలిజానికి బద్ధ శత్రువులైనటువంటి జర్మన్

ఫాసిస్టులు తమకు తాము "సోషలిస్టు"లమని, తాము అధికారంలోకి రావడమే "విప్లవ"మని ప్రజానీకం ముందు ఎందుకు చిత్రించుకున్నారు? ఎందుకంటే జర్మనీ శ్రమజీవుల హృదయాలలో గాఢంగా హత్తుకుపోయిన విప్లవం పైన విశ్వాసం, సోషలిజం పైన గల అభిమానాలను వారు వుపయోగించుకోదలచుకున్నారు గనుకనే.

ఫాసిజం అత్యంత తీవ్రవాద సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు కృషి చేస్తుంది. అవమానానికి గురిచేయబడిన (Illiterated) జాతియొక్క ప్రయోజనాలను కాపాడే మొనగాడిగా పోజు పెడుతుంది. దెబ్బతిన్న జాతీయభావాలను రెచ్చగొడుతుంది. "వర్సెయిల్స్ సంధిని వ్యతిరేకించండి" అనే నినాదంతో జర్మన్ ప్రజానీకపు అండను జర్మన్ ఫాసిస్టులు సాధించిన తీరు దీనికి ఉదాహరణగా పేర్కొనవచ్చును. ఫాసిజం యొక్క లక్ష్యం ప్రజానీకాన్ని విచ్చలవిడిగా దోచుకోవడమే. బూర్జువా దోపిడీ దొంగలు, బ్యాంకులు, ట్రస్టులు, ద్రవ్య పెట్టుబడిదారుల పట్ల శ్రమజీవులలో వున్న తీవ్రమైన ద్వేషాన్ని ఆసరా చేసుకొని ఫాసిజం పెట్టుబడిదారీ వ్యతిరేక వాగాడంబరతతో కూడిన విజ్ఞప్తులను చేస్తుంది. ప్రజలలో వున్న రాజకీయ వెనుకబాటుతనాన్ని ఆసరా చేసుకొని ఆ క్షణానికి తగిన ఆకర్షణీయమైన నినాదాలు ఇస్తుంది. జర్మనీలో "వ్యక్తి సంక్షేమం కంటే అందరి సంక్షేమం గొప్పది", ఇటలీలో "మన ప్రభుత్వం పెట్టుబడిదారీ ప్రభుత్వం కాదు. సహకార పద్ధతిలో (Corporate) నడిచే ప్రభుత్వం", జపాన్‌లో "దోపిడీ రహితమైన జపాన్ కొరకు'', అమెరికాలో''సంపదను పంచుకోండి"లాంటి నినాదాలు ఇస్తున్నారు.

ఫాసిజం ప్రజలను అత్యంత అవినీతి పరులు, దుర్మార్గుల కోరలకు ఎరచేయడమే గాక "నిజాయితీ కలిగిన అవినీతి రహితమైన ప్రభుత్వం" బూర్జువా ప్రజాస్వామ్య ప్రభుత్వాలతో విసుగుచెంది తీవ్రమైన నిస్పృహకు లోనైన ప్రజల అసంతృప్తిని వినియోగించుకొనుటకు ఫాసిజం అవినీతిని కపట బుద్ధితో నిరసిస్తుంది. (ఉదాహరణకు జర్మనీలో బార్మెట్, స్లార్కెల్ ఉదంతాలు, ఫ్రాన్సులో స్టావిస్కీ ఉ దంతంలాంటివి అనేక ఉదంతాలు).

అత్యంత అభివృద్ధి నిరోధక బూర్జువా వర్గాల ప్రయోజనాల కోసమే పాత బూర్జువా వర్గాల పార్టీలతో విసుగుచెంది వాటిని వదలి బయటకు వచ్చే ప్రజలలోనికి ఫాసిజం ప్రవేశిస్తుంది. కాని పాత బూర్జువా ప్రభుత్వాల మీద తీవ్రమైన దాడులు కొనసాగిస్తున్నట్లు, పాత బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా రాజీలేని వైఖరి ఆవలంభిస్తున్నట్లు ప్రజలలో ప్రభావాన్ని కలుగజేస్తుంది.

ప్రతి దేశంలోని జాతీయ ప్రత్యేకతలకు అనుకూలంగా, ఆ దేశ సమాజంలోని వివిధ సాంఘిక వర్గాల ప్రత్యేకతల కనుకూలంగా రూపొందించినా వాగాడంబర నినాదాలతో ఫాసిజం ఇతర రకాల అభివృద్ధి నిరోధక బూర్జువా శక్తులను కపటత్వంతోను, అసహనంతోనూ మించిపోతుంది. కార్మిక వర్గంలోని ఒకభాగంతో సహా, పేదరికంతో, నిరుద్యోగంతో, మనుగడకే భద్రతలేని దుస్థితిలో మ్రగ్గుతున్న పెటీ బూర్జువా ప్రజానీకం ఫాసిజం యొక్క జాతీయ దురహంకార పూరిత సామాజిక వాగాడంబర నినాదాల ప్రభావానికి కొట్టుకుపోతారు.

కార్మిక విప్లవోద్యమంపైన, అసంతృప్తి చెందియున్న ప్రజానీకంపైన దాడి చేసే బూర్జువా పార్టీగా ఫాసిజం అధికారంలోకి వస్తుంది. కాని, తాను అధికారంలోనికి రావటాన్ని బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా "మొత్తం జాతి" విముక్తికై జరిగే "విప్లవోద్యమంగానూ, జాతికి "మోక్షం" గానూ చిత్రించుకొంటుంది. (ఈ సందర్భంలో ముస్సోలిని ఇచ్చిన "రోమ్ నగరం పైకి నడవండి," పిల్‌సుడ్స్కి ఇచ్చిన "వార్సాపైకి నడవండి", జర్మనీలో హిట్లర్ ఇచ్చిన "జాతీయ సోషలిస్టు విప్లవం" నినాదం లాంటివి మనం గుర్తుంచుకోవాలి.)

కాని ఫాసిజం ఏ ముసుగులు ధరించినా, అది తనను ఏ రూపంలో చిత్రించుకొన్న, ఏ పద్ధతి ద్వారా అధికారానికి వచ్చినా--

**– శ్రామిక ప్రజలపై పెట్టుబడి సాగించే అత్యంత కౄరమైన దాడి ఫాసిజం.**

**– విశృంఖలమైన జాతీయ దురహంకారం, దురాక్రమణ యుద్ధమే ఫాసిజం.**

**– పచ్చి అభివృద్ధి నిరోధకమైనది. విప్లవ ప్రతిఘాతుకమైనది ఫాసిజం.**

**–కార్మికవర్గం యొక్క శ్రమజీవులందరి యొక్క అత్యంత దుర్మార్గమైన శత్రువు ఫాసిజం.**

**ఫాసిజం**

**విజయాన్ని పొందిన ఫాసిజం ప్రజలకు ఏమి ఇచ్చింది?**

ఫాసిజం కార్మికులకు "మెరుగైన వేతనం" వాగ్ధానం చేసింది. కాని వాస్తవానికది వారి జీవన స్థాయిని తగ్గించి, దరిద్రులను మరింత దారిద్ర్యానికి గురిచేస్తుంది. అది నిరుద్యోగులకు పని చూపిస్తానని వాగ్ధానం చేసింది. కాని వాస్తవంలో వారిని మరింత ఆకలి బాధలకు, గత్యంతరం లేని వెట్టిచాకిరికి గురిచేస్తుంది. వాస్తవంలో అది కార్మికులకు, నిరుద్యోగులకు పెట్టుబడిదారీ సమాజంలో ఎలాంటి హక్కులు లేని హీనులుగా దిగజారుస్తుంది. వారి కార్మిక సంఘాలను నాశనం చేస్తుంది. వారిని ఫాసిస్టు సంస్థలలో నిర్బంధంగా చేరేలా చేస్తుంది. వారి సాంఘిక భద్రతా నిధులను కొల్లగొడుతుంది. ఫ్యాక్టరీలను, మిల్లులను బ్యారెక్కులుగా మార్చి, కార్మికులపై పెట్టుబడిదారుల విశృంఖల, ఏకపక్ష నియంతృత్వ పాలనను నెలకొల్పుతుంది.

శ్రామిక యువకులకు ఫాసిజం బంగారు భవిష్యత్తుకు రాచబాట వేస్తానని వాగ్ధానం చేస్తుంది. కాని అది వాస్తవంలో యువ కార్మికులను పెద్ద ఎత్తున పనుల నుంచి తొలగించడం, నిర్బంధ వెట్టిచాకిరి శిబిరాలలోకి నెట్టడం, దురాక్రమణ యుద్ధానికి సైనికులుగా తయారు చేయుటకు నిర్బంధ మిలటరీ శిక్షణ లాంటివి వారికి ప్రసాదించుతుంది.

ఫాసిజం ఆఫీసుల్లో పనిచేసే కార్మికులకు, చిన్న ఉద్యోగస్తులకు మేధావులకు జీవన భద్రతని కలిగిస్తానని, ట్రస్టుల యొక్క తిరుగులేని పట్టును నాశనం చేస్తానని బ్యాంకు పెట్టుబడి యొక్క దోపిడీని తుడిచిపెడతానని వాగ్ధానం చేసింది. కాని వాస్తవంలో అది వారికి లోగడకంటే ఎక్కువ మోతాదులో అనిశ్చితమైన, దరిద్రమైన భవిష్యత్తును ప్రసాదించుతుంది. తన అధికారంతో మరింతగా అడుగులకు మడుగులొత్తుతూ నూతన బ్యూరాక్రసీ అజమాయిషి క్రిందకు వారిని నెట్టివేస్తుంది. భరించలేని ట్రస్టుల నియంతృత్వాన్ని నెలకొల్పుతుంది. ఇంతకు ముందు కనీవినీ ఎరుగని స్థాయిలో అవినీతినీ, నికృష్టమైన పరిస్థితులను పెంచి పోషిస్తుంది.

ఫాసిజం చితికిపోయి పేదరికంతో మ్రగ్గుతున్న రైతాంగానికి రుణ బాధల నుండి విముక్తి కల్పిస్తానని, కౌళ్ళను రద్దు చేస్తానని, నష్ట పరిహారం లేకుండా భూస్వాముల నుండి భూములను స్వాధీనం చేసుకొంటానని, ఇవన్నీ భూమిలేని, చితికిపోయిన రైతుల శ్రేయస్సు కొరకు కనీవినీ ఎరుగని స్థాయిలో శ్రమజీవులైన రైతాంగాన్ని ట్రస్టుల, ఫాసిస్టు ప్రభుత్వ యంత్రాంగపు దోపిడీకి, అణచివేతకు గురిచేయడమే కాకుండా, విస్తృత రైతాంగ ప్రజా బాహుళ్యాన్నీ బడాభూస్వాముల, బ్యాంకుల, వడ్డీ వ్యాపారుల దోపిడీకి మరింత గురిచేస్తుంది.

"జర్మనీ రైతుల రాజ్యంగా వుంటుంది. అలాగాకపోతే దాని మనుగడేలేద"ని హిట్లర్ ఉద్ఘాటించారు. అయితే జర్మన్ రైతాంగం హిట్లర్ పరిపాలనలో ఏం పొందగలిగారు? అంతకు ముందే రద్దుకావించబడిన రుణాల విముక్తా? లక్షలాది రైతుల కొడుకులు, కూతుళ్ళు గ్రామాలు విడిచి కటిక దరిద్రులుగా బ్రతికేలా చేసినా రైతుల ఆస్థులపై వారసత్వ హక్కుపై చట్టమా? స్వేచ్ఛగా తమ ఇష్టమొచ్చిన చోట కూలీలుగా పనిచేసుకొనే ప్రాథమిక హక్కును కూడ రద్దు చేయడం వలన వ్యవసాయ కార్మికులు అర్థబానిసలుగా మార్చివేయబడ్డారు. శ్రమజీవులైన రైతులు తాము పండించిన పంటకు మార్కెట్ లో అమ్ముకునే అవకాశాన్ని కూడా కోల్పోయారు.

ఇక పోలాండ్‌లో?

పోలిష్ వార్తపత్రిక జాన్ ఈ విధంగా వ్రాసింది, "పోలిష్ రైతు మధ్యయుగాలలో వుపయోగించిన పద్ధతులు, సాధనాలను ఉపయోగిస్తున్నాడు. అతడు తన ఇంటి స్టౌలో నిప్పుచేసి తన పొరుగువాడికి అరువు ఇచ్చేవాడు. అగ్గిపుల్లను అనేక భాగాలుగా చీల్చి వాడుకొంటున్నాడు. అతడు మురికి సబ్బునీళ్లను ఇతరులకు అరువు ఇస్తున్నాడు. ఉప్పు నీటి కొరకు గ్రామీణ ప్రాంతాలలో వున్న వాస్తవ పరిస్థితి. ఎవరైనా ఇందులో నిజాన్ని ప్రత్యక్షంగా చూస్తే ఒప్పుకోగలరు."

కామ్రేడ్స్ ! ఇది కమ్యూనిస్టు రాసింది కాదు. ఒక అభివృద్ధి నిరోధక పోలిష్ పత్రిక రాసింది. అన్నీ తెలుసుకోవడానికి ఇది ఒక్కటే చాలదు.

ప్రతిరోజు ఫాసిస్టు జర్మనీ నిర్బంధ శిబిరాలలో, గెస్టపో (జర్మనీ గూఢచారి శాఖ) నేల మాళిగలతో, పోలెండులో చిత్రహింసలు పెట్టే గదులలో, బల్గేరియా, ఫిన్లాండులలోని రహస్య పోలీసు సెల్లులలో, బెల్‌గ్రేడ్‌లోని "గ్లాన్నియాబి"లో, దుమేనియాలోని "సిగురాంజా"లో, ఇటాలియాన్ దీవులలో మానవజాతి మహోజ్వల భవిష్యత్తు కొరకు పోరాటం సాగించే కార్మికవర్గపు, విప్లవ రైతాంగపు ఉత్తమ పుత్రులు అత్యంత దారుణమైన చిత్రహింసలకు, అవమానాలకు గురిచేయబడుతున్నారు. వారిని పెడుతున్న చిత్రహింసలు, అవమానాల ముందు జారిస్టు రహస్య పోలీసుల అత్యంత హేయమైన నికృష్టపు చర్యలు వెలవెల పోతాయి. కౄరులైన జర్మన్ ఫాసిస్టులు భార్యల ముందే వారి భర్తలను రక్తపు ముద్దలుగా చితకగొడుతున్నారు. హత్య చేసిన శవాల ఆస్తికలను పోస్టులో పార్శిల్ ద్వారా వారి తల్లులకు పంపుతున్నారు. సంతాన నిరోధక ఆపరేషన్లు రాజకీయ యుద్ధంలో ఒక పద్ధతిగా రూపొందించారు. చిత్రహింసలు పెట్టే గదులలో, చిక్కిన ఫాసిస్టు వ్యతిరేకులకు విషపూరితమైన ఇంజెక్షన్లు ఇవ్వడం, వారి చేతులను విరగొట్టడం, వారి గుడ్లను పీకివేయడం, వారిని వేలాడదీసి వారి శరీరాలలోకి నీళ్ళను పంపుచేయడం, బ్రతికి వుండగానే వారి శరీర భాగాలపై ఫాసిస్టు స్వస్తిక్ గుర్తులను చెక్కుతున్నారు. జర్మనీ, పోలెండ్, ఇటలీ, ఆస్ట్రియా, బల్గేరియా, యుగొస్లోవియాలలో చంపబడినవారి, గాయపడ్డవారి, అరెస్టు చేయబడినవారి వివరాలకు సంబంధించి విప్లవ పోరాట యోధుల సహాయక అంతర్జాతీయ సంస్థయైన "అంతర్జాతీయ ఎర్ర సహాయం" (International Red Aid) సంస్థ తయారు చేసిన వివరాల పట్టిక నా వద్ద వున్నది. ఒక్క జర్మనీలోనే జాతీయ సోషలిస్టులే అధికారంలోనికి వచ్చిన తర్వాత 4,200 పైగా ఫాసిస్టువ్యతిరేక కార్మికులు, రైతులు, ఉద్యోగులు, మేధావులు, కమ్యూనిస్టులు, సోషల్ డెమోక్రాట్లు, ప్రతిపక్ష క్రిస్టియన్ సంస్థకు చెందిన సభ్యులు చంపబడ్డారు. 3,17,800మంది అరెస్టు చేయబడ్డారు. 2,18,600మంది గాయపడడం ఒళ్ళు జలదరించే చిత్రహింసలకు గురిచేయబడ్డారు. ఆస్ట్రియాలో గత సం॥రం ఫిబ్రవరిలో జరిగిన పోరాటాల నుండి "క్రిస్టియన్" ఫాసిస్టు ప్రభుత్వం 1900మంది విప్లవ కార్మికులను హత్య చేసింది. 10వేల మందిని గాయపరిచి అంగ విహీనులను చేసింది. 40వేల మందిని అరెస్టు చేసింది. ఈ పట్టిక సంపూర్ణమైన జాబితా కాదు.

అనేక ఫాసిస్టు దేశాలలో శ్రమజీవులు అనుభవిస్తున్న చిత్రహింసలు పంచుకుంటే మనలో పెల్లుబుకే క్రోధావేశాలను వర్ణించుటకు నాకు మాటలు రావడం లేదు. అనేక పెట్టుబడిదారీ దేశాలలో నిత్యజీవితంలో కార్మిక వర్గంపైన తెల్ల భీభత్సం వివరాలు పూర్తి చిత్రీకరణను నూరవ వంతు కూడా ప్రతిబింబించవు. శ్రమజీవులపై ఫాసిజం జరుపుతున్న లెక్కలేనన్ని కౄరమైన దాడులు వర్ణించటానికి అనేక సంపుటాలు కూడా సరిపోవు.

అత్యంత ప్రగాఢమైన ఉద్వేగభావాలతో ఫాసిస్టు కసాయిగాళ్ళ పట్ల తీవ్ర ద్వేషముతో ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో అమరులైన వేలాదిమంది కమ్యూనిస్టులు, సోషల్ డెమోక్రాట్లు, ఏ పార్టీకి చెందని కార్మికులు, రైతులు, అభ్యుదయ మేధావి వర్గానికి చెందిన ప్రతినిధులు,

ముఖ్యంగా చిరస్మరణీయులైన జర్మనీకి చెందిన జాన్ షీర్, ఫియటేష్టుల్జ్, లట్గెన్స్‌లు, ఆష్ట్రియాకు చెందిన కోలోమాన్ వాలిస్క్, మ్యూనిచౌరీటర్‌లు, హంగేరికి చెందిన సల్లాయ్, ఫర్ట్స్, బల్గేరియాకు చెందిన కోఫార్డ్ జీవ్, లూటీబ్రోస్కీ, వాయ్‌కోల్ లాంటి అమరవీరుల సంస్కరణార్థం మనం కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ పతాకాన్ని అవగత చేద్దాం.

ఈ వేదిక నుండే మనం మన మహాసభ గౌరవాధ్యక్షుడు, జర్మన్ కార్మికవర్గ నాయకుడు అయిన కామ్రేడ్ థాల్‌మాన్‌కు అభినందనలు తెలియజేద్దాం. (బిగ్గరగా హర్షధ్వానాలు అందరూ లేచినిలబడతారు) యాంటీకెయినన్, యాంకో పానోవ్‌లకు మన అభినందనలు. విప్లవ ప్రతిఘాతుకులచే ఖైదు చేయబడిన స్పానిష్ సోషలిస్టుల నాయకుడు కాబెరెల్లోకు, 18సంవత్సరాల నుండి జైళ్లో మ్రగ్గుతున్న ఖైదీలుగా వున్న వేలాదిమందికి మన అభినందనలు తెలియజేద్దాం. (బిగ్గరగా హర్షధ్వానాలు). వారికి మన మాటగా, “పోరాట సహయోధులారా! సాయుధులైన సోదరులారా, మిమ్ములను మేము మరచిపోలేదు. మేము మీతోనే వున్నాం. మా జీవితాల్లో ప్రతిక్షణం, ప్రతిరక్తపు బొట్టు మీ విముక్తికై కృషి చేస్తాం”. (బిగ్గరగా హర్షధ్వానాలు. అందరూ లేచి నిలబడతారు).

కామ్రేడ్స్, బూర్జువా వర్గం అనాగరికమైన భీభత్సం ద్వారా శ్రమజీవులపై ఆధిక్యతను, నానాటికి పెరుగుతున్న విప్లవశక్తుల పురోగతిని చాలా కొద్దికాలం అడ్డుకొనుటలో సఫలమైనా, అది బూర్జువా వర్గాన్ని దాని పతనావస్థ నుండి తప్పించలేదు. అని లెనిన్ మనల్ని హెచ్చరించాడు.

లెనిన్ ఈ విధంగా రాశారు. “జీవితం దాని పని అది చేసుకుపోతుంది. బూర్జువా వర్గం వెర్రెక్కిన అసందర్భపు ప్రేలాపనతో తీవ్రస్థాయికి వెళ్ళి తప్పుల్ని చేయనీయండి. ముందుగా బోల్షివిక్కుల పైన పగతీర్చుకోనీయండి, అనేక వందలాది, వేలాదిమంది నిన్నటి, రేపటి బోల్షివిక్కులపైన (ఇండియా, హంగేరీ, జర్మనీ మొ॥గు)మట్టి కరుచుకుపోయిన అన్ని వర్గాల మాదిరి బూర్జువా వర్గం కూడా అదే పద్ధతిలో ప్రవర్తించుతున్నది. ఏది ఏమైనా భవిష్యత్తు తమదేనని కమ్యూనిస్టులు అర్థం చేసుకోవాలి. గొప్ప విప్లవ పోరాటంలో అత్యంత తీవ్రమైన మనోభావాలను, బూర్జువా వర్గపు వెర్రి అసందర్భపు ప్రేలాపనలను ప్రశాంతంగా, నెమ్మదిగా, ఉద్రేకరహితంగా అంచనా వేయటాన్ని జోడించి కృషి చేయగలం.(తప్పనిసరిగా).

మొత్తం ప్రపంచ కార్మిక వర్గం, మనం లెనిన్, స్టాలిన్‌లు సూచించిన పంథాను ధృఢంగా అనుసరించితే, బూర్జువా వర్గం ఎన్ని తంటాలు పడినా నాశనం కావటం తథ్యం. (హర్షధ్వానాలు).

## ఫాసిజం–ఒక భయంకరమైనది. (FEROCIOUS)

### కాని అస్థిరమైన శక్తి

బూర్జువా ఫాసిస్టు నియంతృత్వం ఒక భయంకరమైన శక్తి. అయితే అది అస్థిరమైనది.

ఫాసిస్టు నియతృత్వం యొక్క అస్థిరతకు ప్రధాన కారణాలు ఏమిటి?

బూర్జువా వర్గ శిబిరంలో తలెత్తిన శత్రు వైరుధ్యాలు, అనైక్యతను అధిగమిండానికి ఫాసిజం కృషి చేస్తున్న సందర్భంలో ఈ శత్రువైరుధ్యాలు మరింత తీవ్రరూపం దాల్చడానికే దాని కృషి దోహదం చేస్తుంది. ఇతర రాజకీయ పార్టీలను హింసాత్మకంగా నాశనం చేయడం ద్వారా తన రాజకీయ గుత్తాధికారాన్ని నెలకొల్పుకొనుటకు ఫాసిజం ప్రయత్నిస్తుంది. కాని పెట్టుబడిదారీ విధాన ఉనికి, వివిధ వర్గాల ఉ నికి కారణంగా తీవ్రతరమయ్యే వర్గ వైరుధ్యాలు తప్పనిసరిగా ఫాసిజం యొక్క రాజకీయ గుత్తాధికారాన్ని తొలిచివేసి (Undermine) బద్దలు కావటానికి దారితీస్తుంది. కాని సోవియట్ దేశ పరిస్థితి ఇది కాదు. అక్కడ కార్మికవర్గ నియంతృత్వం కార్మికవర్గ పార్టీ రాజకీయ గుత్తాధికారం ద్వారా నెలకొల్పబడినప్పటికి, ఆ రాజకీయ గుత్తాధికారం కోటానుకోట్ల శ్రమజీవుల ప్రయోజనాలకు అనుగుణమైనది. కాబట్టి వర్గరహిత సమాజ స్థాపనకు మరింతగా కృషి చేయుటకు తోడ్పడుతుంది. ఫాసిస్టు దేశాలలో ఫాసిస్టు పార్టీ తన గుత్తాధికారాన్ని ఎక్కువ కాలం నిల్పుకొనలేదు. ఎందువలనంటే దాని లక్ష్యం వర్గ వైరుధ్యాలను, వర్గాలను రద్దు పరుచుట కాదు. అది బూర్జువా పార్టీలలో అనేకం రహస్యంగా తమ ఉనికిని నిలబెట్టుకొనుచున్నాయి. అయితే కమ్యూనిస్టు పార్టీ రహస్యంగా పనిచేసే పరిస్థితులలో కూడా అభివృద్ధి చెందుతూ, నిలద్రొక్కుకొని, రాటుదేలి ఫాసిస్టు నియంతృత్వానికి వ్యతిరేకంగా కార్మికవర్గం జరిపే పోరాటానికి నాయకత్వం వహిస్తుంది. అందువల్ల వర్గ వైరుధ్యాలను, వర్గాలను రద్దు పరుచుట కాదు. అది బూర్జువా పార్టీల చట్టబద్ధ ఉనికిని రద్దు చేస్తుంది. బూర్జువా పార్టీలలో అనేకం రహస్యంగా తమ ఉనికిని నిలబెట్టుకొనుచున్నాయి. అయితే కమ్యూనిస్టు పార్టీ రహస్యంగా పనిచేసే పరిస్థితులలో కూడా అభివృద్ధి చెందుతూ, నిలద్రొక్కుకొని, రాటుదేలి ఫాసిస్టు నియంతృత్వానికి వ్యతిరేకంగా కార్మికవర్గం జరిపే పోరాటానికి నాయకత్వం వహిస్తుంది. అందువల్ల వర్గ వైరుధ్యాలు సమ్మెటపోట్ల క్రింద ఫాసిజం యొక్క రాజకీయ గుత్తాధికారం అనివార్యంగా బద్దలై నశించిపోతుంది.

ఫాసిస్టు నియంతృత్వ అస్థిరతకు మరొక కారణం ఫాసిజం తన వాగాడంబరంతో చేసే పెట్టుబడిదారీ వ్యతిరేక నినాదాలకూ, గుత్తపెట్టుబడిదారీ వర్గాన్ని దారి దోపిడీ దొంగల పద్ధతిలో మరింతగా పెంచి పోషించే దాని చర్యలకూ మధ్యగల తేడా ఫాసిజం యొక్క వర్గ స్వభావాన్ని నగ్నంగా బహిర్గతం చేయుటవల్ల దాని ప్రజాపునాది సంకుచితమైన కదలి పోవటమే.

అంతేగాక, ఫాసిజం యొక్క విజయం ప్రజానీకంలో తీవ్రమైన ద్వేషాన్ని, కోపాన్ని పెంచుతుంది. ప్రజలు విప్లవీకరించబడి ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్య సంఘటనకు శక్తివంతమైన ప్రోత్సాహకారిగా అది దోహదం చేస్తుంది.

ఆర్థిక జాతీయవాద (Autarchy) విధానాన్ని అనుసరించటం

ద్వారా, యుద్ధ తయారీ కోసం జాతీయాదాయంలో ఎక్కువ భాగం గుంజుకోవడం ద్వారా ఫాసిజం మొత్తం దేశంలోని ఆర్థిక పరిస్థితిని క్షీణింపజేస్తోంది. పెట్టుబడిదారీ రాజ్యాల మధ్య ఆర్థిక యుద్ధాన్ని (Economic war) తీవ్రతరం చేస్తుంది. అది బూర్జువా వర్గంలో తలెత్తే ఘర్షణలకు చాలా పదునైన, కొన్ని సందర్భాలలో రక్తపాతంతో కూడుకొన్న ఘర్షణలకు దారితీసే స్వభావాన్ని సంతరింపజేస్తుంది. కనుక అది ప్రజల దృష్టిలో ఫాసిస్టు ప్రభుత్వాధికార స్థిరత్వాన్ని గురించిన అంచనాను తగ్గించి వేస్తుంది. జర్మనీలో గత సంవత్సరం జూన్ 30వ తేదిన జరిగినట్లుగా ఆ ప్రభుత్వమే తన అనుచరులను హత్య చేస్తుంది. ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫాసిస్టు బూర్జువా వర్గంలోని మరొక సెక్షను సాయుధ పోరాటం సాగిస్తున్నప్పుడు (ఆస్ట్రియాలోని జాతీయ సోషలిస్టు పుచ్, పోలెండ్, బల్గేరియా, ఫిన్‌లాండ్ తదితర దేశాలలోని ఫాసిస్టు ప్రభుత్వాలకై వేర్వేరు ఫాసిస్టు గ్రూపులు జరిపిన హింసాత్మక దాడులు)–ఇలాంటి స్వభావం కలిగిన ప్రభుత్వం విశాల పెటీబూర్జువా ప్రజానీకం దృష్టిలో తన అధికారాన్ని ఎక్కువ కాలం నిలబెట్టుకొనగలదనే నమ్మకం కలిగించజాలదు.

కార్మికవర్గం బూర్జువా శిబిరంలోని శత్రువైరుధ్యాలను, ఘర్షణలను తనకనుకూలంగా వినియోగించుకోగలగాలి. అయితే ఫాసిజం దానంతటదే నాశనమవుతుందనే భ్రమలను కలిగియుండరాదు. ఫాసిజం దానంతటదే పతనం కాదు. బూర్జువా శిబిరంలో తప్పనిసరిగా తలెత్తే ఘర్షణలను సరిగా వినియోగించుకోగల్గిన కార్మిక వర్గం యొక్క విప్లవకార్యాచరణ మాత్రమే ఫాసిస్టు నియంతృత్వాన్ని బలహీనపరచి కూలద్రోయగలదు.

బూర్జువా ప్రజాస్వామ్యం యొక్క అవశేషాలను నాశనం చేయడం ద్వారా, బహిరంగ హింసాకాండను ఒక ప్రభుత్వం రూపం స్థాయికి తీసుకుపోవటం ద్వారా ఫాసిజం శ్రమజీవులలో ప్రజాస్వామ్య భ్రమలు చట్టబద్ధాధికారం అంటే విలువ లేకుండా చేస్తుంది. ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మికులు ఆయుధాలు పట్టుకున్న దేశాలలో ముఖ్యంగా జరిగింది. ఉదా– స్పెయిన్, ఆస్ట్రియా, ఆస్ట్రియాలో షుట్జ్‌బండ్, కమ్యూనిస్టుల వీరోచిత పోరాటాలు ఓడిపోయినప్పటికీ, ప్రారంభం నుండి ఫాసిస్టు నియంతృత్వపు స్థిరత్వాన్ని కదిలించి వేశాయి. స్పెయిన్‌లో శ్రమజీవుల పైన బూర్జువా వర్గం తన ఫాసిస్టు కబంధహస్తాన్ని చాచటంతో విజయవంతం కాలేక పోయింది. ఆస్ట్రియా, స్పెయిన్‌లలో జరిగిన సాయుధ పోరాటాలు, అత్యధిక కార్మికవర్గ ప్రజలలో విప్లవ వర్గ పోరాటం యొక్క ఆవశ్యకతను మరింతగా గుర్తించేటట్లు చేయగలిగాయి.

కారల్ కాట్స్కీలాంటి రెండవ ఇంటర్నేషనల్ యొక్క కాలం చెల్లిన సిద్ధాంత కర్తలు, బూర్జువా వర్గ తొత్తులు, పచ్చిదగుల్బాజీలు (Monstrous philistines) మాత్రమే ఆస్ట్రియాలోను, స్పెయిన్‌లోను కార్మికులు ఆయుధాలు చేపట్టి వుండవలసింది కాదని కార్మికులను నిందించటానికి పూనుకోగలరు. ఆస్ట్రియా, స్పెయిన్‌లలోని కార్మికవర్గం విద్రోహి కాట్స్కీ సలహాలను పాటించి వున్నట్లయితే ఈనాడు ఆ దేశాలలోని కార్మికోద్యమం పరిస్థితి ఏ విధంగా వుండి వుండేది. కార్మికవర్గ శ్రేణుల్లో నిరాశ, నిస్పృహలు అలుముకొని వుండి వుండేవి.

లెనిన్ ఈ విధంగా చెప్పాడు – "....అంతర్యుద్ధం పాఠశాల వంటిది. అది ప్రజలపై తన ప్రభావం కలుగజేయకుండా వదలదు. అది ఒక కఠినమైన పాఠశాల. దాని సంపూర్ణ పాఠ్యాంశాలలో విప్లవ ప్రతిఘాతుక విజయాలు, రెచ్చిపోయిన అభివృద్ధి నిరోధకుల రాజకీయ వ్యభిచారాలు, తిరుగుబాటుదారులపై పాత ప్రభుత్వాలు విధించి అమలు జరిపిన అనాగరిక క్రూరశిక్షలు మొదలైనవి తప్పనిసరిగా చేరి వుంటాయి, కాని శుద్ధ పాండిత్య ప్రకర్షకులు (Down right pedants), మానసికంగా వృద్ధులైన పీనుగులు (Smentally decreplt mummies) మాత్రమే ఈ బాధాకరమైన పాఠశాలలో దేశాలు (Nations) చేరటాన్ని గురించి వాపోతారు. ఈ పాఠశాల పీడిత వర్గాలకు అంతర్యుద్ధం ఎలా కొనసాగించాలో బోధిస్తుంది. విప్లవ విజయాన్ని ఎలా సాధించాలో నేర్పుతుంది. తరతరాలుగా అణగద్రొక్కబడిన, మందకొడిగా వున్న అమాయకులైన బానిసలుగా బ్రతుకుతున్న ప్రజా హృదయాలలో గూడు కట్టుకొని వున్న ద్వేషం మొత్తాన్ని ఈనాడు సమాజంలో బానిసలుగా బ్రతుకుతన్నా వారి హృదయాలలో ప్రోదిచేసి, వారి హృదయాలలో వారనుభవిస్తున్న అవమానకరమైన బానిసత్వాన్ని గురించి చైతన్యపరచి, వారిని గొప్ప చారిత్రాత్మక కర్తవ్య నిర్వహణకు పూనుకునేలా ఈ పాఠశాల చేస్తుంది."

(లెనిన్ "ప్రపంచ రాజకీయాలలో వేడెక్కుతున్న విషయాలు". సెలెక్టెడ్ వర్క్స్ 4వ వాల్యూం, పేజీ 298, లారెన్స్ అండ్ విషార్ట్, లండన్)

జర్మనీలో ఫాసిస్టు విజయం క్రొత్తగా ఫాసిస్టు దాడులకు ఊపునిచ్చిందని మనందరికి తెలుసు. ఆస్ట్రియాలో డాల్‌ఫుస్‌ను రెచ్చగొట్టడానికి దారితీసింది. స్పెయిన్‌లో ప్రజల యొక్క విప్లవ విజయాలపై విప్లవ ప్రతీఘాతకులు క్రొత్తగా దాడులు చేయుటకు తోడ్పడింది. పోలెండ్‌లో రాజ్యాంగం ఫాసిస్టు సంస్కరణలకు గురి చేయబడింది. ఫ్రాన్స్‌లో, 1934 ఫిబ్రవరి లో ఫాసిస్టు సాయుధ దళాలు తిరుగుబాటు చేయడానికి ప్రయత్నించాయి. కాని ఈ విజయం, ఫాసిస్టు నియంతృత్వపు వెర్రి వీరావేశం (Frenzy) అంతర్జాతీయ స్థాయిలో ఫాసిస్టు వ్యతిరేక కార్మికవర్గ ఐక్యసంఘటన యొక్క ప్రతిఘటనా ఉద్యమం యొక్క ఆవశ్యకతను స్పష్టం చేసింది. కార్మికవర్గం పై ఫాసిజం తలపెట్టిన సార్వత్రిక దాడికి సూచనగా నిలిచిన రీచ్‌స్టాగ్ దగ్ధం, కార్మిక సంఘాలను, ఇతర కార్మిక వర్గ సంస్థలను స్వాధీన పరచుకొని కొల్లగొట్టడం, ఫాసిస్టు బ్యారెక్స్, ఇతర కార్మిక వర్గ సంస్థలను స్వాధీన పరచుకొని కొల్లగొట్టడం, నిర్బంధ శిబిరాల నుండి చిత్రహింసలకు గురి చేయబడుతున్న ఫాసిస్టు వ్యతిరేక శక్తుల బాధామయమైన మూల్గులు, ఇవన్నీ సోషల్ డెమోక్రాటిక్ నాయకులు అనుసరించిన అభివృద్ధి నిరోధక, విచ్ఛిన్నకర పాత్ర యొక్క ఫలితమేనని, ముంచుకొస్తున్న ఫాసిస్టు ప్రమాదానికి వ్యతిరేకంగా సంయుక్త పోరాటానికి కలిసి రావలసిందిగా కమ్యూనిస్టులు చేసిన

ప్రతిపాదనలను జర్మన్ సోషల్ డెమొక్రాటిక్ నాయకులు నిరాకరించిన ఫలితంగా ఏర్పడ్డ పరిణామాలేనని ప్రజలకు స్పష్టం చేస్తున్నవి. ఈ పరిణామాలన్నీ ఫాసిజాన్ని ఓడించడానికి కార్మికవర్గ శక్తులన్నీ ఐక్యం కావలసిన ఆవశ్యకతను ప్రజలు గుర్తించేలా చేస్తున్నవి.

హిట్లర్ విజయం కూడా ఫ్రాన్స్‌లో ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్యసంఘటన ఏర్పడటానికి నిర్ణయాత్మకమైన ప్రోత్సాహకారిగా (Stimulus) పనిచేసింది. హిట్లర్ విజయం ఫ్రాన్స్ దేశానికి చెందిన కార్మికులలో జర్మన్ కార్మికులకు పట్టిన గతి తమకు కూడా పడుతుందనే భయాన్ని కలిడించడమేగాక, తమ జర్మన్ వర్గ సోదరులను చిత్రహింసల పాల్జేస్తున్న వారి పట్ల ద్వేషాన్ని రగుల్చడమేగాక, జర్మన్ కార్మిక వర్గానికి పట్టిన గతి తమ దేశాలలో ఎట్టి పరిస్థితులలోను సంభవించకుండా చూడాలనే పట్టుదలను వారిలో దృఢపరచింది.

అన్ని పెట్టుబడిదారీ దేశాలలో ఐక్యసంఘటనలు కట్టాలనే శక్తివంతమైన ఆకాంక్ష, అపజయం అందించిన గుణపాఠాలు వమ్ముకాలేదని సూచిస్తుంది. కార్మిక వర్గం ఒక నూతన పద్ధతిలో పని చేయడం మొదలైంది. ఐక్యసంఘటనా నిర్మాణ కృషిలో కమ్యూనిస్టు పార్టీ చూపిన చొరవ, ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో విప్లవ కార్మికులు ప్రదర్శించిన మహోన్నతమైన ఆత్మార్పణ (Self Sacrifice) కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ యొక్క గౌరవ ప్రతిష్టలను ఇంతకుముందు కనీవినీ ఎరుగనంతటి స్థాయికి పెంచాయి. అదే సమయంలో, రెండవ ఇంటర్నేషనల్‌లో తీవ్రమైన సంక్షోభం అభివృద్ధి చెందుతుంది. అది స్పష్టమైన వైఖరిలో వ్యక్తమై, జర్మన్ సోషల్ డెమొక్రసీ దివాళాకోరు విధానం తర్వాత మరింత తీవ్రరూపం దాల్చింది.

ఫాసిస్టు జర్మనీ అనుసరించుతున్న భయంకర అనాగరిక చర్యలు అంతిమ పరిశీలనలో బూర్జువా వర్గంతో సోషల్ డెమొక్రాట్లు అనుసరించిన దగ్గర సంకర విధానం ఫలితమేనన్న వాస్తవాన్ని సోషల్ డెమొక్రాటిక్ కార్మికులు మరింత స్పష్టంగా గుర్తించగలుగుతున్నారు. ఈ ప్రజలు జర్మన్ సోషల్ డెమొక్రాటిక్ నాయకులు కార్మికులను ఏ మార్గాన నడిపించారో ఆ మార్గాన తిరిగి ప్రయాణించకూడదని మరింత స్పష్టంగా గ్రహించగలుగుతున్నారు. రెండవ ఇంటర్నేషనల్ శిబిరంలో ఈనాడున్నంతగా సిద్ధాంత విభేదాలు ఏనాడు లేవు. సోషల్ డెమొక్రాటిక్ పార్టీలన్నింటిలో వేరుచేసే (Differentiation) విధానం చోటు చేసుకుంటుంది. అభివృద్ధి నిరోధకులకు ప్రక్కప్రక్కనే వారి శ్రేణులలో కూడా రెండు ప్రధాన శిబిరాలు ఏర్పడుతున్నాయి. కమ్యూనిస్టులతో ఐక్యసంఘటనను తీవ్రంగా నిరసిస్తూ, అన్ని విధాలా సోషల్ డెమొక్రాట్ల, బూర్జువా వర్గాల కూటమిని కాపాడుకోవటానికి తాపత్రయపడుతున్న అభివృద్ధి నిరోధక శిబిరంలో కొంతమంది, వేరొకవైపు బూర్జువా వర్గం పట్ల అనుసరించే వర్గ సంకర విధానాల పట్ల అనుమానాలను వ్యక్తం చేస్తూ, కమ్యూనిస్టులతో ఐక్యసంఘటన కట్టుటకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ, రానురాను విప్లవ వర్గపోరాట దృక్పథాన్ని అనుసరించుటకు సిద్ధమగుచున్న విప్లవశక్తుల శిబిరం, ఇలా రెండు వర్గాలుగా వారి శ్రేణులలో పరిస్థితి రూపం తీసుకొనుచున్నది.

ఆ విధంగా పెట్టుబడిదారీ విధానం పతనోన్ముఖమవుతున్న ఫలితంగా తలెత్తిన ఫాసిజం రాబోవు కాలంలో మరింతగా విచ్ఛిన్నమగుటకు కారణమవుతుంది. ఈ విధంగా మార్క్సిజాన్ని, కార్మికవర్గ విప్లవోద్యమాన్ని పూడ్చి పెట్టటానికి బయలుదేరిన ఫాసిజం జీవితం యొక్క గతితార్కిక సూత్రాల ఫలితంగా, వర్గపోరాటం ఫలితంగా, దానంతటదే తన గోరీని నిర్మించటానికి తోడ్పడే, **పెట్టుబడిదారీ విధానాన్ని గొయ్యి త్రవ్వి పూడ్చి పెట్టే శక్తుల అభివృద్ధి** క్రమాన్ని మరింత వేగిర పర్చటానికి పూనుకొనుచున్నది. (హర్షధ్వానాలు).

**ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యసంఘటన**

పెట్టుబడిదారీ దేశాలలోని అక్షలాది కార్మికులు, శ్రమజీవులు ఈ విధంగా ప్రశ్నిస్తున్నారు. ఫాసిజం అధికారంలోకి రాకుండా ఎలా నిరోధించాలి? విజయం పొందిన ఫాసిజాన్ని కూలద్రోయడమెలా? దీనికి కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఇలా సమాధానం ఇస్తోంది. మొట్టమొదటగా చేయవలసింది, ప్రారంభించవలసింది ఐక్యసంఘటనను ఏర్పరచడం, ప్రతి ఫ్యాక్టరీలో, ప్రతి జిల్లాలో, ప్రతి ప్రాంతంలో, ప్రతి దేశంలో, ప్రపంచవ్యాపితంగా కార్మికుల కార్యాచరణలో ఐక్యతను స్థాపించడం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్మికవర్గ కార్యాచరణలో ఐక్యత ఫాసిజానికి వ్యతిరేకంగా జయప్రదమైన రక్షణ స్థితికి కాకుండా జయప్రదమైన ఎదురు దాడికి కూడా కార్మికవర్గం చేతిలో శక్తివంతమైన ఆయుధమవుతుంది.

**ఐక్యసంఘటన యొక్క ప్రాముఖ్యత**

రెండు ఇంటర్నేషనల్స్ అయిన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, రెండవ ఇంటర్నేషనల్‌కు చెందిన పార్టీలు, సంస్థలకు చెందిన వారి సంయుక్త కార్యాచరణ ప్రజలు ఫాసిస్టు దాడిని త్రిప్పికొట్టడానికి తోడ్పడుతుందని, కార్మికవర్గ రాజకీయ ప్రాముఖ్యతను పెంచుతుందని స్పష్టమగుటలేదా?

ఫాసిజానికి వ్యతిరేకంగా రెండు ఇంటర్నేషనల్స్‌కు చెందిన పార్టీల సంయుక్త కార్యాచరణ. ప్రస్తుతం వాటి అనుచరులైన కమ్యూనిస్టులు, సోషల్ డెమొక్రాట్లను ప్రభావితం చేయటం వరకే పరిమితం కాకుండా, అది కాథలిక్కు, అరాచక, నిర్మాణయుతంగాని కార్మికుల పైన, చివరకు ఫాసిస్టు వాగాడంబరత్వానికి తాత్కాలికంగా ప్రభావితులైన వారి శ్రేణులపై కూడా శక్తివంతమైన ప్రభావాన్ని కలుగజేస్తుంది.

అంతేగాక శక్తివంతమైన కార్మికవర్గ ఐక్యసంఘటన శ్రమజీవులలోని ఇతర శ్రేణులందరిపైనా, రైతాంగంపైనా, పట్టణ పెటీబూర్జువా వర్గాలపైన, మేధావుల పైన బ్రహ్మాండమైన ప్రభావాన్ని కలుగజేస్తుంది. ఊగిసలాడే గ్రూపులకు కార్మిక వర్గ బలంపై విశ్వాసం కలిగించి ఐక్యసంఘటన వారికి ఉత్తేజాన్నిస్తుంది.

ఇదే అంతేకాదు. సామ్రాజ్యవాద దేశాలలోని కార్మికవర్గానికి తమ స్వంత దేశాలలోని శ్రమజీవులలోనే కాకుండా వలస, అర్థవలస దేశాలలోని పీడిత జాతులలో కూడా మిత్రులున్నారు. జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ, కార్మికవర్గం ఏ మేరకు చీలిపోయివుందో, దానిలో ఒక భాగం బూర్జువావర్గంతో కుమ్ముక్కు విధానాన్ని ప్రత్యేకంగా

*తరువాయి 25వ పేజీలో...*

## ఆర్థిక రుగ్మతల సుడిగుండంలో భారత్–హిందూత్వ ఫాసిజం!

వర్గ సమాజం ఏర్పడిననాటి నుండి దోపిడీ వ్యవస్థను కాపాడుకునేందుకు, నిలబెట్టుకునేందుకు ఆస్తి, ఆధికారం చేజిక్కించుకున్న ఆధిపత్యవర్గం దోపిడీకి గురయే మెజారిటీ పీడిత ప్రజలపై నిర్బంధం ప్రయోగించి అణచివేతకు పూనుకుంటూనే వుంది. సమాజపు వివిధ దశల్లో పేరు ఏదైనా అణచివేత విధానం పాలనకు ఆలంబనగా వుంటూనే వుంది. బానిస వ్యవస్థలో బానిసత్వం (శ్రమ జీవులకు ఎలాంటి కనీస హక్కులు లేనిస్థితి), ఫ్యూడలిజంలో నిరంకుశత్వం, పెట్టుబడిదారీ వ్యవస్థలో నియంతృత్వం, సామ్రాజ్యవాదం, వలసపాలన రంగం మీదికి వచ్చిన తర్వాత వాటి పరాకాష్టంగా ఫాసిజం ముందుకు వచ్చింది. నాటి హిట్లరు ఫాసిజం నుండి నేటి బిజెపి, మోడీ మార్క్ హిందూత్వ ఫాసిజం వరకు ప్రజలు అనుభవిస్తూనే వున్నారు.

దోపిడీ, అణచివేత వున్నచోట ప్రతిఘటన ఉండటం కూడా సహజం. మానవాళి మనుగడకు ఆర్థిక వ్యవస్థ మూలం అందుకే దీని చుట్టూ నిర్బంధం ప్రతిఘటన అల్లుకొని వుంటాయి. అయితే పాలకులు కేవలం నిర్బంధం ద్వారా మాత్రమే ప్రతిఘటన అణచివేయలేమని భావించి వర్గసమాజం మలుచుకునేందుకు ఆస్తిక భావాలను, జన్మ–పునర్జన్మ, కర్మ సిద్ధాంతాన్ని మతం, కులం, తదితర వాటిని నిర్బంధ యంత్రాంగం, న్యాయ, పాలనా యంత్రాంగాలతో పాటు అమలులోనికి తెచ్చారు. సమాజానికి ప్రాణాధారమైన ఆర్థికవ్యవస్థ చుట్టూ యివన్నీ ఉపరితలంగా ఆవరించి వుంటాయి. ప్రభావితం చేస్తూ వుంటాయి. కాలక్రమంలో పాలకులు నిర్బంధంతోపాటు కొన్ని తాత్కాలిక సౌకర్యాలు, సంస్కరణలు కూడా ప్రవేశ పెడతారు. పీడితులను మోసగించడమే దీని లక్ష్యం. నిర్బంధం–సంస్కరణల్లో ఏది అవసరమైనపుడు దాన్ని ఉపయెగిస్తారు. ఒక్కో దఫా రెండూ కూడా ఉపయోగిస్తారు ఏది చేసినా దోపిడీ వ్యవస్థను, తమ అధికారాన్ని కాపాడుకోవడం కోసమే జర్మన్ పెట్టుబడిదారీ వ్యవస్థలో వచ్చిన ఫాసిజమైనా, అర్ధవలస–అర్థభూస్వామ్య దేశమైన నేటి భారతదేశంలో ముందుకు వచ్చిన హిందూత్వ ఫాసిజమైనా లక్ష్యం ఒకటే. దానికోసం వాడుకున్న సాధనాలు జర్మనీలో జాతీయత పేరుతోగావచ్చు, మన దేశంలో హిందూ మతోన్మాదం హిందూజాతి, హిందూ రాష్ట్రం అనే నినాదాల ద్వారా గావచ్చు, పునాది ఆర్థిక వ్యవస్థే. ఆనాటి పరిస్థితికి– ఈనాటి పరిస్థితికి తేడా వుండొచ్చు. కాని మౌలిక సూత్రం ఒకటే. ఫాసిజం ఆర్థికరంగం కాపాడుకునేందుకు రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలన్నింటిని వివిధ రూపాల్లో వాడుకుంటుంది. ఆరకంగా నేడు బ్రాహ్మణీయ భావజాలంతో పుచ్చిపోయిన మోడీ నాయకత్వంలోని బిజెపి–ఆర్ఎస్ఎస్, సంఘపరివార్‌ల ద్వారా దీని వ్యాప్తికి నడుంకట్టింది. అందువల్ల ఫాసిజం ఏరూపంలో వున్నా ఆర్థికవ్యవస్థతో దాని సంబంధం ఏమిటనేది పరిశీలించే ముందు యూరోపియన్ ముఖ్యంగా జర్మనీ ఫాసిజం అనుభవమేమిటో చూద్దాం.

**యూరోపియన్ అనుభవం– మహూపాధ్యాయుల బోధనలు:**

ఫాసిజం అంటే ఏమిటి అనేదానికి ప్రఖ్యాత కమ్యూనిస్టు నాయకులు కా॥ డిమిట్రోవ్ ఇలా అన్నారు: ఫైనాన్షియల్ (గుత్త) పెట్టుబడిదారీ వర్గంలో అత్యంత దుర్మార్గమైన స్వభావం కలిగిన తరగతులకు ప్రాతినిధ్యం వహించే సిద్ధాంతమే ఫాసిజం... కార్మికవర్గాన్ని, రైతువర్గాన్ని, విప్లవ మేధావులను దౌర్జన్యంగా అణచివేసేందుకు ఫైనాన్షియల్ పెట్టుబడి అవలంభించే టెర్రరిస్టు నిర్మాణ పద్ధతే ఫాసిజం"

పెట్టుబడిదారీ సమాజంలో ఆర్థిక సంక్షోభాలు అనివార్యం. ఆ సమయంలో పారిశ్రామిక ఉత్పత్తి పడిపోతుంది, నిరుద్యోగం

*తరువాయి...26వ పేజీలో*

---

*24వ పేజీ తరువాయి...*

వలస, అర్ధవలస దేశాలలో పీడనను ఏ మేరకు సమర్థిస్తోందో ఆ మేరకు కార్మిక వర్గాన్ని వలస, అర్ధవలస దేశాల పీడిత ప్రజలకు దూరం చేస్తుంది. ప్రపంచ సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనను బలహీన పరుస్తుంది. సామ్రాజ్యవాద దేశాలలోని కార్మికవర్గం వలసదేశాలు ప్రజల విముక్తి పోరాటాన్ని బలపరిచే దిశగా ఐక్యకార్యాచరణ పంథాన వేసే ప్రతి అడుగూ, వలస–అర్ధవలస దేశాలు, ప్రపంచ కార్మిక వర్గానికి అత్యంత ముఖ్యమైన రిజర్వుగా పరివర్తనకు గుర్తింపుగా వుంటుంది.

అంతిమంగా, అంతర్జాతీయంగా కార్మికవర్గ ఐక్యకార్యాచరణ నిలకడగా **పెరుగుచున్న కార్మికవర్గ రాజ్యం, సోషలిస్టు భూమి అయిన సోవియట్ యూనియన్ బలంపై** ఆధారపడి వుంటుందని మనం పరిగణనలో వుంచుకుంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్మికవర్గ ఐక్యకార్యాచరణ ఆవిష్కరించగలిగిన విశాల లక్ష్యాలను మనం చూడగలుగుతాం. **పెట్టుబడిదారీ విధానాన్ని కూలద్రోసి కార్మికవర్గ విప్లవం విజయం కావటానికి జరిగే పోరాటంలో మెజారిటీ కార్మికవర్గం ఐక్యం కావటానికి** ముందే తమ పార్టీ, సంస్థల అనుబంధంతో నిమిత్తం లేకుండా కార్మికవర్గంలోని వివిధ విభాగాల మధ్య ఐక్యకార్యాచరణ నెలకొల్పుట అవసరం.

వివిధ దేశాలలోనూ, ప్రపంచ మంతటా కార్మికవర్గంచే ఐక్యకార్యాచరణ స్థాపించడం సాధ్యమేనా? అవును. సాధ్యమే. ప్రస్తుత సమయంలో అది సాధ్యమే. ఈ ఐక్యకార్యాచరణ ఫాసిజానికి వ్యతిరేకంగా, **పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా, యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా, వర్గ శత్రువుకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడాలన్న ఒకే ఒక్క ప్రాథమిక, కార్మికులందరికి ఆమోదయోగ్యమైన షరతు తప్ప మరే షరతు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఐక్యకార్యాచరణకు విధించదు.** ఇదే మనం విధించే **షరతు.** ★

*25వ పేజీ తరువాయి...*

పెరుగుతుంది. పెట్టుబడిదారీ విధానంలో వైరుధ్యాలు తీవ్రమవుతాయి. 1929 సోవియట్ రష్యాలో జరిగిన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఆనాడు పెట్టుబడిదారీ ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం పెరుగుతున్న పోరాటాలు, సోవియట్ రష్యా సాధిస్తున్న అభివృద్ధిని చూసి సామ్రాజ్యవాదుల మధ్య యుద్ధ ప్రమాదం రష్యాకు వ్యతిరేకంగా మారే ఆవకాశం గురించి హెచ్చరించింది. యుద్ద ప్రమాదాన్ని నివారించేందుకు వర్గ పోరాటాలను తీవ్రం చేయవలసిందిగా స్టాలిన్ నాయకత్వంలోని ఆ సంస్థ పిలుపిచ్చింది. చారిత్రాత్మక "వర్గానికి వ్యతిరేకంగా వర్గం" (class against class) అనే నినాదాన్ని యిచ్చింది.

**ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేందుకు అనుసరించిన భిన్న పద్ధతులు:**

1929–33 మధ్య కాలంలో అమెరికాలోని ఆర్థిక సంక్షోభం నుండి బయట పడేందుకు రెండు రకాల పద్దతుల్లో– కార్మికోద్యమాన్ని హింసాకాండలో అణచివేయాలనేది గుత్త పెట్టుబడిదారుల ధోరణి. అయితే అమెరికన్ ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ దీన్ని వ్యతిరేకించాడు. కమూనిస్టులు దీన్ని బలపర్చారు.

కాని 1929–33 మధ్య జర్మనీలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నుండి బయట పడేందుకు అమెరికాకు భిన్నమైన వైఖరి, ఫాసిస్టు విధానాన్ని అనుసరించింది. మొదటి ప్రపంచ యుద్ధానంతర రాజకీయార్థిక పరిస్థితులు, తీవ్రమైన వర్గ సంఘర్షణ, వివిధ వర్గాల బలాబలాలు హిట్లర్ ఫాసిస్టు ప్రభుత్వ స్థాపనకు దారితీశాయి.

అయితే ఆర్థిక సంక్షోభం కాలాల్లో కూడా కేవలం సైన్యం, నిర్బంధం ద్వారా మాత్రమే రాజ్యాధికారం చేతికి చిక్కించుకోలేమనుకునే ఫాసిస్టుశక్తులు ప్రజాకర్షక నినాదాలు (ఆర్థిక) ప్రగతిశీల నినాదాలు యిస్తాయి. ఉదా: జర్మనీలో హిట్లరు ఫాసిజం రష్యాలో సోషలిస్టు వ్యవస్థను ఉపయోగించుకుని 'జాతీయ సోషలిస్టు పార్టీ అనే దాన్ని స్థాపించాడు. దయ్యాలు వేదాలు వల్లించినట్టు' ప్రజలను మోసగించేందుకు బూటకపు సోషలిస్టు నినాదాలు యిచ్చారు. ఆనాడు ఫాసిస్టు హిట్లరు స్థాపించిన జాతీయ సోషలిస్టు పార్టీ కార్యక్రమాలలో అంశాలు చూడండి:

**–అన్యాయార్జిత ఆదాయాలన్నీ ప్రభుత్వపరం కావాలి**

**–వడ్డీ వ్యాపారం నిషేధించాలి –యుద్ధ లాభాలను (మొదటి ప్రపంచ యుద్ధం) ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**–గుత్త సంస్థలను జాతీయం చేయాలి**

**–భారీ పరిశ్రమల లాభాల్లో కార్మికులకు వాటా యివ్వాలి**

**–నష్ట పరిహారం లేకుండా భూమిని జాతీయం చేసి సమిష్టిగా సాగుచేయాలి**

ఈ నినాదాలు మోసపూరితమైనవి. అసలు విషయం అంతర్గతంగా వుంటుంది. వీటిని దృష్టిలో వుంచుకొని ఇద్దరు విద్యార్థులు గోబెల్స్ వద్దకు వెళ్ళి వడ్డీ బానిసత్వం రద్దుకావడం అంటే ఏమిటి? అని అడిగారట దానికి అతడు రహస్యం తెలుసుకోవాలని ప్రయత్నించేవాళ్ళ పుర్రెలు బ్రద్దలవుతాయని దాని అర్థం అన్నాడట అదీ సంగతి....

మన దేశంలో బిజెపి, ఆర్.ఎస్.ఎస్, సంఘ్ పరివార్ శక్తులు కూడా మోడీగారి 'అభివృద్ధి' భాగోతం అసలు రహస్యం ఏమిటనేది ప్రజలకు చెబుతున్నందుకే దబోల్కర్, కల్బుర్గీ, పన్సారే గౌరీలంకేష్ వంటి వారిని చంపేశారు.

ప్రజలు అమాయకంగా నమ్మటంవల్ల అంతకు ముందరి వివిధ రంగుల ఏలికల దశాబ్దాల ఏలుబడి సొంపుతో విసిగిపోయి మోడీలాంటి వాళ్ళను గెలిపిస్తారు కూడా. అది ప్రజల అమాయకత్వం తప్ప వీరి గొప్పకాదు.

యూరోపియన్ ఖండంలో ఇటలీ, జర్మనీలను ఫాసిజానికి ప్రతీకలుగా భావిస్తారు. వీటిలో మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఇటలీ కార్మికవర్గంలో పెల్లుబుకిన విప్లవోత్తేజాన్ని ఉపయోగించి విప్లవ పోరాటం నిర్వహించకుండా మితవాద నాయకత్వం దానిని ధ్వంసం చేసింది. దీని మూలంగా కార్మికుల ఎలాంటి ప్రతిఘటన లేకుండా ఫాసిస్టు ముస్సోలినీ ప్రభుత్వాధికారాన్ని చేజిక్కించుకున్నాడు.

హిట్లరు అధికారానికి వచ్చే సమయంలోను, ఆ తర్వాతా కార్మికోద్యమంపై దారుణమైన హత్యాకాండకు పూనుకున్నాడు. ఆ సమయంలో కూడా ఎలాంటి ప్రతిఘటనను ఆర్గనైజ్ చేయటానికి నిరాకరించింది. మెజారిటీ కార్మికవర్గానికి నాయకత్వం వహించిన ఈ రివిజనిస్టులు (సోషల్ డెమోక్రాట్లు) అనుసరించిన విధానమే హిట్లరు ఫాసిజం అధికారానికి రావటానికి, అది స్థిరపడటానికి తోడ్పడింది.

ఫాసిజం విజయానికి కారణాలను గురించి కా॥ డిమిట్రావ్ ఇలా అన్నారు: వివిధ దేశాల్లో సోషల్ డెమోక్రటిక్ పార్టీ విద్రోహంవల్ల కార్మికవర్గం చీలిపోయింది. దాన్ని సంఘటితపర్చి, ఐక్యంచేసి కార్యరంగంలో దింవగల బలమైన కమ్యూనిస్టు పార్టీలు లేకపోవటంవల్ల కూడా ఫాసిజం విజయానికి తోడ్పడింది.

ఫాసిజాన్ని ఎలా ఓడించగలమనేది చెబుతూ–"పెట్టుబడిదారీ సమాజంలోని వైరుధ్యాలను, ఘర్షణలను కార్మికులు తప్పకుండా ఉపయోగించుకోవలిసింది., కాని ఫాసిజం దానంతదే అంతమవుతుందని భ్రమలుండకూడదు. ప్రజల విప్లవ పోరాటం మాత్రమే ఫాసిజాన్ని నిర్మూలించగల్గుతుంది" అన్నారు డిమిట్రావ్ హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటంలో మనం ఈ విషయాలను దృష్టిలో వుంచుకోవాలి.

ఒకనాడు కేవలం రెండు పార్లమెంటు సీట్లు కలిగిన బిజెపి కూటమి 200 సీట్లకు ఎగబాకింది. ఎలా? ఫ్యూడల్ ఛాందసవాదం హిందూత్వ భావజాలం కలిగిన బిజెపి దాని అనుబంధ సంస్థలైన ఆర్.ఎస్.ఎస్, సంఘపరివార్ వగైరాలు హిందూత్వం గురించి తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలలో ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టింది. ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ మతాలను విదేశీ మతాలుగా ప్రచారం చేస్తూ హిందూ మెజారిటీ పేరుతో ఒకే దేశం,

ఒకే మతం నినాదంతో అఖండ భారత్ నినాదం యిచ్చింది. ఆ మతాల పట్ల విద్వేషపూరిత వైఖరితో చారిత్రక బాబ్రీ మసీదును కూలగొట్టింది. అక్కడ రామాలయ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నది. ఉన్మాద పూరితంగా వ్యవహరిస్తున్నది. ప్రజల్లో సెంటిమెంట్ రెచ్చగొట్టటం ద్వారా ఉత్తరాది రాష్ట్రాలలో పునాది సంపాదించగల్గింది. గుజరాత్‌లో అధికారానికి వచ్చింది. గుజరాత్ అభివృద్ధి నమూనా పేరుతో ప్రచారం చేసుకుని, మోడీని ముందుంచుతూ మిగతా రాష్ట్రాల్లో బలం పెంచుకుంటున్నది.

మరోవైపు సుదీర్ఘకాలం దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ సామ్రాజ్యవాదం, బహుళజాతి సంస్థల ప్రయోజనాలకోసం వాటి ఆదేశాల మేరకు బూటకపు అభివృద్ధి నినాదంతో దేశ సహజ వనరులను దోచిపెట్టే ప్రయత్నం చేస్తున్నది. దీనికి వ్యతిరేకంగా ప్రతిఘటించిన అణగారిన వర్గాలపై హత్యాకాండ అమలు జరిపింది. ఫలితంగా ప్రజలు 2014లో కాంగ్రెస్‌ను ఓడించి బిజెపికి పట్టం కట్టారు. అధికారానికి వచ్చిన బిజెపి ప్రభుత్వం బాధ్యతాయుతంగా పరిపాలించడం కాకుండా, కనీసం ఎన్నికల సమయంలో దానిష్టం వచ్చినట్లు యిచ్చిన హామీలు అమలుకు పూనుకోకుండా ప్రతిఘటించిన వారిని పొట్టన పెట్టుకున్నది. వీటన్నింటితోపాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. అధికారపార్టీకి వ్యతిరేకంగా ఆందోళనోద్యమాలకు ముందుకు వస్తున్నారు. అది అనుసరించిన విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యింది. రుగ్మతలు చుట్టుముట్టాయి. ఈ వైఫల్యాలను కప్పిపెట్టుకొని హిందూ మతోన్మాదాన్ని అవలంభిస్తోంది. విమర్శించిన వాళ్ళపై విరుచుకుపడి హత్యలుగావిస్తున్నది. హిందూత్వ ఫాసిజాన్ని అవలంభిస్తోంది. దీని వెనుకగల కారణం ఆర్థికరంగంలో దాని వైఫల్యాలే కీలకం. ఈ స్థితి నుండి బయటపడి తిరిగి అధికారానికి వచ్చేందుకు హిందూత్వ ఫాసిజాన్ని అమలు జరుపుతున్నది. కనుక దీని మూలాలను పరిశీలించి ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో అది అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసి వుంటుంది. వర్గపోరాటాలను తీవ్రతరం చేస్తూ ఈ ఫాసిస్టు వ్యతిరేకపోరాటాలను దానికి జోడించవలసి వుంది. కనుక మోడీ హయాంలో అభివృద్ధి గురించి చేసుకుంటున్న బూటకపు ప్రచారంలోని అవాస్తవాన్ని గ్రహించాలి.

**సీనియర్ ఫాసిస్ట్‌కు (హిట్లర్) జూనియర్ ఫాసిస్టు (మోడీ) కితాబు:**

గుజరాత్ రాష్ట్రంలోని 12వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకంలో వర్సెయిల్స్ సంధి గురించి విమర్శిస్తూ రాసింది.' ఫాసిస్టు ఇటలీ నియంత ముస్సోలినీ విజయాల గురించి పేర్కొన్నది. జర్మనీ నియంత, ఫాసిస్టు హిట్లరు గురించి యిలా కితాబులిస్తూ ఆ పాఠ్య గ్రంథంలో పేర్కొన్నది: నాజీ పార్టీ సహాయంతో హిట్లరు బలమైన జర్మన్ వ్యవస్థను నిర్మించాడు. యూదులను వ్యతిరేకిస్తూ జర్మన్ ప్రజలను బలపర్చాడు. అతడు అనుసరించిన నూతన ఆర్థిక విధానాలు మెచ్చుకోదగినవి! జర్మనీని సుసంపన్న దేశంగా తయారు చేశాడు. కఠినమైన చర్యల ద్వారా అనతికాలంలోనే జర్మన్ & ప్రజల జీవితాలను మార్చి వేశాడు. కష్టాలు కడగండ్ల నుండి జర్మనీని కాపాడాడు.' ("సెమినార్" జనవరి 2019 పేజీ 32,33) అని మోడీ కితాబు ఇచ్చాడు

**ఇచ్చిన హామీలు నీటి బుడగల్లా....**

మోడీ హయంలో నిజానికి ఉపాధిరహిత పెరుగుదల మాత్రమే జరిగింది. నిరుద్యోగం గురించి ప్రశ్నిస్తే, ముద్రా పథకం' ద్వారా చిన్న వ్యాపారులకు యిచ్చిన పెట్టుబడుల గురించి చెబుతున్నాడు. పకోడీలు నడుపుకునే వ్యక్తినే ఒక ఉద్యోగిగా పరిగణిస్తున్నాడు. ఈ పథకం ప్రారంభించిన మూడున్నరేళ్ళలో 35 మిలియన్ల ఉద్యోగాలు కల్పించానంటున్నాడు. అంటే ఎన్నికల ముందు తాను హామీ యిచ్చిన 10 మిలియన్ ఉద్యోగాల లిస్టు పూర్తి చేశానంటున్నాడు.

భారత ఆర్థికవ్యవస్థ నేడు ప్రేతకళ (చావుకళ) ఎనీమియా రక్తహీనతతో బాధపడుతున్నది. అంతేగాదు. దేశ ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన బ్యాంకింగ్ వ్యవస్థ మొండి బకాయిల వ్యాధి పట్టి పీడిస్తోంది. బ్యాంకింగ్ వ్యవస్థలో 70%గా వున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు చలామణిలో లేకుండా మొండి బకాయిలుగా పేరుకుపోయిన రుణాల భారం పెరిగిపోయింది. ఒక అధ్యయనం ప్రకారం 2016 నాటికి మొండి బకాయిలు (రుణం తీసుకొని చెల్లించనవి) 56% పెరిగాయి. అవి ఆ తర్వాత రెండు సం॥లకు అవి 135 శాతానికి పెరిగిపోయాయి.

బకాయిలు పేరుకుపోయిన కంపెనీలు ఇకపై రుణాలు తీసుకోవటం లేదు. బ్యాంకులు కూడా కొత్తగా అప్పులు యివ్వడంలేదు. దానితో పెట్టుబడుల వరద తగ్గింది. కొత్తగా ఫ్యాక్టరీల నిర్మాణం జరగలేదు. చాలా కొద్ది పరిశ్రమలు మాత్రమే నిర్మాణం జరిగింది,. నూతన ఫ్యాక్టరీలుగాని పరిశ్రమలు లేకుండా ఆర్థిక వ్యవస్థ పెరుగుదల వుండదు. ఈ బకాయిల భారం మూలంగా భారత ఆర్థివ్యవస్థ రక్తహీనతతో బాధపడుతోంది. స్తబ్ధతకు గురయ్యింది. స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) పెరుగుదల చాలా స్వల్పంగా వుంది. ఆర్థిక సంక్షోభాలు గతంలో వస్తూ–పోతూ వుండేవి. కాని గత కొంతకాలంగా పెరుగుతూనే వుంది If the arteries of finance are clogged పెరుగుదల గుండెపోటుకు (heart attack)దారితీస్తున్నది.

**మోడీ హయంలో నిరంకుశ చర్యలు:**

తాను ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రణాళికా సంఘంలో కొన్ని యింబ్బందులు అనుభవించానంటూ తాను ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత మొత్తంగా ప్రణాళికా సంఘాన్నే రద్దు చేశాడు. దాని స్థానంలో నీతి ఆయోగ్‌ను రంగమెక్కించాడు. అంశాల వారీగా–'20 అంశాల కార్యక్రమం పేరుతో ప్రకటించాడు. సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నించకుండా వాటికి బదులుగా ప్రతిదాన్నీ ప్రైవేటీకరించడం చేస్తున్నాడు. కార్మిక చట్టాలు మార్చేందుకు పూనుకుంటున్నాడు.

దానితో ఆయన ప్రకటించిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం

విఫలమయ్యింది.' నాణ్యతగల ఉద్యోగాలు తగిన స్థాయిలో కల్పనలో కూడా వైఫల్యం జరిగింది.

**అన్నింటా వైఫల్యాలే.........**

కొన్ని కార్యక్రమాలు సక్రంగా జరగలేదు. ఉదా: నైపుణ్యశిక్షణ కార్యక్రమం ప్రారంభమే కాలేదు. మేక్ ఇన్ ఇండియా పథకం ద్వారా స్థూల జాతీయోత్పత్తిలో (జిడిపి) మాన్యుఫ్యాక్చరింగ్ (మేక్ఇన్ ఇడియా) రంగం వాటా యితోదికంగా పెంచుతామంటూ భారీ లక్ష్యాలు ప్రకటించాడు. కాని ఈ రెండు పథకాలు విఫలమయ్యాయి. శిక్షణ పూర్తయ్యే నాటికి ఉద్యోగం సిద్ధంగా లేకుండా శిక్షణ యివ్వటం వ్యర్థం. బలమైన ద్రవ్యం (రూపాయి–ఇది మోడీ హయాంలో అనేక మార్లు విలువ తగ్గి బలహీనపడింది). లేకుండా మాన్యుఫ్యాక్చరింగ్ అభివృద్ధి సాధ్యంకాదు. ముద్ర పథకం అభివృద్ధి గురించిన స్పష్టమైన వివరాలు లేవు. 2022 నాటికి వ్యవసాయాదాయం రెట్టింపయ్యే విధంగా చర్యలు తీసుకుంటానన్నాడు. తీరా స్వామినాథన్ కమీషన్ చేసినా సిఫారసులనే అమలు చేయ నిరాకరిస్తున్నాడు. జి.డి.పి. 2014లో తన మానిఫేస్టోలో చేసిన వాగ్దానాల్ని అమలు చేయలేదు. ఇ.బి.సి.లకు 10శాతం రిజర్వేషన్లు చట్టం చేయించాడు. తీరా ఈ బడ్జెట్‌లో రిక్తహస్తం చూపించాడు. 2019–20 తాత్కాలిక బడ్జెట్‌లో ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి అరచేతిలో వైకుంఠం చూపిస్తానంటూ వాగ్దానాల వర్షం కురిపించాడు గంగానదిని ప్రకటించినట్లుగా ప్రక్షాళన చేసిందిలేదు. ఈ ఆర్థిక వైఫల్యాలన్నీ కప్పిపుచ్చుతూ సాంస్కృతిక రంగంలో మొత్తం తమ బ్రాహ్మణీయ, హిందూ మతోన్మాద భావాలకనుగుణంగా మార్పులు చేస్తున్నాడు.

**ఆర్.ఎస్.ఎస్. శక్తులతో నింపుతున్న సాంస్కృతిక రంగం:**

అసమ్మతి గళాలను అణచివేయడానికి ఆర్.ఎస్.ఎస్. సైన్యాలను ఉపయోగిస్తున్నారు. పౌర సంస్థలను రద్దుచేసి వాటి నిధులను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిపై విచారణ తంతు సాగిస్తున్నారు. సాధ్యమైన అన్ని రంగాలలోనికి ఆర్.ఎస్.ఎస్ శక్తులను నింపే ప్రయత్నం చేస్తున్నారు. కీలకమైన ప్రభుత్వ, విధ్యా, వైద్య, సాంస్కృతిక రంగాలను ఆ శక్తులను నియమిస్తున్నాడు. వాళ్ళ పుస్తకాలను చదివించే ప్రయత్నం చేస్తున్నారు. ఆర్.ఎస్.ఎస్. దానికి నిధులు సమకూర్చుతున్నది. దేశాన్ని 'మెజారిటీ' మతం వైపు మళ్ళించే లక్ష్యంతో (బ్రాహ్మణీయ, హిందూ మత భావాలతో ఈ ప్రయత్నాలన్నీ సాగుతున్నాయి. చరిత్రను తిరిగి వ్రాస్తున్నారు. పురాణాలను వాస్తవాలుగా ప్రకటిస్తున్నారు. ఈనాడు హిందూత్వ ఫాసిస్టు ప్రమాదం బి.జె.పి.తోనే వస్తున్నది. అయితే ఫాసిజం ఈ దేశంలో ఒక్క బి.జె.పి. ద్వారా మాత్రమే వస్తుందని చెప్పలేం.

**తిలా పాపం తలా పిడికెడు.... కాంగ్రెస్ మతతత్వం:**

బిజెపిది హిందూ మతోన్మాదమైతే కాంగ్రెస్ కూడా మతతత్వ వాదే. రాజకీయాధికారం కోసం ఏరోటివద్ద ఆ పాట పాడుతుంది. ఉదా: రాహుల్ హిందూ ఓట్లకోసం తానూ శివ భక్తుడినని ప్రకటించాడు. 2015లో అరుణ్‌శౌరి (ప్రముఖ పాత్రికేయుడు) మాట్లాడుతూ బిజెపి ఆర్థిక విధానాలను (కాంగ్రెస్ ఆర్థిక విధానాలు +గోవు) అని వర్ణించాడు.

**బిజెపి ప్రభుత్వానికి ప్రతిదానికీ బాండ్ల జారీ లేనిదే తెల్లవారదు:**

పున: పెట్టుబడుల సమస్య ప్రభుత్వానికి ఎంతో క్లిష్టంగా తయారయ్యింది. రెండున్నర లక్షల కోట్ల రూపాయలను తాను బ్యాంకులలో చేర్చుతానని ప్రకటించింది. ఇది జిడిపిలో గణనీయమైన భాగం ఖర్చయిపోతుంది. కాని ప్రకటించిన మేరకు కాకుండా ప్రభుత్వం 18,000 కోట్ల రూ॥లు మాత్రమే బ్యాంకుల్లో మదుపు చేసింది. మిగతావన్నీ బాండ్ల ద్వారా సమాకూర్చుకోవాలని చెప్పింది

**సంక్షోభ పరిష్కారానికి మోడీగారి చిట్కాలు!**

మోడీగారి ఫైనాన్షియల్ రంగ సంస్కరణ ప్రకారం (Insolving) దివాళా నిబంధనను జారీ చేసింది.దీని ప్రకారం నష్టాలకు గురైన ఫ్యాక్టరీని పునరుద్దరించనైనా చేయాలి, లేదా మూసివేయాలి. అలా జరిగినప్పుడు దాని మిగిలిన ఆస్తులు–భూమి, ఫైనాన్షియల్ పెట్టుబడులను అప్పులు యిచ్చిన సంస్థలకు పంపిణీ చేయాలి. ఆ ఫ్యాక్టరీ ఆస్తుల వేలం ద్వారా రుణ దాతలకు తమ పెట్టుబడులపై తగినంత మోతాదులో లబ్ది కలిగేలా చూడాలి. దీనికోసం రుణదాతలతో కమిటీ వేయాలి. కంపెనీ మూసివేతకు లేదా పునరుద్దరణకు ఎవరినీ బాధ్యులను చేయవద్దు. అంటే యిక్కడ రుణ దాతలు అంటే తిరిగి బ్యాంకులు కాదా? అయినా కేవలం రుణదాతల భద్రత అంటూ ప్రభుత్వం నిబంధనలు రూపొందిస్తే–మరి ప్రజల (కార్మికుల) ఉపాధి, మనుగడ భద్రత ఎవరిది? ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఇటీవలే విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల జూట్ మిల్లు లాకౌట్ చేశారు. ఇప్పటి దాకా ఎన్నిసార్లు లాకౌట్ చేశారో లెక్కలేదు. ఆరువేల మంది కార్మికులు ఉపాధి భద్రత మాటేమిటీ? ఇంకా అనేక కంపెనీలు దివాళా తీశాయి. లక్షలాదిగా కార్మికులు రోడ్డున పడ్డారు. అది కాదంటే సర్వం ప్రైవేటీకరణ జపం చేస్తుంది. ఫాసిజం ఏ రూపంలో వున్నా దానికి దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధం లేకుండా వుండదు. దాని నుండి బయట పడేందుకు అనుసరించే మార్గాలు వేరుగా వుండొచ్చు. అలాంటిదే ప్రస్తుతం మన దేశంలో పాలక వర్గాలు తమ ఆర్థిక రంగ వైఫల్యాలను మరుగు పర్చలేకపోతున్నారు. వాటిని కప్పిపెట్టుకుంటూ అవసరమైనప్పుడల్లా అత్యవసర పరిస్థితి విధిస్తే మరొకరు హిందూమతోన్మాదాన్ని, రామజన్మభూమి వివాదాన్ని ముందుకు తెస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో వున్న సమయంలోనే తమ హిందూ మతోన్మాద ప్రభావాన్ని పెంచుకోవాలని, వంద సంవత్సరాలుగా కలలుగంటున్న తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దానిని వ్యతిరేకించే, ప్రతిఘటించే శక్తులను ఫాసిస్టు విధానాల ద్వారా అణచివేసేందుకు పూనుకుంటున్నారు. మూర్ఖంగా తమ హిందూత్వ భావాలను, గోరక్షక భావాలను ప్రచారం చేసుకుంటున్నారు. తమను విమర్శించే వారిని, ప్రతిఘటించే వారిని దాడి చేసి హత్యలు చేసేందుకు తెగించి పూనుకుంటున్నారు. అందులో భాగంగా మోదీ అధికారానికి వచ్చిన ఈ ఐదేళ్ళలో రచయతలు,

జర్నలిస్టులు హేతువాదులు, ప్రగతిశీల మేధావులను దాడులు చేసి హత్యగావిస్తున్నారు. తినే తిండి, దుస్తులు, ఆచారాల విషయంలో ఆంక్షలు విధిస్తున్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లల్లో ఖైదు చేస్తున్నారు. "అర్బన్ నక్సలైట్ల పేరిట" దేశద్రోహులుగా ముద్రలు వేస్తున్నారు.

భారత దేశం అర్థవలస అర్థ భూస్వామ్య దేశంగా వుంది. సారంశంలో భూస్వామ్య దోపిడీ కొనసాగుతూ కొన్ని పెట్టుబడిదారీ సంబంధాలు చోటు చేసుకున్నాయి. పైగా సుమారు 200 సంవత్సరాలు వలస పాలన క్రింద మగ్గిన దేశం. గత 70 సం॥ల సామ్రాజ్యవాదం, ప్రపంచబ్యాంకు, ఐ.ఎం.ఎఫ్, డబ్ల్యు.టి.ఓ. బహుళజాతి సంస్థల ప్రాపకం క్రింద మగ్గుతూ వున్నది. అదే సమయంలో భూస్వామ్య సమాజం నుండి వారసత్వంగా వున్న కులం, మతం, సాంప్రదాయాలు వికటాట్టహాసం చేస్తున్నాయి. ఆచారాలు కొనసాగుతున్నాయి. కనుకనే ఈ పరిస్థితుల్లో బిజెపి హిందూత్వ ఫాసిజం అమలు జరుపుతోంది. హిందూ మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతూనే దానికి మూలకారణమైన అర్థవలస-అర్థభూస్వామ్య రాజకీయార్థిక వ్యవస్థ మార్పుకై పోరాడనిదే దాన్ని పూర్తిగా ఓడించలేం. దానికి తక్షణ కర్తవ్యంగా వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలి. శాశ్వితంగా ఓడించేందుకు ఈ మతతత్వం-ఫాసిజం వ్యతిరేక పోరాటాలను నూతన ప్రజాస్వామిక విప్లవంతో జోడించాలి. దానికి అవసరమయ్యే, ఉపయోగపడే పద్ధతిలో ఐక్యకార్యాచరణ వుండాలి. ఈనాడు బిజెపి-ఆర్.ఎస్.ఎస్.ల హిందూత్వ ఫాసిజాన్ని వ్యతిరేకించే శక్తులు, ప్రతిఘటించే శక్తులందరితో విశాల వేదికను ఏర్పరచుకోవాలి. ఈ శక్తులన్నీఐక్యతతో ఆందోళనలు, పోరాటాలు సాగిస్తూ హిందూత్వ ఫాసిస్టు ప్రమాదాన్ని బ్రాహ్మణీయ హిందూత్వ భావజాలాన్ని ఓడించడానికి తక్షణ, దీర్ఘకాలిక వ్యూహం-ఎతుగడలు రూపొందించుకొని పోరాటాలు సాగించాలి. జర్మనీలో ఫాసిజం అభివృద్ధి బూర్జువా అభివృద్ధి నిరోధకులతో పాటు అడుగడుగునా రాజీలు, కుమ్మక్కులు అనుసరించిన సోషల్ డెమోక్రాటిక్ విధానాలు కూడా కారణం. ఈ గుణపాఠాన్ని దృష్టిలో వుంచుకొని బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని కుకటివేళ్ళతో పీకివేసి నిర్మూలించాలి.

☆

## అమెరికా విషసర్పం జోక్యంతో వెనెజులాలో రాజకీయ సంక్షోభం

దక్షిణ అమెరికా ఖండంలోని వెనెజులా దేశంలో రాజకీయ సంక్షోభం తలెత్తింది. కారణం ప్రతిపక్ష నాయకుడు జువాన్ గుయాడో తనను తాను అమెరికా మద్ధతుతో ప్రజామోదాన్ని పొందకుండానే దేశాధ్యక్షుడిగా జనవరి 23న రాజధాని కారకస్‌లో ప్రకటించుకున్నాడు. అసలు 2018 మేలో అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో నికోలస్ మధురో 58శాతం ఓట్లతో గెలిచి 10న అధ్యక్ష బాధ్యతలు చేపట్టాడు. ప్రపంచంలోనే అత్యంత చమురు, బంగారం నిల్వలున్న దేశాల సరసన వెనెజులా వుంది. వీటిపై అమెరికా సామ్రాజ్యవాద విష సర్పానికి కళ్ళుపడ్డాయి. దేశసార్వభౌమాధికారాన్ని, స్వావలంభనను కాపాడుకుంటున్న నికోలస్ మధురో ప్రభుత్వాన్ని కాటు వేయడానికి అమెరికా విషసర్పం సిద్ధంగా వుంది. లాటిన్ అమెరికా యుఎస్‌కు పెరడులాంటిది. తమ చెప్పుచేతల్లో వుండే నియంతలను బలపరిచిన చరిత్ర దానిది. అందుకనే అధ్యక్షుడినని ప్రకటించుకున్న గువాయిడోను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గుర్తించాడు. లాటిన్ అమెరికాలోని అనేక మితవాద ప్రభుత్వాలైన బ్రెజిల్, కొలంబియా, పెరూ, అర్జెంటీనాలు గువాయిడోకు మద్ధతునిచ్చాయి. అమెరికా ఈ తిరుగుబాటు వ్యూహాన్ని రూపొందించి అమలుచేస్తున్నది. దేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నది. దీంతో వెనెజులా దేశ పరిస్థితులు తీవ్ర ఉత్కంఠభరితంగా మారాయి. సంక్షోభం కారణంగా వెనెజులా నుంచి ప్రతిరోజూ 5000మంది వలసలు పోతున్నట్లు ఐరాస శరణార్థుల సంస్థ తెలిపింది. వెనెజులాతో రష్యా, చైనాలకు గల సన్నిహిత ఆర్థిక, రాజకీయ సంబధాలను దెబ్బతీయడం కూడా అమెరికా లక్ష్యాలలో ఒకటి. చట్ట విరుద్ధ గువాయిడో ప్రభుత్వానికి మద్ధతు పలికి వెనెజులాలో సైనిక తిరుగుబాటుకే కాకుండా బయట నుంచి సైనిక జోక్యానికి కావలసిన పరిస్థితులను ట్రంప్ ప్రభుత్వం సృష్టిస్తోంది. అమెరికా జోక్యానికి ప్రతిగా ఆ దేశంతో వెనెజులాకున్న దౌత్య సంబంధాలను రద్దు చేసినట్టు అధ్యక్షుడు మధురో ప్రకటించారు. అంతేకాకుండా 72గంటలలో అమెరికా దౌత్య సిబ్బందిని వీడాలని కూడా ఆదేశించారు. ఈ ప్రకటన చెల్లదని, అమెరికా దౌత్య సిబ్బంది దేశంలోనే వుండాలని "తాత్కాలిక అధ్యక్షుడు" గువాయిడో కోరినందున తాము వెనెజులాలోనే వుండదలచామని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ఆ విధంగా మధురో ఆదేశాన్ని విస్మరించడం ద్వారా వెనిజులాతో అమెరికా ఘర్షణకు దిగింది. వెనెజులాపై ఆర్థిక ఆంక్షలు విధించింది. తిరుగుబాటుదార్లకు ఆయుధాలు, డాలర్లు అందిస్తోంది. అమెరికా ప్రయోజనం ప్రధానంగా వెనెజులా ఆయిల్. ప్రభుత్వ సంస్థ పి.డి.వి.ఎస్‌ను భవిష్యత్‌లో ప్రైవేటీకరించే విషయమై వెనెజులాలో పనిచేస్తున్నా అమెరికన్ కంపెనీలతో ట్రంప్ ప్రభుత్వం చర్చించినట్లు యుఎస్ జాతీయ భద్రతా సలహాదారు జాన్‌బోల్టన్ అంగీకరించారు. అమెరికా కంపెనీలు వెనెజులాలో పెట్టుబడి పెట్టి ఆయిల్ ఉత్పత్తి చేస్తే అది అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని ఆయన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు. తమ స్వార్థ ప్రయోజనం కోసం అమెరికా వెనెజులాలో అతర్యుద్ధం రెచ్చగొడుతుంది. సైనికంగా జోక్యం చేసుకుంటుంది. అమెరికా దుష్ట ప్రయత్నాలను ప్రపంచ ప్రజలంతా త్రిప్పికొట్టాలి. ప్రపంచ ప్రజల నెంబర్‌వన్ శతృవు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడ్దాం.

అమరుల చరిత్రలు

# డీకే జోన్ మిలటరీ శిక్షకుడు కామ్రేడ్ తాతి భీమా (సూర్య)కి జోహార్లు

కామ్రేడ్ సూర్య దక్షిణ బస్తర్ డివిజన్, సుక్మా జిల్లా కుంటా తాసీల్, గగన్‌పల్లి గ్రామంలో మధ్యతరగతి దొర్ల కుటుంబంలో 32 సం॥ క్రితం పుట్టాడు.కా॥ సూర్య తల్లి కన్ని, తండ్రి కన్నాల్ వారికి నల్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కా॥ సూర్య తండ్రి వ్యవసాయంతో పాటు పోస్టుమేన్‌గా గవర్నమెంట్ ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు. కా॥ సూర్య పార్టీలోకి వచ్చిన కొన్ని రోజులు తరువాత తండ్రి అనారోగ్యంతో చనిపోయాడు. తన తమ్ముడు కా॥ దూలని 2007లో సల్వాజుడుం గూండాలు పట్టుకుని ఎర్రబోర్ క్యాంపులో చిత్రహింసలు పెట్టి చంపి శవాన్ని శబరి నదిలో పడేసారు. సల్వాజుడుం సమయంలో గగనపల్లిలో 300 ఇండ్లు కాల్చివేసారు. బంధువుల్ని కుంట శిబిరంలో 5సం॥లు ఉంచారు.

కా॥ సూర్య 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు కుంటా హాస్టల్‌ల్లో ఉండి చదువుకున్నాడు. చదువు, ఆటలు నేర్చుకోవడంతో పాటు జూడో, కరాటే నేర్చుకోవడంలో ఫస్టు ఉండేవాడు. తబలా, డోలు, హార్మోనియం నేర్చుకున్నాడు. 1995లో బస్తర్ సంబాగ్‌లో జరిగిన సింగిల్ డాన్స్‌లో ఫస్టు వచ్చేవాడు. కా॥ సూర్య వేసవి శెలవులకు ఇంటికి వచ్చినప్పుడు తండ్రి పోస్టుమేన్ కావడంతో ఆయనకి సహాయం చేసేవాడు. ఇంట్లో అన్ని పనుల్లో పాల్గొనేవాడు. ఇంట్లో ఆర్థిక సమస్య వచ్చి 2002లో 10వ తరగతి పూర్తి అయిన తరువాత చదువు ఆపివేసాడు.



కా॥ సూర్య ఇంట్లో తన తల్లిదండ్రులకు పనులలో సహాయం చేస్తూ, గ్రామంలో జరిగే అన్ని రకాల ప్రజల మీటింగ్‌ల్లో పాల్గొనేవాడు. 2004-5 మధ్యలో పంచాయితీ మిలీషియాలో ఉండి పనిచేసాడు. డీఏకేఎమ్ఎస్‌లో ఉండి ప్రజలకు రాజకీయాలు అర్థం చేయించేవాడు. మిలీషియాలో ఉన్నప్పుడు జరిగిన మిలటరీ చర్యల్లో పాల్గొన్నాడు. 2005 డిసెంబర్‌లో బెజ్జి ఎల్ఓఎస్‌లో భర్తీ అయ్యాడు. 6 నెలలు ఎల్ఓఎస్ సభ్యుడుగా, 6 నెలలు ఏరియా ఇన్‌స్ట్రక్టర్ టీంలో ఉండి పనిచేసాడు. పోరాట అవసరాలను బట్టి 2006 జులైలో డివిజన్ కమ్యూనికేషన్‌లోకి బదిలీ అయ్యాడు. 2007 జులైలో డీకే ఇన్‌స్ట్రక్టర్ టీంకి బదిలీ అయ్యాడు. పార్టీ అవసరాల రీత్యా ఏ పనినైనా చేయడానికి సిద్ధంగా ఉండేవాడు. కా॥ సూర్య తన శరీరాన్ని మిలటరీ విన్యాసాలకనుగుణంగా మలుచుకున్నాడు. అందుకు శ్రద్ధ, క్రమశిక్షణ, పట్టుదల, విశ్వాసంలతో కృషిచేశాడు. అలాగే రాజకీయంగా ఎదిగి ఉన్నత చైతన్యాన్ని పొందాడు. అన్ని స్థాయిల కామ్రేడ్స్‌తో కలిసి కమ్యూనిస్టు ఆదర్శజీవిగా మన్ననలు పొందారు. కా॥ సూర్య అమరత్వం పార్టీకి పెద్దనష్టం. కా॥ సూర్య సహచరి, సహ ఇన్‌స్ట్రక్టర్ కూడా అయినా కామ్రేడ్ క్రాంతి పశ్చిమ బస్తర్‌లో జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో అమరురాలయ్యింది. ఆమె మరణ వార్త సూర్యాన్ని చాలా కాలం పాటు బాధించింది. పార్టీ ఇచ్చిన కర్తవ్యపాలనలో నిమగ్నమవుతూ ఆ బాధను దిగమింగేవాడు.

కా॥ సూర్య మిలటరీ పరంగా మిలిటెంట్‌గా ఉండేవాడు. అనేక చర్యల్లో కీలక పాత్ర నిర్వహించాడు. ఎర్రబోరు క్యాంపుపై జరిగిన దాడిలో ఎస్‌పీఓలను శిక్షించడంలో, 2006లో కొత్త చెరువు దగ్గర ఆంబుష్‌లో మైన్‌పేల్చి 10 మంది పోలీసులను ఖతం చేయడంలో, మిజో పోలీసులపై జరిపిన ఆంబుష్‌లో ధైర్యసాహసాలతో పాల్గొన్నాడు. ముఖ్యంగా 2008లో జగదళ్‌పూర్ హైవేలో ఒక వాహనంపై దాడిచేసి 8 టన్నుల జిలెటిన్ స్వాధీనం చేసుకున్న ఘటనలో రిక్కీ నుండి ఆ చర్య సఫలం అయ్యేంత వరకు సూర్య కీలక భూమికను నిర్వహించాడు.

ఆదర్శ మిలటరీ శిక్షకుడు కా॥ సూర్య దండకారణ్య స్పెషల్ జోన్‌లో 2007 నుండి 2018 చివరి వరకు ఒక దశాబ్ద కాలం పాటు మిలటరీ శిక్షకుడుగా కృషి చేసిన సూర్య మిలటరీకి చెందిన అనేక అంశాలను నేర్చుకోవడంలోను, నేర్పడంలోను, కొత్త వాటిని అర్థం చేసుకుని వాటిపై పట్టు సాధించడంలోను పట్టుదలను నైపుణ్యాన్ని సమాన స్థాయిలో అభివృద్ధి చేసుకున్నాడు. గెరిల్లా యుద్ధ పద్ధతులను, అర్బన్ గెరిల్లా చర్యలకవసరమైన మార్షల్ ఆర్ట్స్‌లోను శ్రమకోర్చి సాధన చేసి పట్టు సంపాదించాడు. మిలటరీ సబ్జక్టులలో పట్టు సంపాదించి, బీఎంసీ, కంబాట్ స్కిల్స్, ఫార్మేషన్స్‌స ఆంబుష్‌లు, రెయిడ్‌లు, బూబీట్రాప్స్‌ను అర్థం చేయించి కేడర్‌కు విశ్వాసం కల్పించి మంచి ఇన్‌స్ట్రక్టర్‌గా గుర్తింపు పొందాడు. ఆ టీంలో సభ్యుడిగా చేరి, పట్టుదలగా నేర్చుకుని ఆ రంగానికే బాధ్యుడుగా ఎదిగాడు. డీకే జోన్‌తో పాటుగా ఎంఎంసీ, ఏఓబీలకు వెళ్ళి శిక్షణనిచ్చి ఆ జోన్లలోని కేడర్‌కు నాయకత్వానికి విశ్వాస పాత్రుడయ్యాడు. సూర్య శిక్షకుడుగా నిర్వహించిన అన్ని క్యాంపులు నూతనత్వంతోను, క్రమశిక్షణతోను నిర్వహించడంతో కేడరు పట్టుదల, విశ్వాసం, టెక్నిక్‌లను వంటపట్టించుకోవడంతో పాటు బోల్షివిక్ స్పిరిట్‌తో అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేవారు.

కా॥ సూర్య 13 సం॥ల పార్టీ జీవితం చూస్తే కామ్రేడ్స్ అందరితో తొందరగా కలిసిపోయి పనిచేసేవాడు. తను కొత్త కొత్త రాజకీయ, మిలటరీ పుస్తకాలు అధ్యయనం చేసి టెక్నిక్స్ పట్టుకునేవాడు. ఒక సాధారణ ఆదివాసీ కుటుంబం నుండి వచ్చి తక్కువ సమయంలో డీవీసీ స్థాయి వరకు అభివృద్ధి అయ్యి ప్రజలకు సేవ చేసాడు. సూర్య శత్రుఎత్తుగడలలో లోపాలను వెతికి ఎలాగైన శత్రువుని దెబ్బ తీయాలని చర్చించేవాడు. 2018 నవంబర్ 26 ఉదయం సాకిలేరు వద్ద 1200 మంది సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా, గ్రేహౌండ్స్ బలగాలతో జరిగిన ఫైరింగ్‌లో కా॥ సూర్య తన చివరి ప్రాణం పోయేవరకు చివరి తూటావరకు తన తోటి కామ్రేడ్స్‌ను శత్రువు చుట్టువేత మొహరింపు నుండి బయటకు తీసుకు వచ్చాడు. దృఢ సంకల్పంతో కవర్ ఫైరింగ్ చేస్తూ కొంత మంది పీఎల్‌జీఏ సభ్యులను కాపాడే క్రమంలో ఎంతో సాహసంతో పోరాడి ఇద్దరు డీఆర్‌జీ జవాన్లను నేలకూల్చాడు. మరో నలుగురిని గాయపర్చాడు. ఆ బీకర పోరులో తన విలువైన ప్రాణాన్ని ఇచ్చాడు. కా॥ సూర్యతో పాటు సీఎన్‌ఎం రాజే, మరో 7 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు.

## పీఎల్‌జీఏ యోధ, మహిళా కమాండర్ బందోలక్కే

## (కామ్రేడ్ రోషిణికి) ఎర్రెర్ర దండాలు!

కామ్రేడ్ రోషిణి 2018 నవంబర్ 12వ తేదీన ఛత్తీస్‌గఢ్ ఎన్నికల సందర్భంగా రాజకీయ సైనిక చర్యలో భాగంగా శత్రు బలగాలతో జరిగిన కాల్పులలో అమరత్వం చెందింది. కా.రోషిణి ఒక మంచి యోధ. కాలు ఎముక విరిగిపోయి గాయపడి కూడా కమాండర్ బాధ్యతలలో కాషన్‌లు ఇస్తూ కాల్పులు చేస్తూనే ఉన్నది. శత్రు చేతికి చిక్కకుండా సహచర కామ్రేడ్స్ కా.రోషిణిని సురక్షిత ప్రదేశానికి తీసుకువచ్చారు. కానీ అప్పటికే అధిక రక్తస్రావం జరగడంతో ప్రాణం పోయింది.



36 సంవత్సరాల క్రితం సుక్మా జిల్లా కిష్టారం ఏరియా ఎండాపాడు గ్రామంలో ఒక పేద ఆదివాసీ రైతు కుటుంబంలో లక్కే జన్మించింది. లక్కే తల్లితండ్రులు బందో ఇడిమె, లక్మాల్. కా.రోషిణి చిన్న వయసులో బాలల సంగంలో పని చేయనారంభించింది. పెరిగి పెద్దయిన తరువాత క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంగఠన్‌లో చేరింది. మహిళలపై పితృస్వామ్యానికి వ్యతిరేకంగానే కాకుండా పెద్దాల్, పెత్తందార్ల బలవంతంగా లాక్కున్న భూములు కోసం పోరాడి పేదలకు పంచిపెట్టే కార్యక్రమంలో పాలు పంచుకుంది. ఈ వర్గ పోరాట అనుభవం, చైతన్యం నుంచి 18 సంవత్సరాల వయసులో 2001లో పార్టీలో భర్తీ అయ్యింది. పాయికేగా పేరు మార్చుకున్న కా.రోషిణి సంవత్సరం తరువాత ఆయుధ విభాగానికి 2002లో బదిలీ అయింది. లెక్కలు నేర్చుకుంది. ఆయుధాల తయారీలో నైపుణ్యం సంపాదించింది. క్రమశిక్షణతో సమయపాలనతో ఆ యూనిట్ విశ్వాసం పొందింది. 4సం॥లలో రాజకీయ చైతన్యంతో ఎంతో ఎదిగింది. మాడ్ ప్రజలతో కలిసిపోయింది. అక్కడి భాష నేర్చుకుంది. తుపాకులు, బాంబుల తయారీ నేర్చుకుంది. ఈ విభాగంలో పని చేస్తున్న కాలంలోనే తను ఇష్టపడ్డ కామ్రేడ్‌ను వివాహం చేసుకుంది.

కొన్నేళ్ల తరువాత తిరిగి తన ప్రాంతమైన కిష్టారంలో మహిళా సంఘ పనికి బదిలీ అయింది. ఆ పని చేస్తూ పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలిగా ఎదిగి, 2007లో కెఎఎమ్ఎస్ ఏరియా కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికయింది. మూడు సంవత్సరాల అనంతరం సైనిక రంగంలోకి 2010లో కంపెనీ–2కు బదిలీ అయింది. సైనిక రంగంలోకి వచ్చిన నాటి నుంచి తన శక్తి సమర్థతలను పెంచుకునేందుకు కృషి చేసింది. ఈ కంపెనీలో మహిళా కమాండర్‌గా ఉంటూ మహిళా కామ్రేడ్స్‌ను అభివృద్ధి చేయడంలో విశేషంగా పని చేసింది. ఈ క్రమంలో 2015లో బెటాలియన్‌కు బదిలీ అయింది. ఉన్నత ఫార్మేషన్‌కు అవసరం అయిన విధంగా తనను తాను తీర్చి దిద్దుకుంది. బెటాలియన్‌లో చేరిన రెండేళ్లకు 2017లో కంపెనీ పార్టీ కమిటీ (సివైపిసి) సభ్యురాలిగా ప్రమోట్ అయింది. అనునిత్యం కామ్రేడ్స్‌కు రాజకీయాలు చెబుతూ చైతన్యపరిచే కా.రోషిణి క్యాడర్‌ల విశ్వాసాన్ని చూరగొన్నది.

పీఎల్‌జీఏ యోధ: 2003లో తాకిలోడ్, 2005 డౌలా, 2011లో డోలా, 2012 షోల్నార్, 2013 నూకనపల్లి, 2014 నెర్లిఘాట్, 2015లో బెజ్జి దగ్గర, 2016 బుర్కపాల్, 2017లో తొండం, కోర్నిపల్లి, 2018 ఫిబ్రవరిలో ఏలోడుమడుగు, మెకపర్రు, తిప్పురం, మార్చిలో గాజులగట్ట, కోమల్ లాంటి పెద్ద ఘటనలతో పాటు అనేక చిన్న చిన్న మిలటరీ చర్యల్లో క్రియాశీలకంగాను, అస్సాల్ట్ పార్టీలోను పాల్గొని వీరోచితంగా పోరాడి పోలీసులను మట్టిగరిపించింది. 2005లో నారాయణపూర్ జిల్లా డౌలా పోలీసు స్టేషన్ మీద రెయిడ్ నుంచి 2018 నవంబరులో అమరురాలయ్యే వరకు, శత్రువును గడగడలాడించిన బుర్కపాల్ వంటి ఎన్నో సైనిక ఘటనలలో ధైర్యంతో ప్రజాయుద్ధంలో పాల్గొన్న కా.రోషిణి ఒక ఆదర్శ యోధ.

## కామ్రేడ్ జ్యోతికి విప్లవ జోహార్లు

కా॥ జ్యోతి పశ్చిమ బస్తర్ డివిజన్, గంగులూరు ఏరియా పెద్దకొర్మా గ్రామంలో 28 సం॥ల క్రితం పుట్టింది. జ్యోతి తల్లిదండ్రులు పెట్టిన పేరు బూది. జ్యోతి తల్లి గూటో, తండ్రి కోవాల్. జ్యోతికి ఒక చెల్లి, తమ్ముడు ఉన్నారు. జ్యోతి తల్లి 2008లో అనారోగ్యంతో చనిపోయింది. జ్యోతి చిన్నప్పుడు బాలల సంఘంలో పనిచేసింది. తమ గ్రామానికి దళం వచ్చినప్పుడు వారి కోసం బియ్యం, కూరగాయలు సేకరించి తీసుకువచ్చేది. జ్యోతి పాటలు, డాన్స్ చూసి చాలా ఆనందించేది.



కా. జ్యోతి పెద్దయిన తర్వాత కేఏఎమ్ఎస్ సంఘంలో పనిచేసింది. మహిళా సంఘంలో పనిచేస్తున్న క్రమంలో అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, మహిళల సమస్యలను రాజకీయంగా అర్థం చేసుకొని వాటి విముక్తి కోసం 2008 జనవరిలో పార్టీలో పూర్తికాలం పనిచేయడానికి వచ్చింది. జ్యోతి గంగులూరు ఎల్ఓఎస్‌లో, ఏరియా టైలర్ టీంలో 2 నెలలు పనిచేసింది. జ్యోతిని పార్టీ అవసరాల రీత్యా 22 పీఎల్‌కి బదిలీ చేసింది. అక్కడ ఒక సంవత్సరం పనిచేసింది. 2013 డిసెంబర్‌లో జ్యోతిని పీపీసీలోకి తీసుకున్నారు.

కా. జ్యోతి ప్లాటూన్‌లో సెంట్రీ, ఇన్‌స్ట్రక్టర్, డాక్టర్‌గా బాధ్యతలు నిర్వహించింది. జ్యోతి పార్టీలోకి వచ్చి చదువు నేర్చుకున్నది. డాక్టర్ బాధ్యతలు నిర్వహించేటప్పుడు ఇంగ్లీషులో ఉండే మందుల పేర్లను తెలిసిన కామ్రేడ్స్ వద్దకు వెళ్లి అడిగి నేర్చుకునేది.

జ్యోతి పీటీ చేయించే సమయంలో కొత్త కామ్రేడ్స్‌కు తెలియనివి

*మిగతా 32వ పేజీలో...*

**ఆదివాసులు, పీడిత ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఆదివాసి సంఘాల పేరుతో మా (మావోయిస్టు) పార్టీపై పాలకులు, పోలీసులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టండి! టీఆర్ఎస్, సీపీఎం, పోలీసులారా ఆదివాసీలను అడవుల నుండి, వాళ్ళ భూముల నుండి గెంటివేస్తున్న నీతిమాలిన మీకు ఆదివాసుల కోసం పోరాడుతున్న మాపై నిందలు మోపే హక్కు, అధికారం లేదు! మీలాంటి వాళ్ళకు ఆదివాసుల చేతిలో శిక్షలు తప్పవు!**

ఆదివాసులను అడవుల నుండి గెంటివేయడానికి, ఇక్కడి సహజ సంపత్తిని కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికి "5వ షెడ్యూల్" అమలులో వున్న ఆదివాసి ప్రాంతాలలో జల్-జంగల్-జమీన్‌పై ఆదివాసుల హక్కును కాలరాస్తూ ఐదున్నర లక్షల ప్రభుత్వ కిరాయి సాయుధ బలగాలను మోహరించి తీవ్రమైన అణచివేత దాడిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. ఈ వనరుల దోపిడీకి అడ్డుగా వుండి, ఆదివాసి ప్రజలను చైతన్యవంతం చేస్తూ వున్న మావోయిస్టు పార్టీ నాయకత్వాన కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో "ఆపరేషన్ గ్రీన్ హంట్", ఇప్పుడు "సమాధాన్ దాడి" ద్వారా బూటకపు ఎన్‌కౌంటర్‌లలో నరసంహారాల ద్వారా వందలాది మంది విప్లవకారులను, ఆదివాసి యువతీయువకులను హత్య చేశాయి, చేస్తున్నాయి. వందమందికి పైగా ఆదివాసి మహిళలపై అత్యాచారాలు చేసి వీరిలో కొంతమందిని హత్యచేశారు. వందలాది ఇళ్ళను తగులబెట్టారు. వేలాదిమంది ప్రజలను చిత్రహింసలకు గురిచేస్తూ ఉపా చట్టాన్ని మోపి జైళ్లల్లో బంధించారు. ఈ అణచివేతల గురించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించిన హక్కుల కార్యకర్తలను, వకీళ్లను బెదిరించారు. జైళ్లల్లో పెట్టారు. ఇప్పుడు రెండవసారి తిరిగి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ టి.ఆర్.ఎస్ ప్రభుత్వం గతంలోనూ, ఇప్పుడు హరితహారం పేరుతో, కట్టె స్మగ్లర్‌ల, అభయారణ్యాల పేరుతో ఫారెస్టు, పోలీసు బలగాలతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఉమ్మడి వరంగల్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్‌లలో పదుల సంఖ్యలో ఆదివాసుల గ్రామాలను తగులబెట్టారు. సాగుభూముల నుండి గెంటివేశారు. ఆదివాసి మహిళలపై అత్యాచారాలు చేశారు. జలగలంచ గ్రామంలో చెట్లకు కట్టేసి కొట్టారు. ఇలా కేసీఆర్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలపై ఉక్కుపాదం మోపుతున్నది. ఇలాంటి మీరే సిగ్గు లేకుండా ఆదివాసి సంఘాల పేరుతో మాపై దొంగే దొంగ అన్న చందంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మీ ప్రచారాన్ని ఆదివాసులు, పీడిత ప్రజలు, ప్రజాస్వామిక వాదులు నమ్మరు. తిప్పికొడుతున్నారు. మీరు సామ్రాజ్యవాదుల ఎల్.ఐ.సీ యుద్ధ వ్యూహంలో భాగంగానే ఆదివాసుల పోరాట పటిమను దెబ్బతీయడానికి మానసిక యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. మీ పోలీసు యంత్రాంగంలో భాగమైన ఇంటలీజెన్సీ సంస్థలు ఎస్.ఐ.బి ఈ బాధ్యతను చేపట్టి అనేక తప్పుడు పద్ధతులలో ప్రజల మధ్య ప్రజలే గొడవపడే విధంగా ఇలాంటి చిచ్చులను రగుల్చుతున్నారు. ఆదివాసులను మావోయిస్టు పార్టీకి దూరం చేయడానికే ఈ ఎత్తుగడ. ప్రజలను దోచుకుతినమరిగిన, ఎంగిలిమెతుకులు తినమరిగిన మీకు ఇలా తప్పుడు ప్రచారం చేయడం వెన్నతో పెట్టిన విద్యనే. మీరు ఎన్ని పాట్లుపడినా, తల కిందికి పెట్టి కాళ్లు మీదికి పెట్టినా ఆదివాసి ప్రజలు, మా విప్లవ ప్రజలు నమ్మరని ఘంటాపథంగా తెలియజేస్తున్నాం. చరిత్రలో మీ దోపిడీ వర్గం, అభివృద్ధి నిరోధక వర్గం కాబట్టి మీ వర్గాన్ని విప్లవ ప్రజానీకం అంతం చేస్తూనే వస్తున్నారు. మీరు ఎంత గడ్డి తిన్నా అంతంకాక తప్పరని హెచ్చరిక చేస్తున్నాం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేసీఆర్ టి.ఆర్.ఎస్ ప్రభుత్వంతో చెట్టపట్టాలేసుకున్న సీపిఎమ్ రివిజనిస్టు పార్టీ పీడిత ప్రజల, ఆదివాసుల పోరాటాలను విప్లవ మార్గం నుంచి పక్కదారి పట్టిస్తూ ప్రజల పక్షం వహిస్తున్నట్లుగా నటిస్తూ విప్లవోద్యమాన్ని అణచివేయడంలో అధికారంలో వున్న ప్రభుత్వాలకు తోకగా, తోడుగా వుంటున్నది. ఇలా టి.ఆర్.ఎస్ కేసీఆర్ ప్రభుత్వం, సీపిఎమ్ పార్టీలు కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసి సంఘాల పేరుతో ఎస్.ఐ.బి ఇంటెలీజెన్స్ సంస్థ ద్వారా మా పార్టీపై తప్పుడు ప్రచారం చేయడానికి మూడు దఫాలుగా మూడురకాల కరపత్రాలు పంపిణీ చేశారు. వీటిని చూసిన మా విప్లవ ప్రజానీకం నమ్మలేదు. ఈ దొంగలను చూడండి ఎలాంటి నాటకం ఆడుతున్నారో అని నవ్వుకున్నారు. ప్రజలు మావోయిస్టు పార్టీ నాయకత్వాన మౌళిక సమస్యలైన భూమి-భుక్తి-విముక్తి కోసం పోరాడుతుంటే ఈ

---

*31వ పేజి తరువాయి...*

చేసి చూపించి నేర్చుకోవడానికి సహాయం చేసేది. జ్యోతి రాజకీయంగా, మిలటరీ పరంగా బాగా కష్టపడి నేర్చుకునేది. జ్యోతి సభ్యుల నుండి నాయకులవరకు అందరితోను ఎంతో కలివిడిగా ఉండేది. అందరితో నవ్వుతూ మాట్లాడేది. జ్యోతి పొట్టిగా చూడ చక్కగా ఉండేది. మెరిసెకళ్ళతో లేడిలా చలాకీగా ఉండేది. కొత్త విషయాలను ఆసక్తిగా విని నేర్చుకునేది. రాజకీయంగా ఎదిగి చైతన్యవంతంగా తనకిచ్చిన బాధ్యతలను నిర్వహిస్తూ ఆదర్శ గెరిల్లాగా క్రమశిక్షణతో 8 సం॥ 22 పీఎల్‌లో పనిచేసింది. నాయకత్వానికి ఆధారపడదగిన మంచి కార్యకర్తగా ఎదిగింది.

కా. జ్యోతి 2017 ఆగస్టులో దర్భ డివిజన్ కట్టకళ్యాణ్ ఏరియా పీఎల్ 31కి బదిలీ అయ్యింది. ఒక సం॥పైగా అక్కడ ప్రజల మధ్య బాధ్యతగా కృషి చేసింది.

2018 నవంబర్ 22న కా. జ్యోతి పనికోసం వెళ్తున్న క్రమంలో పోలీసులు పన్నిన వలలో చిక్కింది. జ్యోతిని పోలీసులు పట్టుకుని ఎన్నో చిత్రహింసలు పెట్టి చంపేసారు. జ్యోతిని ఎన్ని చిత్రహింసలు పెట్టినా పార్టీ రహస్యాలను కాపాడింది. ప్రజలకోసం తన విలువైన ప్రాణాన్ని అర్పించింది. ★

పాలకవర్గం, వారి కావలి కుక్కలైన పోలీసులు పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తే నమ్మేటంత అమాయకులు కారు మా విప్లవ ప్రజలు.

మీరు పోలీసు ఆదివాసి సంఘాల పేరుతో మాపై మంత్రాల పేరుతో హత్యలు చేశారని, బలవంతపు వసూళ్లు చేస్తున్నారని, ఆదివాసులను చందాల పేరుమీద ఇబ్బందులు పెడుతున్నారని, మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి హక్కులేదని ఆరోపణలు, హుకుం జారీచేశారు. నిజంగా ఇవన్నీ చేస్తున్నది ఈ పాలకులు, పోలీసులు, రివిజనిస్టు సీ.పి.ఎమ్ పార్టీలే, వీళ్ళే బూటకపు ఎన్‌కౌంటర్లు, దొంగ హత్యలు చేస్తున్నది. ఆదివాసి మహిళలను వేధిస్తూ, అత్యాచారాలు చేస్తున్నది దోచుకొకుంటున్నది పోలీసులే. ఆదివాసి యువకుడు నరసింహరావును, కా॥అరుణ్‌కుమార్‌ను, శృతి, సాగర్‌లను, తడపాల, బొట్టెం తదితర చోట్ల పదుల సంఖ్యలో కామ్రేడ్స్‌ను, ఆదివాసి ప్రజలను హత్యలు చేసిన చరిత్ర మీది. రాళ్లపురం గ్రామంలో ప్రజల సమస్యలపై, పోలీసు ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తున్నా వ్యక్తులపై ప్రజాకోర్టులో పంచాయతి నిర్వహిస్తున్న క్రమంలో ప్రజలు ఉంగి సమస్య కూడా చర్చించారు. ఉంగి మందుపెట్టి ఆమెకుపగ వున్నవాళ్లను పదిమందిని చంపినట్లుగా ఒప్పుకున్నది. ప్రజలు తప్పు ఒప్పించి వదిలేశారు. ప్రజాకోర్టు అయిపోయిన తర్వాత ఇంట్లోకి పోయి పురుగులమందు తాగి చనిపోయింది. తన కొడుకులు కూడా ఇన్ని తప్పులు చేసిందని వారు కూడా పట్టించుకోలేదు. అసలు విషయాన్ని విడిచి మంత్రాల పేరుతో మా పార్టీ చంపినట్లుగా పాలకులు, పోలీసులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అశాస్త్రీయమైన మంత్రాల పేరుతో మా పార్టీ ఎవరిని చంపదని ప్రజలందరికీ తెలుసు.

కుర్నపల్లి గ్రామానికి చెందిన ఇర్ప వెంకటేశ్వరరావును ఎందుకు చంపవలసి వచ్చింది, ప్రజాద్రోహిగా, తయారు చేసింది ఎవరు ప్రజాకోర్టులో పాల్గొన్న వందలాది ప్రజలందరికీ తెలుసు. మాపై ఆదివాసి సంఘాల పేరుతో ఆరోపణలు చేస్తున్న పాలకులు, సీపిఎమ్ పార్టీ, పోలీసులకు బాగా తెలుసు. కా॥అరుణ్ బూటకపు ఎన్‌కౌంటర్‌కు కారకుడైనందుకే ఇర్ప వెంకటేశ్వరరావును ప్రజాకోర్టులో శిక్షించడం జరిగింది. ఇర్ప వెంకటేశ్వరరావు మరణానికి కారకులు తెలంగాణ పోలీసులు, సీఐ సత్యనారాయణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులే. నిజంగా మా పార్టీకి, కుర్నపల్లి ప్రజలకు ఎలాంటి వైరుధ్యం లేదు. కుర్నపల్లి ప్రజలు పార్టీని కన్నబిడ్డవలే చూసుకున్నారు. వైరుధ్యాలకు కారకులు పాలకుల ఎంగిలి మెతుకులకు ఆశపడిన పోలీసు అధికారులే. బూర్జువా పార్టీల, పోలీసు ఆఫీసర్ల, పోలీసుల చందాల దందా చెప్పనలవి కాని విధంగా వుంది. దేశంలో ఈ నాలుగు సం॥రాలలో అధికారిక లెక్కల ప్రకారం ఒక్క బీ.జె.పి పార్టీయే చందాల ద్వారా 500కోట్లు సంపాదించుకుంది. ఇతర అన్నీ పార్టీలు 650కోట్లు సంపాదించుకున్నవి. అనధికారికంగా వేల కోట్ల రూపాయలు దండుకున్నాయి. ఇక అధికారంలో వున్న ప్రతి పార్టీ లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడుతున్నాయి. కార్పోరేట్ సంస్థలు దేశ సంపదను అడ్డూ ఆపూ లేకుండా దోచుకుంటున్నాయి. వీళ్ళందరినీ కాపాడుకుంటూ ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు, ఇతర ప్రభుత్వ యంత్రాంగం తమ వాటా తాము పొందుతున్నారు. దేశ జనాభాలో ఒక్కశాతంగా వున్న కుబేరుల వద్ద దేశ సంపదలో 73శాతం సంపద వుంది. దేశంలో 50కోట్ల మంది ప్రజలు అర్ధాకలితో దారిద్ర్యరేఖకు దిగువన బ్రతుకులెల్లదీస్తున్నారు. దేశంలో ఎలా వుందో భద్రాద్రి కొత్తగూడెం, తూర్పు గోదావరి జిల్లాల్లో అలాగే వుంది. భూస్వాములు, రాజకీయ పార్టీలు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు, పోలీసులు ఇష్టారాజ్యంగా పీడిత ప్రజలను, ఆదివాసులను దోచుకుంటున్నారు. వాళ్ళను నిలదీస్తే మావోయిస్టుల పేరుతో కటకటాల పాలవుతున్నారు. పోలీసుల ఆగడాలకు అంతే లేదు. చిన్న దుకాణాల నుండి మొదలు సంతలకు పోతున్నా చిరు వ్యాపారుల నుండి పెద్ద వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరినుండి డబ్బులు బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఆటోలు, బైకులు వగైరా వాహనాలను రోడ్లపై చెకింగ్‌ల పేరుతో కాగితాలు మరిచిపోయిన వాళ్ళను బెదిరించి బలవంతంగా పోలీసులు డబ్బులు వసూలు చేస్తారు. ఈ దందా చేసేదెవరో ప్రజలకి తెలియని విషయం కాదు. వ్యాపారులు ఇవ్వలేని స్థితిలో వున్నపుడు మాకు సాధ్యం కాదు అంటే మావోయిస్టులకు సహకరిస్తున్నారని కేసులు పెట్టి జైళ్ళకు పంపుతున్నారు. గత 30సం॥రాలుగా పోలీసులు మానవత్వం మరచి కౄరమృగాలుగా గ్రామాలపై, ప్రజలపై దాడులు చేస్తూ ఇంగిత జ్ఞానం లేకుండా ఆడ, మగ, చిన్న, ముసలి ముతకా తేడా చూడకుండా చిత్రహింసలకు గురిచేస్తూ అక్రమ కేసులు పెట్టి జైళ్లో బంధిస్తున్నారు. దీనితో ప్రజలు గొడ్లు, మేకలు, ఆస్తులు అమ్ముకుని వేల రూపాయలు వకీళ్లకు, పోలీసు అధికార్లకు, ధారాపోస్తూ ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రజలు బ్రతకలేని స్థితిని కలిగిస్తున్నారు. ఇలా చెప్పనలవి కాని విధంగా వేదిస్తూ రోజువారిగా పోలీసు స్టేషన్లకు సంతకాల కోసం పిలుస్తున్నారు. కొత్తగూడెం, చర్ల, భద్రాచలం, దుమ్ముగూడెం, చింతూరు, వెంకటాపురంలలో సీఐ సత్యనారాయణతో సహా ఎస్‌పి, ఏఎస్‌పిలు, ఎస్‌ఐబి, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు, ఇతర ఇంటెలిజెన్స్ అధికారులు ప్రజల డబ్బుతో జల్సా జీవనం గడుపుతున్నారు. అందుకనే ప్రజలు పోలీసుల వేధింపుల నుండి రక్షణ కోసం తమ బిడ్డలతోనే జన మిలీషియాను ఏర్పాటు చేసుకున్నారు. దళాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రజల రక్షణ కోసం దళం, మిలిషియా పని చేస్తున్నాయి. కాబట్టి ప్రజలు వాళ్ళ అవసరాలను గుర్తించి బాధ్యతగా ఆహార, ధాన్యాలను, తమకు తోచిన సహాయాన్ని అందించి పోషిస్తున్నారు, తప్పా మేము బలవంతంగా చందాలు వసూలు చేయడం లేదు. బూర్జువా పార్టీలు, సీపిఎమ్ రివిజనిస్టు పార్టీలు మాత్రం చందాల దందా చేస్తున్నవి. చిరు వ్యాపారుల నుండి సైకిల్ మోటార్స్, ట్రాక్టర్ల యజమానుల నుండి మేము చందాలు వసూలు చేయడం లేదు. ఇదంతా అబద్ధం. మీలాగా గూండాయిజం చేయడం లేదు. మా పార్టీలో మీలాగా దొంగలెక్కలు వుండవు. ప్రతి పైసకి ఖచ్చితమైన లెక్కలు వుంటాయి. మావోయిస్టు పార్టీలో పురుషులతో పాటు సగం మంది మహిళలు వున్నారు.

*తరువాయి 34వ పేజీలో...*

## తెలంగాణ పోరాటాలు

పోరాట వార్తలు

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్

2018 అక్టోబర్ నుండి డిసెంబర్ మధ్య వరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్ జరిగింది. రాజకీయ ప్రచారంతో పాటు టి.సి.ఓ.సి అమలయ్యింది. కార్యక్రమాల అమలు, రాజకీయ ప్రచారం కోసం విడిగానే ఆర్గనైజేషన్ టీమ్స్ ఏర్పడ్డాయి.

రాజకీయ ప్రచారం కోసం కొన్ని టీమ్‌లుగా, పొలిటికల్ యాక్షన్ కోసం కొన్ని టీమ్‌లుగా వెళ్ళి మిగిలిన బలగాలన్ని సాయుధ శతృవు కోసం కేంద్రీకరించి పనిని చేపట్టారు.

అక్టోబర్ 20న ఎన్నికల బహిష్కరణ పిలుపు ప్రచారం ఆరంభమై ఎన్నికలు ముగిసే వరకు కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో సర్క్యులర్, కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లు, ప్రకటనలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల ద్వారా ఎన్నికల బహిష్కరణ ప్రచారం జరిగింది. డిసెంబర్ 2 పీఎల్‌జీఏ వార్షికోత్సవాలను కూడా కలుపుకుని ఈ కార్యక్రమం కొనసాగింది. అన్నీ డివిజన్‌లలో, ఏరియాలలో కమిటీల పేరుతో పత్రిక ప్రకటనలు ఇచ్చారు. వివిధ గ్రామాలు, పట్టణ, మండల, ప్రధాన రహాదార్ల వెంట మైదాన ప్రాంతాలలో కూడ బ్యానర్స్, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో వెంకటాపురం, వాజేడు, ఏటూర్ నాగారం, చిట్యాల ముఖ్య పట్టణ, మండల సెంటర్లతో పాటు అనేక గ్రామాలలో ప్రచారం జరిగింది. దినపత్రికలలో ముఖ్యంగా జిల్లా ఎడిషన్స్‌లో వార్తలు బాగా కవరయ్యాయి. కొద్ది మంది ప్రజలను శత్రువు అరెస్టులు చేసి కొంత మేరకు ప్రచారాన్ని అడ్డుకున్నాడు. మొత్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలపై ప్రభావాన్ని వేసే విధంగా రాజకీయ ప్రచారం సాగింది.

తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున బలగాలను దించింది. మరోపక్క యాక్షన్ టీమ్‌లు ఎంగేజ్ అయిన విషయాన్ని పోస్టర్లను రోడ్లవెంట, దుకాణాలు, బస్టాండు, ముఖ్య కూడలిలలో అతికించాడు. ఏజెన్సీలో బూర్జువా పార్టీల ఎన్నికల ప్రచారం పరిమితంగానే సాగింది. శత్రు వర్గాలలో కలవరం కలిగింది. ఏఓబీలో విశాఖజిల్లాలో ఎంఎల్‌ఏలను ఖతం చేయడంతో వచ్చిన ప్రభావం కూడా తెలంగాణ ఎన్నికలపై పడింది.

2018 నవంబర్ 4వ తేదిన డి.కే బలగాలతో కలిసి ఛత్తీస్‌ఘడ్ ఎన్నికలు మొదలుకొని (డిసెంబర్ 7) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వరకు జాయింట్ గానే టి.సి.ఓ.సి కొనసాగింది. ఛత్తీస్‌ఘడ్ అసెంబ్లీ ఎన్నికల రోజు (12 నవంబర్ 2018 నాడు) జారంపాడు గ్రామం వద్ద కోబ్రా పోలీసులపై ఒక ఆంబుష్ చేశాయి. ఈ దాడిలో 5 మంది పోలీసులు గాయపడ్డారు. ఇద్దరు పోలీసులు చచ్చారు. మనవైపు బెటాలియన్‌కు చెందిన సీపైపీసీ కామ్రేడ్ రోస్ని అమరురాలైంది. ఇరువురికి గాయాలయ్యాయి.

కుర్నపల్లి గ్రామం దగ్గర నవంబర్ 13వ తేదిన మిలిషియా మైన్ పేల్చడంతో తెలంగాణ పోలీసులు ఒక్కడు చచ్చి ఇద్దరు పోలీసులు గాయపడ్డారు.

బయట విప్లవ ప్రజలు, ప్రజాసంఘాలు 'రాజకీయ పార్టీలను నిలదీయండి', 'ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడండి' అనే నినాదంతో తెలంగాణాలోని 1500 గ్రామాలలో నెలరోజులకు పైగా ప్రచారం చేశారు.

ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్ విజయవంతమయ్యింది. ఉద్యమ ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు బహిష్కరించారు. ఈ ప్రాంతాలలో అధికార పార్టీ అనుసరించిన ప్రజావ్యతిరేక, నిర్బంధ విధనాలకు వ్యతిరేకంగా ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేశారు.

---

33వ పేజీ తరువాయి...
ఒకప్పుడు వ్రేళ్లమీద లెక్కబెట్టదగినంత మంది మాత్రమే వుండేవారు. ఈ రోజు ఆ సంఖ్య పెరగడానికి కారణం ఈ వ్యవస్థ, ఈ రాజ్యం మహిళలను తీవ్రంగా అణచివేస్తున్నది. అందుకే సమసమాజం కోసం పోరాడుతున్న మావోయిస్టు పార్టీలోకి మహిళలు భర్తీ అవుతున్నారు. పురుషులతో కలిసి భుజం భుజం కలిపి పోరాడుతూ ప్రాణాలు త్యాగం చేస్తున్నారు. ఆడబిడ్డగా, తల్లిగా, చెల్లిగా, వున్న మహిళ నేడు విప్లవకారిణిగా అవతారమెత్తి ఈ దోపిడీకి గురౌతున్న నూటికి 90శాతం మంది కోసం పోరాడుతున్నది. అందుకే గర్వించాలి. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఇంత మంది మహిళలు మావోయిస్టు పార్టీలో భర్తీ అయ్యే వారు కాదని గుర్తుపెట్టుకోవాలి. ఇదే మా పార్టీ మహిళల పట్ల సరిగ్గా వుందా? లేదా అనే దానికి గీటురాయి. ఇక మహిళను కొట్టడం, అత్యాచారాలు చేయడం, హత్యలు చేయడం ఈ పాలకులు, పోలీసులే చేస్తున్నారు. ఇది జగమెరిగిన సత్యమే.

ఈ రోజు కొనసాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఒక్క తప్పు కూడా జరగకుండా ముందుకు పోవడం సాధ్యం కాదు. తప్పులు జరిగితే వాటిని మా సంస్థ నిర్మాణాలలో సమీక్షించుకొని మళ్ళీ ఆ తప్పులు జరగకుండా ముందుకుపోతాము. జరిగిన తప్పులను నిజాయితీగా ప్రజల ముందు ఒప్పుకుంటాము. మా ప్రజా సంఘనాయకుడు సోడి జోగయ్య పై, భద్రాది కొత్తగూడెం డివిజన్ నాయకులపై, పార్టీపై పోలీసులు చేస్తున్న ప్రచారం బూటకమైనది. ఈ పాలక వర్గాలు, పోలీసులు (ఎస్ఐబి) ఆదివాసి సంఘాల పేరుతో మా పార్టీపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆదివాసులు, అన్ని వర్గాల పీడిత ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాము. ★

ప్రధాన కూడళ్ళలోను, పోలీసు క్యాంపులలోను ఎన్నికల బూతులు పెట్టి మాజీ నక్సల్స్‌ను, స్థానిక ప్రజలను కవర్‌గా ఉపయోగించుకుని బలవంతంగా ప్రజలతో ఓట్లు వేయించారు.

**భద్రాద్రి కొత్తగూడెం తూర్పు గోదావరి డివిజన్‌లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్**

అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ ప్రచారం డివిజన్‌వ్యాప్తంగా విస్తృతంగానే ప్రచారం జరిగింది. చర్ల మండలంలోని చెన్నపురం, ఎర్రంపాడు, బత్తినపల్లి, గాలిచెరువు, రాళ్ళగట్ట, కాటేపాడు, కుర్నపల్లి, బోదినెల్లి, కొరుకోడుపాడు, బూర్గపాడు, కమలాపురం, ఎర్రబోరు, వీరాపురం, కిష్టారంపాడు, కోనెవాయి, రాంపురం, బక్కచింతలపాడు, పదిన్‌గుబ్బల్, తిప్పాపురం గ్రామాలలో ఎన్నికల బహిష్కరణ పిలుపునిస్తూ ప్రజా మీటింగ్స్ నిర్వహించారు. పోస్టర్లు, కరపత్రాలు కూడా వేశారు. ప్రధాన రోడ్ల వెంట, దుమ్ముగూడెం, చర్ల మండలంలో సెంటర్లతో పాటు ఉయ్యాల మడుగు, ముసిలేరు, సత్యనారాయణపురం గ్రామాలలో పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. శబరి ఎల్ఓఎస్ పరిధిలో సర్వేల్, పేగా, సూరకుంట, నర్సంపేట మల్లెంపల్లి ఇంకా అనేక గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది.

కాంకేర్ ఆర్‌పీసీ పరిధిలో ఛత్తీస్‌గఢ్ ఎన్నికల సందర్భంగా 2 దఫాలుగా ప్రజా మీటింగ్స్ పెట్టడం జరిగింది. మణుగూర్, ఇల్లెందు భద్రాచలం వంటి పట్టణ ప్రాంతల్లో కూడా పోస్టర్లు, వెలిసాయి. కరపత్రాలు పంపిణీ జరిగింది. ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్‌లో ప్రజలు–ప్రజా మిలీషియా పిఆర్‌లు టీంలుగా ఏర్పడి ప్రచారంలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం–తూర్పు గోదావరి డివిజన్, చర్ల శబరి ఏరియా కమిటీల కార్యదర్శుల పేరుతో పత్రిక ప్రకటనలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల బహిష్కరణ పిలుపులతో ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. ప్రజల మౌళిక సమస్యలను పరిష్కరించమని ఓట్ల పార్టీలను నిలదీశారు. ఓట్ల బహిష్కరణ ఒక మేరకు జరిగింది. అన్ని గ్రామాలలో ప్రజలు ఓట్లు వేయలేదు. ఎన్నికల బహిష్కరణ పిలుపుతో ఎన్నికల సంఘం అనుమతి ద్వారా కొన్ని పోలింగ్ బూతులను ఎత్తివేసి రోడ్లపై గ్రామాలకు, పోలీసుస్టేషన్‌కు పరిమితం చేశారు. చర్ల పరిధిలో లోతట్టు పోలింగ్ బూతులు ఎత్తివేశారు. మణుగూరు ఏరియాలో పోలీస్‌స్టేషన్‌కే పరిమితం చేశారు.

**జెఎండబ్ల్యూపి డివిజన్‌లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్**

జెఎండబ్ల్యూపి డివిజన్‌లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్ డివిజన్‌లోని వాజేడు, వెంకటాపురం ఏరియా కమిటీ పరిధిలో ఎన్నికల బహిష్కరణ ప్రచారం విస్తృతంగా జరిగింది. వాజేడు మండలంలో జగన్నాథ్‌పురం మురుమురు, ముర్‌ముర్‌కాలనీ, పడిగాపురం, బర్లగూడెం, మామిడిగూడెం, చిరుతపల్లి, వెంకటాపురం మండలంలో వెంకటాపురం, చొక్కాల వీరభద్రాపురం, రాంచంద్రపురం, ఆల్‌బాక రోడ్ సైడ్ గ్రామాలలో బ్యానర్లు, పోస్టర్లు వేశారు. ప్రధాన రహదారి పొడవున కరపత్రాలు వేశారు. బ్యానర్లకు డమ్మి మైన్స్ పెట్టడం మూలంగా ప్రచారానికి ప్రాధాన్యత కలిగింది. ఈ మొత్తం ప్రచార కార్యక్రమాలలో ప్రజలు పాల్గొన్నారు. ఏటూరునాగారం, మహాదేవ్‌పూర్‌లో పోస్టర్లు, కరపత్రాలు వేశారు. మైదాన ప్రాంతంలో చిట్యాల పరిధిలో అనేక గ్రామాలలో కరపత్రాలు వేశారు. కొంత మందిని శత్రువు అరెస్టులు చేసి ప్రచారాన్ని అడ్డుకొన్నాడు. జెఎండబ్ల్యూపి డివిజన్ ఏరియా కమిటీల కార్యదర్శుల పేరుతో పత్రిక ప్రకటనాలు ఇచ్చారు.

**పి.ఎల్.జీ.ఎ. వార్షికోత్సవాలులో భాగంగా ఎన్నికల బహిష్కరణ ప్రచారం**

డిసెంబర్ 2, 2018 నుండి 8వ తేదీ వరకు పి.ఎల్.జీ.ఎ వార్షికోత్సవాలు జరుపుకొన్నారు. కాంకేర్ ఆర్‌పిసి పరిధి గ్రామాల ప్రజలందరితో డిసెంబర్ 4వ తేదీన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. దాదాపు 6 గ్రామాల ప్రజలు 200 మందికి పైగా ప్రజలు పిఎల్‌జిఎ వార్షికోత్సవాలలో పాల్గొన్నారు. జిల్లా కమిటీ మెంబర్, ఎసి కార్యదర్శి, ఎసిఎం, ఆర్‌పిసి అధ్యక్షుడు ఆర్‌పిసిఎం ప్రజలను ఉద్దేశించి ఉపన్యసించారు. పిఎల్‌జిఎ ప్రాముఖ్యత చెపుతూ ప్రతి ఇంటా ఒక గెరిల్లా కావాలని అప్పుడే గెరిల్లా యుద్ధం పురోగమిస్తుందని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధాన్ పేరుతో సంయుక్తంగా పాశవిక దాడులు కొనసాగిస్తున్నారు. ఈ దాడిని ప్రజలంతా ఐక్యంగా సాయుధమై ప్రజా యుద్ధంలో భాగస్వామ్యం అయితేనే శత్రువు సమాధాన్ దాడిని ఓడించగలుగుతామని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు వుండడంతో బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి. ప్రజల రాజ్యాధికారం కొరకు పిఎల్‌జిఎలో భర్తీ అయ్యి ప్రజా యుద్ధాన్ని కొనసాగించండని పిలుపునివ్వడం జరిగింది.

పిఎల్‌జిఎ వార్షికోత్సావాల నేపథ్యంలో గ్రామాలలో పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా రాజకీయ ప్రచారం చేశాయి. ప్రధాన రహదారి వెంట, సత్యనారాయణపురం, ముసిలేరు, తిప్పాపురం, ఆర్. కొత్తగూడెం చర్లలో ప్రచారం జరిగింది.

టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రభుత్వ బూటకపు సంస్కరణలను, గత ఎన్నికల వాగ్ధానాల బూటకత్వాన్ని ప్రజల దైనందిన సమస్యలను జోడించి రాజకీయ ప్రచారం చేపట్టాము. దీనితో అధికార పార్టీకి వ్యతిరేక ఓటే కాకుండా ఓటు శాతం కూడా తగ్గింది. ఎన్నికల బహిష్కరణ కొంత మేరకు జరిగింది. ఆదివాసీలు 1/70 చట్టాన్ని అమలు చేయాలని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని హరితహారాన్ని బంద్ పెట్టాలన్ని డిమాండ్లతో ఓట్ల పార్టీల ముందుంచారు.

### మంచిర్యాల, కొమరంభీం, సింగరేణి కోల్‌బెల్ట్ జిల్లాల్లో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్

కొమరంభీం-మంచిర్యాల డివిజన్ కమిటీ, సింగరేణి కమిటీ పేరుతో ఎన్నిలను బహిష్కరించాలని స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. బెల్లంపల్లి, మంచిర్యాల, అసీఫాబాద్, నిర్మల్ పట్టణాలలో కొన్ని గ్రామీణ ప్రాంతాలలో బూటకపు ఎన్నికలను బహిష్కరించాలి. ప్రజల సమస్యల హరితహారాన్ని, ఓసిలను బంద్ పెట్టి, 1/70 చట్టాన్ని అమలు చేస్తూ పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి. ఆదివాసుల-లంబాడీల మధ్య సమస్యను పరిష్కరించాలి. సింగరేణిలో నిరుద్యోగ సమస్యను, అసంఘటిత కార్మికుల సమస్యలను కార్మికుల సమస్యను, వారసత్వ ఉద్యోగాలను కల్పించాలి తదితర డిమాండ్స్‌తో ప్రచారం చేశారు.

### ఓట్ల పార్టీలను నిలదీయాలని కొనసాగిన ప్రజాసంఘాల చైతన్య యాత్ర

ప్రజా సంఘాల నాయకత్వాన ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను, పార్టీలను నిలదీద్దాం. ప్రజాస్వామిక తెలంగాణ సాధిద్దాం. అనే నినాదాలతో నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 5 వరకు జరిగే ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. అమరవీరుల స్థూపం గన్‌పార్క్ వద్ద అమర వీరులకు నివాళులు అర్పిస్తూ బస్సు యాత్రను ప్రారంభించారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌ను, టీఆర్ఎస్ పార్టీని, ఓట్ల కోసం వచ్చే వివిధ రాజకీయ పార్టీలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు కల్గించినప్పటికి 35 రోజుల పాటు 1500 గ్రామాలు బస్తీలు, పట్టణ కేంద్రాలలో ప్రజాచైతన్య యాత్రను కొనసాగించి ప్రజలలో చైతన్యాన్ని కల్గించారు. ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ప్రజా అసెంబ్లీ అనే మీటింగ్‌ను నిర్వహించి పరిచయ పత్రాన్ని విడుదల చేశారు.

దీనితో మావోయిస్టు ప్రభావిత 13 నియోజక వర్గాలైన భద్రాద్రి కొత్తగూడెం జయశంకర్, మహబూబాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో పోలీసులు మావోయిస్టులకు సహకరిస్తున్నారని ఒత్తిళ్ళు బెదిరింపులతో ప్రజలతో బలవంతంగా ఓట్లు వేయించారు. ఓట్ల బ్యాలెట్ల రక్షణగా మానవ కవచాలుగా ఆదివాసీ ప్రజలను, సంఘ సభ్యులను, మాజీ నక్సలైట్స్‌ను బలవంతంగా వుంచారు. ఓటు వేయకుంటే రేషన్ బియ్యం ఇతర సంస్కరణలు అందవనే ప్రచారం కల్పిస్తూ ప్రజలను అభద్రతకు గురి చేసి ఓట్లు వేయించుకొన్నారు. ప్రజలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం వుండి ప్రజల మౌళిక సమస్యలను పాలకులు పరిష్కరిస్తారనే భ్రమతో ఓట్లు వేయలేదు. ప్రజలకు ఈ వ్యవస్థపై నమ్మకం పోయి ఓట్ల బహిష్కరణ రాష్ట్రవ్యాప్తంగా పెరిగింది. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ జిల్లా మహబూబాబాద్‌లలో 55 శాతం మల్కాజ్‌గిరి జిల్లా (హైదరాబాద్)లో 40 శాతం మాత్రమే ఓట్లు పడ్డాయి. చివరికి రాష్ట్ర వ్యాప్తంగా 65 శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. గత సం॥ కంటే ఈ సంవత్సరం తక్కువ ఓట్లు పోలైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. మళ్లీ అదే ఎన్నికల సంఘం తెల్లవారగానే 73 శాతం ఓట్లు నమోదైనట్లుగా అనుమానాస్పదంగా ప్రకటించింది.

### హరితహారానికి వ్యతిరేకంగా ఫారెస్టు వాళ్ళను తన్ని తరిమిన ఆదివాసులు

భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, జయశంకర్, ఆదిలాబాద్ జిల్లాలలో హరితహారం పేరుతో ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూముల నుండి కేసీఆర్ ప్రభుత్వం ఫారెస్టు పోలీసులతో సంయుక్తంగా దాడులు చేస్తూ గెంటివేస్తుంది. వేసిన పంటలను ధ్వంసం చేశారు. దీనితో ప్రజా సంఘాల నాయకత్వాన ఏజెన్సీలో ఆదివాసి ప్రజలు మహిళలు, పురుషులు ఫారెస్టు వాళ్ళని లింగాల గ్రామంలో తన్ని తరిమారు. పోలీసుల నుండి రెండు తుపాకులు గుంజుకున్నారు. ప్రజలతో కంప్రమైజ్ అయిన తర్వాత పోలీసులకు తుపాకులు ఇచ్చారు. గంగారం మండలంలోని గంగారం, మడగూడెం గ్రామాల్లో పంట చేళ్ళను ధ్వంసం చేసిన ఫారెస్టు రెంజర్‌ను ఫారెస్టు వాళ్ళను మహిళలు, పురుషులు తీవ్రంగా కొట్టి తరిమారు. గుండాల మండలంలో చెట్టుపల్లి, చెంబునిగూడెం గ్రామాలలో పంట చేళ్లను ధ్వంసం చేయడానికి వస్తున్న ఫారెస్టు వాళ్ళని తన్ని తరిమారు. వాళ్ల వాహనాలను కాలబెట్టారు. ఇలా అనేక గ్రామాలలో ఆదివాసులు మిలిటెంట్‌గా కదులుతున్నారు. దీనితో ఆదివాసీ గ్రామాలపై పోలీసులు దాడులు చేసి చిత్రహింసలకు గురి చేసి జైళ్ళలో పెట్టారు. ఈ విధంగా ఎజెన్సీలో కేసీఆర్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతునప్పటికీ ఆదివాసీలు తమ మనుగడ కోసం, భూమి కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు కదులుతున్నారు.

### విప్లవ ప్రతిఘాతక ఫాసిస్టు సమాధాన్ దాడికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో నిరసన కార్యక్రమాలు, సభలు నిర్వహించి బంద్‌ను పాటించిన ప్రజలు

కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జనవరి 25 నుండి 31 వరకు ప్రచారం, సభలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం-తూర్పు గోదావరి, జయశంకర్, వరంగల్, కొమురంభీం, సింగరేణి జిల్లాల్లో సంఘాలు, మిలీషియా, పిఎల్‌జిఎ బలగాలు రాష్ట్ర, జిల్లా, ఏరియా కమిటీలు స్టేట్‌మెంట్స్, పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా, మీటింగ్‌ల ద్వారా ప్రచారం చేశాయి. జనవరి 31న వివిధ వర్గాల ప్రజలు బంద్‌ను పాటించారు. బంద్ సందర్భంగా పిఎల్‌జిఎ బలగాలు ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వాళ్ళ ప్రొక్లైన్‌ను ధ్వంసం చేశారు. ప్రజా సంఘాల నాయకత్వాన అర్బన్ నక్సల్స్ పేరుతో అరెస్టులు చేయడానికి వ్యతిరేకంగా, సమాధాన్ దాడికి వ్యతిరేకంగా వేయి మందితో జనవరి 28వ తారీఖున హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద సభను నిర్వహించి నిరసన తెలియజేశారు.

### బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేసిన ప్రజలు

బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి

**మహిళలపై రాజ్యహింసకు వ్యతిరేకంగా 100గ్రామాల్లో ప్రజలకు మహిళా దినోత్సవ సందేశం**

మార్చి 8 సందర్భంగా ఎంకేవీబీ డివిజన్‌లోని పెదబయలు, కటాఫ్ ఏరియాలలో 13 ప్రచార క్యాంపెయిన్ టీంల ద్వారా ప్రచారం, సభలు, ఊరేగింపులు నిర్వహించారు. కలిమెల ఏరియాలో పప్పులూరు, కుర్మనూరులో, అల్లూరుకోటలో ఊరేగింపు, సభలు జరిపారు. పెదబయలు ఏరియాలో కొంద్రు, తల్లాబు, తొల్లాలు, పప్పురమెట్ల, జాడిగూడ పాకెట్‌లలో బ్యానర్లు, ఎర్రజెండాలు ధరించి, ఊరేగింపులు, సభలు జరిపారు. కటాఫ్ ఏరియాలో తాబేరు, జొంత్రి, కొసంపుల్, దార్లబెడ, గురుశెట్టిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చివరలో కటాఫ్‌లో 50 గ్రామాలకు చెందిన 4 వేల మంది ప్రజలతో ఊరేగింపు నిర్వహించి, భారీ బహిరంగ సభ జరుపుకున్నారు. కోరుకొండ ఏరియాలో రోళ్ళగడ్డ, బలపం పంచాయితీలో 30 గ్రామాల ప్రజలు కలిసి దిగవజనబలో 3 వేల మందితో భారీ ఊరేగింపు జరిపి, చివరిగా బహిరంగ సభ జరిగింది. మార్చి నెలంతా సభలు, ఊరేగింపులు జరిగాయి. రాజ్యహింసకు వ్యతిరేకంగా ఐక్యంగా ప్రతిఘటించాలని, స్త్రీ, పురుష సమానత్వం కోసం పోరాడాలని విస్తృతంగా ప్రజల్లో ప్రచారం జరిగింది. 100కు పైగా గ్రామాల్లోని ప్రజలకు ఈ సందేశం అందింది.

**సాయుధ వ్యవసాయక విప్లవ కార్యకలాపాలు**

పెదబయలు ఏరియాలోని, చిట్టెంగరువు గ్రామంలో 30–35 కుటుంబాలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామంలో కూలి, పేదరైతాంగం అధికంగానే ఉన్నారు. గ్రామ పెత్తందారు నాయక్ ఆధీనంలో ఉన్న భూమిలో 15 ఎకరాల పొలం, 20 ఎకరాల చెలక భూమిని సంఘం నాయకత్వంలో స్వాధీనం చేసుకొని, భూమిలేని 20 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఆ భూములలో ప్రజలు సమిష్టిగా వ్యవసాయం చేస్తున్నారు.

కోరుకొండ ఏరియాలోని, రోళ్ళగడ్డ ఆదివాసీ గ్రామం. ఈ గ్రామాలపై ఆదివాసేతర పెత్తందారుల, రాజకీయ నాయకుల

---

5న హైదరాబాద్‌లో ఫిబ్రవరి 23న ఢిల్లీలో జరిగిన సదస్సులకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి ప్రజాసంఘాల నాయకత్వాన వేయి మంది వరకు ప్రజలు హాజరై నిరసనను తెలిపారు.

**చర్ల, శబరి ఏరియాలో వ్యవసాయక విప్లవ అభివృద్ధి కార్యక్రమాలు**

చర్ల, శబరి ఏరియాలో నిత్యనిర్బంధంలో ప్రజలు, పార్టీ ప్రజా సంఘాల నాయకత్వంలో తమ తమ గ్రామాలలో ప్రజలందరు కలిసి సమిష్టిగా భూమి సమతలికరణలో భాగంగా పొలం గట్లు, కుంటలు, చెరువులు పోచుకుంటూ అభివృద్ధి చేసుకుంటున్నారు. రామచంద్రపురం గ్రామంలో 50 కుటుంబాలు కలిసి సమిష్టిగా శ్రమలో పాల్గొని పొలం లేని 10 కుటుంబాలకు 10 ఎకరాలలో కట్టలు పోశారు. ఈ పనిని నెల రోజులు కొనసాగించారు. వీళ్ళు చేసిన మొత్తం పనిని లెక్కలు కడితే పది లక్షల రూ॥లు అయ్యింది. సమిష్టిగా కూరగాయల తోట పెట్టుకొని ఉపయోగించుకుంటున్నారు. ఎర్రబోరు గ్రామంలో 26 కుటుంబాలు కలిసి సమిష్టిగా 5 కుటుంబాలకు 5 ఎకరాలలో నెలరోజులు శ్రమ చేసి మడికట్లు నిర్మిచారు. దీని విలువ 5 లక్షల రూపాయలు ఉంటుంది. ఈ గ్రామంలో కూడా సమిష్టిగా కూరగాయల తోటలు పెట్టుకొని తమ అవసరాలు తీర్చుకుంటున్నారు. వెదురులంక గ్రామంలో 29 కుటంబాలు కలిసి 5 కుటుంబాలకు నెలరోజులు పని చేసి 5 ఎకరాలలో కట్టలు నిర్మించారు. దీని విలువ 5 లక్షలు వుంటుంది. ఈ గ్రామంలో కూడా సమిష్టి కూరగాయల తోటలు వేసుకొని ఉపయోగించుకుంటున్నారు. బండారుగూడెం గ్రామంలో 30 కుటుంబాలు సమిష్టిగా నెలరోజులు పని చేసి చెరువు (డ్యాం) నిర్మించుకున్నారు. దీని విలువ 2 లక్షల 50 వేలు ఉంటుంది. ఈ డ్యాం నిర్మాణం ద్వారా నీటి సమస్యను పరిష్కరించుకున్నారు. గొల్లగుప్ప గ్రామంలో 36 కుటుంబాలు కలిసి 3 లక్షల విలువ కలిగిన డ్యాం నిర్మాణం చేసుకున్నారు. సమిష్టిగా కూరగాయల తోటలు వేసుకొని వాడుకుంటున్నారు. అందాలపాడు గ్రామంలో 40 కుటుంబాలు కలిసి సాగునీటి, త్రాగునీటి కోసం నెలరోజులు శ్రమించి రెండు చెరువులు నిర్మించుకున్నారు. పొలం లేని 5 కుటుంబాలకు పొలం కట్టలు నిర్మించారు. సమిష్టిగా భావిని త్రవుకొని కూరగాయల తోటలు పండించుకుంటున్నారు. మొత్తం 10 లక్షల రూపాయల విలువ కలిగిన పనులు చేశారు.

పొంగుట్ట గ్రామంలో 60 కుటుంబాలు కలిసి 15 లక్షల విలువ కల్గిన పెద్ద చెరువు నిర్మాణం చేసుకున్నారు. 60 కుటుంబాలకు పొలం కట్టల నిర్మాణం చేసుకున్నారు. బిల్లుడుగుంపు గ్రామంలో 30 కుటుంబాలు కలిసి నెలరోజులు 10 కుటుంబాలకు సమిష్టిగా మడికట్లు పోయడం, కొందరికి చిన్నచిన్న కుంటలు నిర్మాణం చేశారు. ఈ పనుల విలువ 5 లక్షల రూపాయలు వుంటుంది. కొత్త పోడు భూములను కూడా చదును చేసుకున్నారు. దయ్యాలవాగులో 40 కుటుంబాలు సమిష్టిగా చిన్న కుంటలు 5 లక్షల విలువ కల్గినవి నిర్మించుకున్నారు. సంఘంపాడు గ్రామంలో 28 కుటుంబాలు కలిసి సమిష్టిగా 5 కుంటలు పోసుకున్నారు. వీటి విలువ 5 లక్షలు వుంటుంది. అల్లిగూడెం గ్రామంలో 12 కుటుంబాలు కలిసి 10 కుటుంబాలకు 10 ఎకరాలలో నెలరోజులు పని చేసి మడికట్లు నిర్మించారు. ఒక లక్ష 50 వేలు విలువ ఉంటుంది. వెంకటాపురం గ్రామంలో 30 కుటుంబాలు కలిసి సమిష్టిగా 5 కుటుంబాలకు 5 ఎకరాలలో కట్టలు పోశారు. వీటి విలువ 7 లక్షలు వుంటుంది.

ఇలా ప్రజలు పార్టీ నాయకత్వాన, మిలీషియా రక్షణలో ఐక్యమత్యంతో తమ స్వయం కృషితో 80 లక్షల విలువ కల్గిన వ్యవసాయ అభివృద్ధి పనులను చేసుకున్నారు. పార్టీ గ్రామాలలో భూముల సమస్యను పరిష్కరించడంతో ప్రజలు సంతోషంగా వున్నారు.

ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. గ్రామంలోని విప్లవ రైతుకూలీ, విప్లవ మహిళా సంఘాల నాయకత్వంలో 10 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని, భూమిలేని 15 కుటుంబాలకు పంపిణీ చేసారు.

కోరుకొండ ఏరియాలోని, సువ్వపల్లి గ్రామంలో, మొత్తం కువ్వి తెగకు చెందిన ఆదివాసి ప్రజలు నివసిస్తున్నారు.ప్రజలు తెగ పెద్ద నాయక్ ఆధీనంలో ఉన్న అటవీ భూములను, చెరువులను స్వాధీనం చేసుకొని సమిష్టి శ్రమ ద్వారా వాటిని బాగుచేసుకున్నారు. చెరువులో చేపల పెంపకం కూడా చేస్తున్నారు.

కటాఫ్ ఏరియాలోని జొంత్రి గ్రామం బలిమెల రిజర్వాయర్ నీటి అంచున వుండే ఆదివాసీ గ్రామం. డ్యాం నిర్మాణంతో ఇక్కడ సాగుభూములు ముంపుకు గురికావడంతో ప్రజలు నష్టపోయారు. కొంత మంది వలసపోయారు, కొన్ని కుటుంబాలు కూలీ పనులు కోసం వెళ్ళారు. ఆ గ్రామంలో సంఘం బలపడడంతో పెత్తందారులు భయపడి గ్రామాన్ని వదిలి వెళ్లగా, మరికొందరు సంఘానికి లొంగిపోయి గ్రామంలోనే ఉండిపోయారు. పెత్తందార్లకు చెందిన 15 ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని, భూములన్నిటినీ సాగులోకి తెచ్చారు. పండిన పంటను అందరికీ సమానంగా పంచారు. 2 సంווరాలు గడిచిన తరువాత గ్రామంలో మొత్తం భూములను కలిపి, సమిష్టి వ్యవసాయ క్షేత్రంగా మార్చారు.

కటాఫ్ ఏరియాలోని ఒంద్రుపల్లి పంచాయితీ కోడిగొంది గ్రామంలో భూములను సాగులోకి తెచ్చే లక్ష్యంతో శ్రమ సహకార టీంలను ఏర్పాటు చేశారు. విప్లవ భూ సంస్కరణలలో భాగంగా సంఘ నాయకత్వంలో భూమిలేని 7 కుటుంబాలకు 7 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరించి పంపిణీ చేశారు. అదే ఏరియాలో తోటగూడ గ్రామంలో ప్రజలు సమిష్టిగా 3 సంవత్సరాల క్రితం, సాగునీటి కోసం చెక్‌డ్యాంను నిర్మించుకున్నారు. 2018లో ఒక నెల రోజులు సమిష్టిగా భూమి చదును కార్యక్రమం చేపట్టి, 15 ఎకరాలు సాగులోకి తెచ్చి, సమిష్టి వ్యవసాయ క్షేతంలో కలిపివేశారు. మర్రిబెడ, కొండంజరి గ్రామాలలో భూమిని చదును చేసి, సాగుకు యోగ్యంగా తయారు చేసి, భూమిలేని 6 కుటుంబాలకు పంపిణీ చేశారు.

శ్రమ సహకార గ్రూపులు ఏర్పడి చేసిన కృషి ప్రజలకు అనేక రకాల ఫలితాలను ఇచ్చింది. వ్యవసాయ ఉపకరణాల సమస్య పరిష్కరించుకున్నారు. పని గంటలు పెంచుకున్నారు. సకాలంలో పంటలు వేసుకున్నారు. దిగుబడి పెరిగింది. వలసలు పోవల్సిన అవుసరం తగ్గింది. అర్ధాకలి సమస్య పరిష్కరించుకోగలిగారు. సహకార ధోరణి పెరిగి ప్రజల మధ్య ఐక్యత బలపడింది. 20 గ్రామాలకు సమిష్టి వ్యవసాయక్షేత్రాలు అభివృద్ధి చెందాయి. పంటల మార్పిడి అనుసరిస్తున్నారు. పోడు నుండి బయటకు వచ్చి భూమిని చదును చేసి, నీటిని నిల్వ ఉండే విధంగా సాగు భూములుగా మార్చారు. కూరగాయలు పండిస్తున్నారు. మార్కెట్‌పై ఆధారపడడం తగ్గింది. పశుశాలలు నిర్వహిస్తూ పశునష్టాన్ని తగ్గించుకున్నారు.

**వాకపల్లి మహిళలకు న్యాయం జరగాలనీ, దోషులను శిక్షించాలని పోరాడుతున్న ప్రజలు**

వాకపల్లి మహిళలకు న్యాయం జరగాలని విప్లవ మహిళాసంఘం నాయకత్వంలో 2018 జనవరిలో 10 పంచాయితీలకు చెందిన వందలాది గ్రామాల ఆదివాసీ ప్రజలు వాకపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించి, సభ జరిపారు. ఈ ర్యాలీకి 6 వేల మంది ప్రజలు హాజరైనారు. ఈ సభలో 1. మన్యంలోని పాడేరు ప్రాంతంలోనే విచారణ చేపట్టాలి. 2. విచారణకు నిర్బంధం లేని ఒక స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి. 3.బాధితులు కోరిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌నే నియమించాలి. 4. 2009లో బల్లుదూడ గ్రామంలో నలుగురు పోలీసులు, ఆదివాసీ మహిళలపై అత్యాచారం చేసిన ఘటనపై కూడా, విచారణ చేపట్టి దోషులను శిక్షించాలి. అని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఈ సందర్భంగా ప్రజలు 30 వేల రూపాయలు, 10 క్వింటాళ్ళ బియ్యం, పెద్ద ఎత్తున బట్టలు... తదితర వస్తువులను బాధితులకందించారు. పోలీసుల కూంబింగ్ నడుమ ప్రజలు అందరూ రహస్య పద్ధతులు పాటిస్తూ, ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ప్రజారక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకుని, సభను విజయవంతంగా జరుపుకున్నారు. బాధిత మహిళలు మీడియా ముందు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా మాట్లాడారు. ఈ సభ అనంతరం పోలీసులు ఏరియాలో భారీ సైనిక అభియాన్ చేపట్టారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసారు. వాకపల్లి పక్కనే నుర్మతి గ్రామంలో కొత్త పోలీసు క్యాంపు ఏర్పాటుచేసారు.

**విశాఖజిల్లా కోరుకొండ ఏరియా ప్రజల నిర్వహించిన మీడియా సమావేశం**

విశాఖ జిల్లా, కోరుకొండ ఏరియాలోని రాళ్ళగడ్డ, బలపం పంచాయితీలకు చెందిన సుమారు 50 గ్రామాలకు చెందిన 3వేల మంది ప్రజలు మార్చి 12న చెరువూరు గ్రామం వద్ద ఒక భారీ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి పత్రికా విలేకరులనూ, ఎలక్ట్రానిక్ మీడియాను పిలిపించి, వారి సమక్షంలోనే ప్రజలు తమ వైఖరిని బహిరంగంగా ప్రకటించారు. మా ప్రాథమిక అవసరాలను ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తీర్చడం లేదు. కాఫీ తోటలు, అడవి మీద హక్కు మాదే, హాస్పటల్, స్కూల్స్, మా ఉత్పత్తులను సంతకు తీసుకుపోయి అమ్ముకోవడానికి వీలుగా సింగల్ రోడ్ నిర్మాణం చాలన్నారు. వనరులను కొల్లగొట్టే భారీ రోడ్డు నిర్మాణాలు అవసరం లేదన్నారు. ప్రజల ప్రత్యామ్నాయ అభివృద్ధిని అడ్డుకోవద్దని హెచ్చరిక చేసారు.

**'ఆపరేషన్ వింజరి' పేరుతో పోలీసులు చేస్తున్న దాడులని అడ్డుకున్న పెదబయలు ప్రజలు**

ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ, జాంగూడ, వింజరి, గిన్నెలకోట పంచాయితీలలోని అనేక గ్రామాల ప్రజలు 2018, ఎప్రిల్ 16న తల్లాబు అనే గ్రామం వరకు ఊరేగింపుగా తరలివెళ్ళి 5వేల మంది ప్రజలతో బహిరంగ సభ జరిపి నిర్బంధాన్ని ఖండించారు. అక్రమ అరెస్టులను, గ్రామాలపై దాడులను నిలిపి వేయాలన్నారు. పోలీసు క్యాంపులు ఎత్తివేయాలన్నారు. కూంబింగులు చేయకూడదన్నారు. మహిళలపై అత్యాచారాలను వ్యతిరేకించారు.

పంట పొలాలకు కాలవలు, చెక్‌డ్యాంలు నిర్మించాలన్నారు. ఆస్పత్రులు, పాఠశాలలు కావాలన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. అడవిపై అధికారం ఆదివాసులదే, పీడిత ప్రజలదే అంటూ నినదించారు. మిలీషియా రక్షణ ఏర్పట్లతో సెంట్రీ, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఈ సభను విజయవంతం చేసారు.

# పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజాసంఘాలను కాపాడుకుంటున్న రాంగూడ ప్రజలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలో, నాయకత్వ నిర్మూలన లక్ష్యంతో, ఎ.పి గ్రేహౌండ్స్ బలగాలు, ఒడిశాలోని ఎస్.ఒ.జి బలగాలు, బి.ఎస్.ఎఫ్ బలగాలు సంయుక్తంగా, ఆలౌట్ ఆపరేషన్ పేరుతో, 2015 జనవరిలో భారీ సైనికదాడిని ప్రారంభించారు. ఈ దాడిని విజయవంతం చేసేందుకు, చాలా ముందునుండే, పకడ్బందిగా సన్నాహాలు చేసుకున్నారు. అయితే ఈ మొదటి ఆపరేషన్‌లో, ప్రజలు ముందే పార్టీని అప్రమత్తం చేయడంతో,పి.ఎల్.జి.ఎ కౌంటర్‌గా ముందస్తు దాడి చేయడం మూలంగాశత్రువు ప్లాను విఫలమయ్యింది.

ఆ తర్వాత 2015, 2016 సంవత్సరాల మధ్య మరికొన్ని డామినేషన్లు చేపట్టారు. అయితే ఎక్కువసార్లు ప్రజల మద్దతుతో పార్టీ వాటిని విఫలం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఎ.పి.ఎస్.ఐ.బి ఈ ప్రాంతంలో ఇంటలీజెన్సీని అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా కేంద్రీకరించి పని చేసింది. గ్రామాల నుండి బహిష్కరించిన లేదా పారిపోయిన ప్రజావ్యతిరేకులు, పోలీసు ఇన్‌ఫార్మర్‌లపై లక్షలు ఖర్చు చేసి, సమాచార సేకరణపై దృష్టి పెట్టింది. అదే సమయంలో టెర్రయిన్‌పై కూడా క్రమంగా పట్టు సంపాదించింది. పార్టీ, విప్లవ ప్రజా సంఘాల కార్యకలాపాలపై, దళాల పని విధానంపై నిఘా పెట్టింది. మన బలం, బలహీనతలను అంచనా కట్టింది. ఎ.పి–ఒ.ఎస్ పోలీసు ఉన్నతాధికారులు, ప్రతి నెల ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సమన్వయాన్ని మెరుగుపర్చుకున్నారు. సుమారు 2 సంవత్సరాలు, ఎ.పి.ఎస్.ఐ.బి (ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఇంటలీజెన్సీ బ్యూరో) అధికారులు ఒక టీంగా పని చేసి, టార్గెట్ విఫలం కాకుండా ఉండేందుకు అనేక సన్నాహాలు చేసుకున్నారు. అవకాశం వచ్చేదాకా నిరీక్షించారు. అక్టోబర్ 24, 2016న అవకాశం రాగానే, అత్యంత రహస్యంగా సంఘటనా స్థలానికి చేరుకొని, ఆకస్మికంగా విరుచుకుపడి, రాంగూడలో పార్టీకి భారీ నష్టాన్ని కల్గించారు. ఈ సందర్భంగా శత్రువు మనపై పెద్ద విజయాన్నే సాధించాడు. ఈ సంఘటనపై, దేశవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసన వ్యక్తమయింది. విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు, పౌరహక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు కదిలి సంఘటనపై నిజనిర్ధారణకు ఆ ప్రాంతానికి తరలివెళ్ళారు. ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానించి, అక్కున చేర్చుకొని, వాస్తవాలను నిర్భయంగా వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక వాదుల మద్దతుకు అభినందనలు తెలియజేశారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున అన్ని వర్గాల, సెక్షన్ల ప్రజలనుండి పార్టీని రక్షించుకోకుంటే ప్రజలకు నాయకత్వం వుండదనే భావన బలంగా వ్యక్తీకరించబడింది. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు సెక్షన్ల నుండి నిరసనలు వ్యక్తమయినాయి. ఇదే స్ఫూర్తితో, ఉద్యమ ప్రాంతంలోని ద్రోహులను గుర్తించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కొద్దినెలల కాలంలోనే ప్రజా వ్యతిరేకులు, విప్లవ ద్రోహులను గుర్తించి, ప్రజా పంచాయితీలు నిర్వహించి, శత్రువు చేసిన కుట్రలను బహిర్గత పరిచి, ద్రోహులను శిక్షించారు. ఈ క్రమంలోనే రాజ్య వ్యతిరేక చైతన్యాన్ని పెంచుకుంటున్న ప్రజలు, ఒడిశా ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల (పంచాయితీ, బ్లాక్, జిల్లా) ఎన్నికలను పూర్తిగా బహిష్కరించారు. అమరుల స్మారకార్థం, అనేక గ్రామాలలో స్థూపాలు నిర్మించారు. స్మారక భవనాలను నిర్మించి, వాటిలో అమరుల ఫోటోలను ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేశారు. వేలాది మంది ప్రజలు కదిలి, రాంగూడ అమరుల సంస్మరణ సభలు జరిపారు. అమరుల కుటుంబాలను ఆర్థికంగా, హార్థికంగా ఆదుకున్నారు. స్థానిక శత్రువులను రాజకీయంగా ఒంటరి చేశారు. దీనితో మొత్తం ప్రజలలో మరింత విప్లవ స్థైర్యం పెరిగింది.

శత్రువు రాంగూడలో పొందిన విజయాన్ని నిలబెట్టుకోవడం, స్వంత బలగాలను దెబ్బతినకుండా రక్షించుకోవడం, దెబ్బతిన్న ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను పునర్నిర్మించుకోవడం వగైరా కారణాల రీత్యా కొంత సమయం ఎలాంటి కూంబింగ్‌లకు దిగలేదు. అంటే మరో దాడికి సన్నాహాలు చేసుకునే పనిలో నిమగ్నం అయ్యాడు. 2017 నవంబర్‌లో కటాఫ్ ఏరియాలోని, గొనబెడ గ్రామంలో దళంతో పాటు, పై స్థాయి నాయకత్వం వుందనే పక్కా సమాచారంతో ఎ.పి గ్రేహౌండ్స్ బలగాలు రాత్రికిరాత్రే గ్రామాన్నీ, దళం మకాంను చుట్టుముట్టారు. ఒకవేళ దళం తప్పించుకుంటే, తిరిగి దెబ్బ తీసేందుకు, ఏరియా అంతా బలగాలను మోహరించారు. ఈ సందర్భంగా, అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసుల రాకను గమనించిన ప్రజలు, ఆ రాత్రికి రాత్రే అన్ని గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి, దళం కోసం వెదికారు. ఈ విషయాలు దళానికి తెలియనప్పటికీ, తన రోజువారి పద్ధతులలో తెల్లవారుజామున 4 గంటలకే మకాం ఖాళీ చేసింది. శత్రువు ఈ విషయాన్ని పసిగట్ట లేకపోయాడు. ఉదయాన్నే గ్రామంపైన, మకాంపైన దాడి చేశాడు. కానీ దళం తప్పించుకుందని అర్థమయి ఖంగుతిన్నాడు. తెల్లవారేసరికి దళాన్ని ప్రజలు కలుసుకోగలిగారు. అప్పటికే ఆ ప్రాంతమంతా (చిన్న పాకెట్) శత్రువు బలగాలు మోహరించి వున్నాయి. ఏ కొంచెం ఆలస్యం చేసినా దాడి జరుగుతుందని భావించిన ప్రజలు, దళాన్ని ఆ ప్రాంతం నుండి దూరంగా తీసుకెళ్ళాలని నిర్ణయించుకున్నారు. వందలాది మంది ప్రజలు రక్షణవలయంగా ఏర్పడి, తమ మధ్యలో దళాన్ని పెట్టుకొని, మైదానం దాటించి, మరో ప్రాంతానికి చేర్చారు. అదే రోజు ఉదయం, దారిలో వెళుతున్న ముగ్గురు మిలీషియా సభ్యులను ఎ.పి పోలీసులు అరెస్టు చేసి, ఈ విషయం ప్రజలకు అర్థం కానివ్వకుండా జాగ్రత్తపడ్డారు. ఒకరోజు తర్వాత పోలీసులు వాపస్ అవుతున్నప్పుడు వారి వెంట తీసుకెళ్ళారు. ఇది కొందరు ప్రజలు గమనించి ప్రజలందర్నీ అప్రమత్తం చేశారు. అప్పటికే పోలీసులు వెళ్ళిపోవడంతో, సుమారు 2వేల మంది ప్రజలు కుంతిలిపొద్దూరులో వున్న ఐ.ఆర్.బి (ఇండియన్ రిజర్వ్ బెటాలియన్) పోలీసు క్యాంపు ముందు బైఠాయించి, అరెస్టు చేసిన వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఐ.ఆర్.బి క్యాంపు పోలీసు అధికారులు మాత్రం, ఆ అరెస్టుతో మాకు సంబంధం లేదనీ, ఎ.పి వాళ్ళకే తెలుసని దబాయించారు. మీకు సంబంధం లేకుంటే ఇక్కడ నుండి ఖాళీ చేసి వెళ్ళాలని ప్రజలు మరో డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. పోలీసులు గేట్లు మూసుకొని బయటకు రాకుండా ఒక రోజంతా వున్నారు. ఆ తర్వాత ప్రజలు, ఈ క్యాంపు పోలీసులకు నదిగుండా పడవల ద్వారా వచ్చే సరుకుల సప్లైలను నిలిపివేశారు.

స్థానిక సంతలలో, దుకాణాలలో క్యాంపు పోలీసులకు సరుకులు అమ్మకూడదని నిర్ణయించి, అమలు చేశారు. దానితో ప్రభుత్వం, ఈ క్యాంపు బలగాలకు కోట్లు ఖర్చు చేసి, హెలిక్యాప్టర్ ద్వారానే సప్లైలు అందించాల్సిన పరిస్థితికి నెట్టబడింది. ఈ సందర్భంగా, దళాన్ని తమ దాడి నుండి రక్షించారనే కోపంతో, ఎ.పి గ్రేహౌండ్స్ పోలీసులు దకడపొద్దూరు గ్రామంపై దాడి చేసి, అక్రమంగా ఒక యువతిని పట్టుకొని తరలిస్తుండగా, ప్రజలు పోలీసులను 7,8 కిలోమీటర్ల వరకు వెంబడించి, ఆమెను విడిపించుకున్నారు.

2018 మే నెలలో, జొడాంబ పంచాయితీలోని, పాన్‌పొద్దూరు, పనస పొద్దూరు పరిసర గ్రామాలలో నాయకత్వం, దళం కదలికలు వున్నాయనే సమాచారం అందుకున్న ఎ.పి–ఒ.ఎస్ ప్రత్యేక పోలీసు బలగాలు మే 16, రాత్రి 12 గంటల సమయంలో (ప్రజలందరు నిద్రపోతున్నప్పుడు) ఎ.పి సరిహద్దుల వరకు వాహనాలలో వచ్చి దిగి, అక్కడి నుండి అనేక బ్యాచీలుగా విడిపోయి, వేరు వేరు దిశల గుండా ఈ ప్రాంతంలోకి ప్రవేశించాయి. ఈ విషయాన్ని మిలీషియా సెంట్రీలు గమనించి, ప్రజలను అప్రమత్తం చేశారు. దళం ఎక్కడుందో వారికి నిర్దిష్టంగా తెలియదు కానీ, పోలీసుల ప్రయాణ దిశను బట్టి, దళం పనసపొద్దూరు దిశలో వుండి వుంటుదని అంచనా వేసుకొని, వేగంగా సమాచారం అందించడానికి మోటారు సైకిళ్ళపై బయలు దేరారు. అయితే దారిలో అప్పటికే ముందుకు వెళ్ళిన పోలీసులు, వీరిని అడ్డుకొని వెనక్కి పంపారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజలు ట్రాక్టర్‌కు నాగళ్ళు అమర్చుకొని దుక్కిదున్నే పేరుతో బయలుదేరారు. వీరిని మరో బ్యాచీ అడ్డగించింది. అయినా ప్రజలు వారి ప్రయత్నం ఆపకుండా, మరో ట్రాక్టర్‌కు ట్రాలీ బిగించుకొని ఇసుక తీసుకువచ్చే పేరుతో బయలుదేరారు. ఇంకొక దిశలో మరికొందరు రిజర్వాయర్ గుండా పడవలు తీసుకొని బయలుదేరారు. ఈ ప్రయత్నాల ద్వారా ఉదయం 6 గంటలకు పనసపొద్దూర్ గ్రామ పరిసరాలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి, నదికి ఇరువైపుల మోహరించి వున్నారు. ట్రాక్టర్‌లో వచ్చిన ప్రజలలో కొద్దిమంది మట్టి తవ్వుతున్నట్లుగా నటిస్తుండగా, మరికొందరు ముందుకు కదిలారు. అయితే వీరిని కూడా పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. శతృవు కల్పించిన ఆటంకాల మూలంగా సకాలంలో పార్టీకి సమాచారం అందించలేకపోయారు. అక్కడికి 30 నిమిషాల దూరంలో వున్న పాన్‌పొద్దూరు గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో మన మకాం వుంది. మన మకాం సమాచారం నిర్దిష్టంగా శతృవుకు లేకపోయినప్పటికీ, ఒక బ్యాచ్ పాన్‌పొద్దూరు గ్రామాన్ని దాని పక్కనే వుండే మకాంను కవర్ చేస్తూ, 6:30 నిమిషాలకు మన సెంట్రీపోస్ట్ ముందుకు చేరుకుంది. శతృవు రాకను ముందే గమనించిన మన సెంట్రీ అప్రమత్తమై ఫైరింగ్ ప్రారంభించింది. దానితో పోలీసులు తేరుకొని ఫైరింగ్ చేస్తూనే, మన మకాం వైపు దూసుకు వచ్చారు. మరింత సమీపానికి రాగానే మనం మైన్‌పేల్చి, ఫైరింగ్ ఓపెన్ చేయగా శతృవు అడ్వాన్స్ అవ్వడం ఆగిపోయింది. దీనిని అవకాశంగా తీసుకొని మన బలగాలు సురక్షితంగా అక్కడి నుండి వెనక్కి తగ్గాయి. అప్పటికే మనకు సమాచారం ఇచ్చేందుకు బయలుదేరిన ఒక టీం రిట్రీట్‌లో వున్న మనకు కలిసింది. శతృవు ఏ దిశగుండా వచ్చింది? ప్రస్తుతం ఎక్కడ మోహరించి వున్నారనే సమాచారం ఇచ్చారు. మనకు త్రాగడానికి జావ, వండుకోవడానికి బియ్యం, వంట పాత్రలు సమకూర్చారు. మనం రిట్రీట్ అవుతున్న క్రమంలోనే మనపై హెలిక్యాప్టర్లు చక్కర్లు కొడుతూ, మన రిట్రీట్ దిశగా బలగాలను దింపడం ప్రారంభించాయి. అదే సమయంలో మన ఆచూకీని కనిపెట్టేందుకు డ్రోన్లు మనపై తిరగసాగాయి. ఈ సమయంలో బయట వున్న మన కామ్రేడ్స్ ప్రోద్భలంతో, మనకు ఆహారం అందించేందుకు ప్రజలు అనేక టీంలుగా అడవిలోకి వచ్చారు. అప్పటికే మనకు కలిసిన టీం ద్వారా సురక్షితంగా ప్రజల మద్దతుతో తప్పుకొనేందుకు అవకాశం వుందని తెలిసినప్పటికీ, ఆ మార్గంలో శతృవు సులువుగా అడ్డగిస్తాడనే అంచనాతో రిట్రీట్‌కు కఠినమైన మార్గన్ని ఎంచుకున్నాము. ఈ మార్గంలో ఎత్తయిన కొండలు, గుట్టలు వుండటంతో, అనుకున్న సమయానికి, అనుకున్న ప్రాంతానికి చేరలేకపోయాము. అప్పటికే రాత్రి 9 గం॥లయ్యింది. మనం చేరిన ప్రాంతం పోలీసు క్యాంపుకు 40 ని॥ల దూరంలో వుంటుంది. అప్పటికే అక్కడ ఒక పోలీసు బ్యాచీ మోహరించి వుంది. ఈ విషయాన్ని మన ఫార్మేషన్‌లో ముందున్న మిలీషియా కామ్రేడ్స్‌కు సంబంధించిన కుక్కలు పసిగట్టి, అనుమానాస్పదంగా పెద్దఎత్తున మొరిగాయి. మిలీషియా కామ్రేడ్స్ అదేమిటో నిర్ధారించుకోవడానికి రాళ్ళు విసిరారు. దానితో అక్కడ ఏవో కదలినట్లు అనిపించింది. ఒక ఎర్రని లైట్ వెలుగుతున్నట్లు కూడా అనుమానం కల్గింది. కాని అవి ఏమిటనేవి ఒక నిర్ధారణకు రాలేకపోయారు. వెనక్కి తిరిగి వెళ్ళటం చాలా కష్టంతో కూడుకున్న పని కావటంతో పాటు, మనం చేరుకునే ప్రాంతంలో పోలీసుల కూంబింగ్ జరిగే అవకాశం వుండటంతో తిరిగి అక్కడ నుండి రిట్రీట్ అవ్వాలనే ఆలోచనను ఉపసంహరించుకున్నాము. అనుమానం వచ్చిన విషయాలను క్లియర్ చేసుకోవాలనుకున్నాము. ఇందుకనుగుణంగా ఒక టీంను శతృవు విషయం క్లియర్ చేసేందుకు పంపాము. ఆ టీంను రెండుసార్లు పంపినప్పటికీ, ముందుకు పోకపోవటంతో సభ్యులను కొద్దిగా మార్చి, మరోసారి పంపడం జరిగింది. అప్పటికే రాత్రి 2 గం॥ల సమయం అయింది. ఈ ప్రయత్నాలన్నింటిని గమనిస్తూ, ఆంబుష్‌లో కూర్చొన్న పోలీసులు మన టీం దగ్గరకు రాగానే ర్యాపిడ్ ఫైర్ ఓపెన్ చేసారు. అప్పుడు మన టీంలోని ఒకరు అమరులు కాగా, మిగిలిన వాళ్ళు రిట్రీట్ అయ్యారు. దానితో వెనుదిరిగి అనివార్యంగా దిగిన కొండనే ఎక్కాల్సి వచ్చింది. నిద్రలేకపోవడం, అలసట, ముందురోజు అన్నం తినకపోవడంతో ఏర్పడిన నీరసంతోనే మన బలగాలు శక్తినంతా కూడగట్టుకొని వచ్చిన మార్గానే వెనక్కి వెళ్ళాల్సి వచ్చింది. సాయంత్రానికి ఒక గ్రామానికి చేరుకొని, నిరాయుధంగా వున్న మిలీషియా కామ్రేడ్స్‌ను ఆ గ్రామంలోనే ప్రజలలో భాగంగా, కలిసివుండే విధంగా ఏర్పాటు చేసి, తెల్లవారి దళం మరికొంత ముందుకు వెళ్ళి ఆగింది. అప్పటికే మూడురోజులయ్యింది. ఆ ప్రాంతమంతా పోలీసు బలగాలతో నింపివేసి, దారులు మూసివేసి, నీటి స్థలాల వద్ద బలగాలను మోహరించి, గ్రామాలను చుట్టుముడుతూ, మూడవరోజు సాయంత్రానికి పోలీసులు దళం మకాం సమీపం వరకు చేరుకున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, అప్రమత్తం చేయడంతో, అక్కడి నుండి దళం తప్పుకుంది. మనం వదిలి వచ్చిన మిలీషియా వున్న గ్రామాన్ని పోలీసులు చుట్టుముట్టారు. అప్పటికే దళానికి ఆహార ఏర్పాట్లకోసం అక్కడికి

వచ్చిన మరో ఎ.సి.ఎమ్ కూడా అదే గ్రామానికి చేరుకొని శత్రువు చుట్టివేతలో యిరుక్కుంది. ఆ రాత్రంతా పోలీసులు అక్కడే వుండి, ఉదయం గ్రామంలోకి వెళ్ళి, అందరినీ పరిశీలించి, అనుమానా స్పదంగా వున్న మిలీషియా సభ్యులను, ఎ.సి.ఎమ్‌ని అరెస్ట్ చేశారు.

గ్రామస్తులను ఎవరిని బయటకు వెళ్ళకుండా నిర్బంధించారు. అరెస్టు చేసిన వారిని సాయంత్రం వరకు అడవిలోనే ఇంటరాగేషన్ చేశారు. ఆ రోజు అడవిలోనే పడుకున్నారు. మరుసటిరోజు ఉదయానికి ఈ అరెస్టు వార్త అన్ని గ్రామాలకు చేరిపోయింది. కొన్ని గంటలలోనే ప్రజలు పనులు మానుకొని, మహిళలు వంటలు చేయడం కూడా బంద్ చేసి, అనేక గ్రామాల నుండి పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులు సుమారు 3వేల మంది పరుగెత్తుకుంటు వెళ్ళి, పోలీసులు వాపస్ కావడానికి (ఎ.పి–ఒ.ఎస్ సరిహద్దు) అవకాశం వున్న దిశలలో మోహరించారు. ఈ విషయాలు అర్థం అయిన పోలీసులు, విడివిడిగా వున్న బ్యాచీలను ఒకే చోటుకు పిలిపించుకొని, తొందరగా ఆ ప్రాంతం నుండి రిట్రీట్ కావడానికి వీలుగా ప్లాన్ చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని వెనకాల పెట్టుకొని, దారులను విడిచి, ప్రజలు లేని దిశ నుండి వేగంగా వెళ్ళడానికి ప్రయత్నం చేశారు. ఈ విషయం గమనించిన ప్రజలు కూడా అందరూ ఒక దగ్గరకు చేరుకున్నారు. రాళ్ళు, కర్రలు తీసుకొని పోలీసుల వెంట పడ్డారు. అదే సమయంలో ఎ.పి సరిహద్దు గ్రామల ప్రజలు కూడా, పోలీసులకు అడ్డు తిరిగారు. ఇలా అన్ని వైపుల నుండి ప్రజలు పోలీసులను చుట్టుముట్టి, “ఆగండిరా! మా ప్రాంతానికి ఎ.పి పోలీసులు ఎందుకు వచ్చారు? మా పిల్లలని అరెస్టు చేసే అధికారం మీకెవరిచ్చారు?” అంటూ పోలీసులపై దాడికి దిగారు. దీంతో భయపడ్డ పోలీసులు, ముందుగా టియర్ గ్యాస్‌షెల్స్ వేసి, ప్రజలను భయపెట్టి చెల్లాచెదురు చేయాలని చూసారు. కాని వాళ్ళు ఊహించిన దానికి భిన్నంగా, ప్రజలు మరింత కోపోద్రిక్తులై ‘మార్ పోలీస్‌కో మార్’ (చంపండి పోలీసులను) అంటూ ఒక్కసారిగా నినదిస్తూ రాళ్ళవర్షం కురిపించారు. ఖంగుతిన్న పోలీసులు తుపాకులు లోడ్ చేసి, ఫైరింగ్ ఓపెన్ చేశారు. ప్రజలు మరింత తెగింపుతో ముందుకు పరుగెత్తి వెంటపడటంతో, పోలీసులు కాలికి బుద్ధి చెప్పక తప్పలేదు. ఈ ప్రజల ప్రతిఘటనను చూసిన పోలీసులు, అరెస్టు చేసిన మిలీషియాను ముందే వదిలి వేశారు. వారితోపాటు అరెస్టయిన ఎ.సి.ఎమ్ అప్పటికే ఊగిసలాటతో ఉద్యమంలో కొనసాగుతున్నది. ఈ సందర్భంగా, రాజకీయంగా మరింత పతనమై, ప్రజలు లాక్కువచ్చినా రాకుండా, పోలీసులతోనే వెళ్ళి, ఆ తర్వాత సరెండర్ అయ్యింది. ఇది ప్రజలను కొంత నిరాశపర్చింది. అయితే తమకోసం పోరాడేవాళ్ళు, త్యాగం చేసేవాళ్ళే అసలైన నాయకులనీ, అటువంటివారికి మనపార్టీలో కొదవ లేదని సమాధానపడి, ధైర్యంగా, విజయంతో వెనుదిరిగారు.

ఈ సందర్భంగా లోపలికి వచ్చిన సాయుధ బలగాలను తిరుగు ప్రయాణంలో దెబ్బ తీసేందుకు, మన మిలీషియా కొన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, శత్రువు తృటిలో తప్పించుకున్నాడు. ఈ విధంగా ప్రజల నుండి, మిలీషియా నుండి ఎదురైన తీవ్ర ప్రతిఘటనను ఎ.పి. పోలీసు బలగాలు జీర్ణించుకోలేపోయాయి. దానితో వారి ఏజెంట్ల ద్వారా ప్రజలు సంతలకు కానీ, ఎ.పికి కాని వస్తే అరెస్టు చేస్తామని ప్రచారాలకు దిగారు. ఈ సంఘటన జరిగి వారం తిరగకముందే సరిహద్దుల్లో (ఒ.ఎస్–ఎ.పి) వున్న ముంచింగ్‌పుట్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ, బరడా గ్రామానికి చెందిన పోలీసు ఏజెంటు, గంజాయి వ్యాపారి ద్వారా కటాఫ్ ఏరియాలోని కొజ్జరిగూడ గ్రామ సంఘ నాయకుడిని, ఆయన తమ్ముడికి ఇవ్వాల్సిన గంజాయి డబ్బులను, తానే వస్తే ఆయన సమక్షంలో ఇస్తామని నమ్మించి మోసగించి, ఇంటికి రప్పించి పట్టుకున్నారు. ఈ వార్త కొన్ని గంటల్లోనే ఆంధ్ర–ఒడిషా గ్రామాలకు చేరిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కొద్ది మంది ప్రజలు, అదే రోజు స్టేషన్ గేటు ముందు బైఠాయించారు. మరుసటి రోజు ఉదయమే కటాఫ్ ఏరియా నుండి 700 మంది ప్రజలు 25 కిలోమీటర్ల దూరంలో వున్న ముంచింగిపుట్ పోలీసుస్టేషన్‌కు బయల్దేరారు. రాబోయే ప్రమాదాన్ని పోలీసులు ముందుగానే పసిగట్టి, ప్రజలు పోలీస్‌స్టేషన్‌కు చేరడానికి కొద్ది నిమిషాల ముందే అరెస్టయిన వారిని బేషరతుగా విడుదల చేశారు. శత్రువు ఎంతో బలసంపన్నుడుగా కనబడినా, సంఘటిత ప్రజల శక్తి ముందు వ్యూహాత్మకంగా కాగితపు పులేనని ఋజువు అయ్యింది. పార్టీని, పి.ఎల్.జి.ఎని, ప్రజా నిర్మాణాలను కంటికి రెప్పలా కాపాడుకోవడంలో ప్రజలే నిజమైన ఉక్కుకోట అని ఈ సంఘటనలు ఋజువు పరుస్తున్నాయి. వారే రేపటి చరిత్రను నిర్మిస్తారు కూడా.

---

*43వ పేజి తరువాయి...*

జిల్లా)లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జూన్ 25వ తేదీన బోలంగిర్, బర్గఢ్, మహాసముంద్ జిల్లా బంద్‌ను నిర్వహించారు. బంద్ సఫలం అయ్యింది.

కలహండి–కందమాల్–బోద్ధ్–నయాగఢ్ (కెకెబిఎన్)

2017 చివర్లో ఉర్లదని పోలీసు క్యాంపు ఏర్పాటుకు నిరసనగా గ్రామప్రజలు ధర్నా చేశారు. కలహండీ జిల్లా ఉర్లదని పంచాయితీ గ్రామంలో కొద్ది దూరం తేడాలతో రెండు నూతన సీఆర్‌పిఎఫ్ పోలీసు క్యాంపులను పెట్టారు. క్యాంపులో పోలీసులు కూంబింగ్స్ పేరుతో మహిళల్ని, ఆదివాసులను వేధించడానికి నిరసనగా, పోలీసు క్యాంపును ఎత్తివేయాలనీ కోరుతూ 2017 డిసెంబర్‌లో ఉర్లదని పంచాయితీ రోడ్డుపై వంద మంది ప్రజలు ధర్నా చేశారు.

2018 మే 13వ తేదీన సుద్రుకుంప (కందమాల్)లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కామ్రేడ్స్ అమరులైనారు. వీరి హత్యాకాండకు నిరసనగా జూన్ 26వ తేదీన కెకెబిఎన్ బంద్‌కు పిలుపు ఇవ్వగా, కందమాల్ జిల్లాలో బంద్ జరిగింది. బలిగుడా–మదన్‌పూర్ రాంపూర్ రోడ్డును చెట్లు నరికి అడ్డుకున్నారు.

విస్థాపన వ్యతిరేక ఉద్యమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దాడులు, అణచివేత, అరెస్ట్‌లకు నిరసనగా 2018 జూన్ 25వ తేదీన ఒడిషా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, బిబిఎం, ఎంఎన్, కెకెబిఎన్, బిజిఎన్‌లలో బంద్ విజయవంతం అయ్యింది. ప్రధాన పట్టణాల్లో అన్ని షాపులు, బస్సులను బంద్ చేశారు. బంద్ సందర్భంగా పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్ల ద్వారా ప్రజల్లో రాజకీయ ప్రచారం చేయగలిగాం. ఈ రాష్ట్రవ్యాపిత బంద్ ద్వారా ఒడిశాలలో కొనసాగుతున్న అనేక విస్థాపిత వ్యతిరేక ఉద్యమాల మధ్య సంఘీభావం పెరిగింది. స్థానికంగా ఉన్న విస్థాపిత వ్యతిరేక పోరాట ప్రజలు అనేక ప్రాంతాల్లో సభలు నిర్వహించుకున్నారు.

# ఒడిశాలో ప్రజా పోరాటాలు – నిర్బంధం – ప్రతిఘటన

**బాసధార–ఘుంసరా–నాగావళి (బిజిఎన్)లో స్థానిక పంచాయితీ ఎన్నికల బహిష్కరణ (2017 ఫిబ్రవరి)**

రాయగఢ్–కలహండి జిల్లాలోని నియంగిరి ప్రాంతంలో నిర్బంధం, ఎన్‌కౌంటర్స్‌కి నిరసనగా, జైలులోని కామ్రేడ్స్ విడుదల కోరుతూ, త్రిలోచన్‌పూర్–పార్సెల్లీ పంచాయితీల్లోని 15 గ్రామాల్లో ఎన్నికలను బహిష్కరించారు. ఈ గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వ సంస్కరణలను వ్యతిరేకించారు. ప్రజలు విప్లవ ప్రజా కమిటీల్లో సమీకృతం అవుతున్నారు. కలహండీ జిల్లా మూసనాల్ పంచాయితీలోకి 8 వార్డ్‌ల ప్రజలు తమ రోజువారీ సమస్యలను ముందుంచి, ఎన్నికలను బహిష్కరించారు.ఫిబ్రవరి 15న రాయగఢ్, కలహండీ జిల్లాల్లో ఇచ్చిన బంద్ పిలుపు సఫలమైంది. రాయగఢ్ జిల్లా డొంగని గ్రామం నుంచి పోలింగ్ బూత్‌కు వెళుతున్న పోలీసులపై పిఎల్‌జిఎ జరిపిన ఆంబుష్‌లో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు.

**ప్రజా సమస్యలపై పోరాటాలు**

2017లో ప్రజలను విస్థాపితం చేయడాన్ని, నిర్బంధాన్ని, నిరసిస్తూ, విస్థాపన వ్యతిరేక పోరాటంలో పాల్గొంటున్న ప్రజలపై నియంగిరి, కుండ్వల్‌మాలీలో రోడ్ల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ, నూతనంగా పోలీసు క్యాంపుల నిర్మాణం ప్రతిపాదనలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజలు, వివిధ ఐక్యకార్యాచరణల ద్వారా పలు మీటింగ్‌లు నిర్వహించారు. ఇందులో 500 నుంచి 5 వేల మంది వరకు ప్రజలు పాల్గొన్నారు. 2017 సెప్టెంబర్–అక్టోబర్ తుఫాన్, వరదల్లో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కలహండీ జిల్లాలో ఆరు పంచాయితీల్లో 2000 మంది ప్రజలు కలెక్టరు ఆఫీస్‌ను ఘెరావ్ చేశారు. మరొకసారి 2 పంచాయితీల్లో 300 మంది ప్రజలు బ్లాక్ ఆఫీస్‌ను ఘెరావ్ చేశారు. కలహండీ జిల్లాలోని ఒక బ్లాక్‌లో 300 మంది ప్రజలతో హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా బహిరంగ సభ నిర్వహించారు. 2017 డిసెంబర్‌లో నియంగిరిలో ప్రజలు భాజపా గోమాంస నిషేధాన్ని వ్యతిరేకిస్తూ, మూడు వందల మందితో బీఫ్ ఫెస్టివల్ జరుపుకున్నారు. నియంగిరి ప్రజలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, మోడీ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాట్లాడారు. ఆదివాసీ సంస్కృతి, ఆహారపు అలవాట్లను రక్షించుకునేందుకు పోరాడతామని ప్రకటించారు.

ఆదివాసీ ప్రాంతాల్లో, అధిక విస్థాపన సమస్య ఉన్న రాయగఢ్, కలహండి జిల్లాల్లో ప్రకృతి సంపదలను దోచుకోవడానికి పాలక వర్గాలు రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నాయి. కడు పేదరికం ఉండి, సాంస్కృతికంగా ఎలాంటి మార్పులు చోటు చేసుకోని ఈ ప్రాంతాల్లో వందల కిలోమీటర్ల విశాలమైన నాలుగు లైన్ల రహదార్ల నిర్మాణాన్ని చేపట్టాయి. ఈ రోడ్ల నిర్మాణం వల్ల లోతట్టు ఆదివాసీ ప్రాంతాల్లో అడవి తరిగిపోవడం, ప్రకృతి సంపద నష్టపోవడం లాంటి వినాశకర పరిణామాలపై పార్టీ వైపు నుండి విస్తృతంగా ప్రజల్లో ప్రచార క్యాంపెయి జరిగింది. చాలా చోట్ల ప్రజలు రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకున్నారు. కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణాన్ని వాహనాలు ధ్వంసం చేయడం ద్వారా అడ్డుకున్నాం. రాయగఢ్ జిల్లా నియంగిరిలో తాత్కాలిక పోలీసు క్యాంపు నిర్మాణం చేసి, పార్సెల్లీ నుండి కళ్యాణ్‌సింగ్‌పూర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీన్ని ప్రజలే కదలి నిరసన తెలిపారు. తాత్కాలిక పోలీసు క్యాంపును ధ్వంసం చేశారు. 2017 మార్చిలో కుండ్వల్‌మాలీలో రోడ్డు నిర్మాణంలో ఉన్న 7 వాహనాలను దగ్ధం చేసి అడ్డుకున్నారు. 2018 జనవరిలో కలహండి జిల్లా కాన్‌కుట్రు పంచాయితీలో ఉన్న రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అయినా, రోడ్డు నిర్మాణాన్ని ఆపకపోవడంలో 8 వాహనాలను దగ్ధం చేశారు. 2017 ఏప్రిల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఒడిశా రాకకు నిరసనగా రాయగఢ్ జిల్లా అంబదొలా రైల్వే స్టేషన్‌లో రైల్వే బోగిని ప్రజా గెరిల్లాలు ధ్వంసం చేశారు. రైల్వే మాస్టర్ దగ్గర నుండి 2 వాకీటాకీలను స్వాధీనం చేసుకున్నారు.

**క్రశర మాఫియా, ఎ1 కాంట్రాక్టర్, ప్రజావ్యతిరేకి టునాదాస్‌ను అంతమొందించిన పిఎల్‌జిఎ**

కలహండి జిల్లాలో, భవానీపట్న, చుట్టుపక్కల జరుగుతున్న రోడ్ల నిర్మాణంపై టునాదాస్ అజమాయిషీ ఉండేది. పెద్ద క్రశర మాఫియా వ్యాపారి. కర్లపాట్, కుండ్వల్‌మాలిలో మన ఉద్యమం ఉంటే వాడికి ప్రమాదం కాబట్టి అక్కడి గ్రామాల్లో మనకు సహకరించే వారిని బెదిరించేవాడు, దాడులు చేయించేవాడు. పని చేసే లేబర్‌కు డబ్బులు కూడా చెల్లించేవాడు కాదు. అలాగే చిన్న కాంట్రాక్టర్‌లను వేధించేవాడు. వీడి వేధింపులకు చిన్న వ్యాపారులు, చిన్న కాంట్రాక్టర్‌లు, పీడిత ప్రజలు విసిగిపోయారు. వీడిపై రెండు సార్లు పిఎల్‌జిఎ దాడి చేసింది కానీ తప్పించుకున్నాడు. ప్రజల సహకారంతో 2018 ఫిబ్రవరిలో వీడిని మన పిఎల్‌జిఎ కర్లపాట్ అటవీ ప్రాంతంలో చంపివేసింది. దీనితో పీడిత ప్రజల్లో సంతోషం వ్యక్తమైంది. పోలీసు నిర్బంధానికి నిరసనగా, బడా కాంట్రాక్టర్‌లు, బడా వ్యాపారుల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు సంఘటితం అవుతున్నారు.

కుందిలీ బాలికపై పోలీసుల అత్యాచారం – హత్యకు నిరసనగా ధర్నా

కోరాపుట్ జిల్లా ఎస్ఓజి పోలీసులు కుందిలీ గ్రామ బాలికపై అత్యాచారం చేశారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాపితంగా నిరసన వ్యక్తం అయింది. పోలీసుల వేధింపులకు తట్టుకోలేక ఆ బాలిక ఆత్మహత్య చేసుకున్నది. ఇది ముమ్మాటికీ పోలీసుల హత్యేనంటూ దీనికి ప్రభుత్వం, ఎస్ఓజి పోలీసులే బాధ్యత వహించాలని, దీనికి బాధ్యులైన వారిని శిక్షించాలనీ కోరుతూ, 2018 జనవరి 29న నియంగిరి మహిళా సంఘం నాయకత్వంలో మున్నీగుడాలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలో 500 మంది ప్రజలు హాజరయ్యారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ రెండు గంటల సేపు రోడ్డుపై బైఠాయించారు.

నియంగిరిలో 2018 మార్చి–ఏప్రిల్‌లో ప్రతిఘటనతో పాటు, ఇన్‌ఫార్మర్స్‌ను శిక్షించే క్యాంపెయిన్ జరిగింది. ఇందులో భాగంగా 2018 ఏప్రిల్ 8న జరిపిన ఆంబుష్‌లో 1 డివిఎఫ్ (డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్) పోలీసు మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు. ఇది ప్రజల్లో మంచి ప్రభావం వేసింది. కొంత వెసులుబాటు లభించింది. నియంగిరిలో ఇన్‌ఫార్మర్స్‌ను అరెస్ట్ చేసి, 16 గ్రామాల ప్రజల ముందు ఉంచారు. ఈ సభకు 200 మంది వరకు ప్రజలు హాజరయ్యారు. ఇన్‌ఫార్మర్స్‌లో కొందర్ని దేహశుద్ధి చేశారు. నలుగురిని గ్రామ బహిష్కరణ చేసి, మిగతా వారిని హెచ్చరించారు.

మన ప్రతి చిన్న కదలిక కూడా శత్రువుకు వెంటనే చేరేంతగా ఉన్న పకడ్బందీ శత్రు ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్ కళ్ళుగప్పి పటిష్టమైన, నిర్దిష్ట ప్లానింగ్‌తో 10,15 గ్రామాల్లో మన పీఎల్‌జీఏ బలగాలు విస్తరించి ఏకకాలంలో ప్రచార క్యాంపెయిన్ నిర్వహించి, నియంగిరిలో 2018 మే1న మార్క్స్ ద్విశత జయంతి, మేడే జరిపారు. ఇందులో 500 మంది ప్రజలు పాల్గొన్నారు.

**రాజకీయ ప్రచారం**

మహానది జలాలపై అక్టోబర్ 21న కలహండీ, కందమాల్, బౌద్ధ్, రాయగఢ్, నయాగఢ్ జిల్లాల్లో బంద్‌కు పిలుపునిచ్చారు. మహానది జలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని బహిర్గతపరుస్తూ ఛత్తీస్‌ఘడ్–ఒడిశాల్లో మహానది నీళ్లను పరిశ్రమలకు కాకుండా, సాగు, తాగు కొరకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ విషయాన్ని పోస్టర్లు, కరపత్రం, బ్యానర్ల ద్వారా ప్రచారం చేసాం. బంద్ చాలా ప్రాంతాల్లో సఫలం అయ్యింది. రాష్ట్రవ్యాపితంగా రైతాంగం వివిధ రైతాంగ సంస్థల ద్వారా తమ సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నారు. కొన్ని చోట్ల మిలిటెంట్ ఆందోళనలు కూడా జరిగాయి. ఈ పోరాటాలకు మద్దతిస్తూ ప్రచారం జరిగింది.

**మైన్‌పూర్ – నువపడా డివిజన్‌లో పెరిగిన నిర్బంధం**

ఈ డివిజన్‌లో గతంతో పోల్చితే నిర్బంధం పెరిగింది. 'సమాధాన్' వ్యూహాత్మక దాడిలో భాగంగా పార్టీని నిర్మూలించే లక్ష్యంతో ప్రజలపై, దళాలపై విచ్చలవిడిగా కాల్పులు జరుపుతున్నారు. ప్రజలను అరెస్టులు చేస్తున్నా. మే 11న గోబ్రా ఏరియా కమిటీ కార్యదర్శి కా.సేవక్‌ను పట్టుకుని చందన్‌బారా గ్రామంలో (గరియాబంద్ జిల్లా) కాల్చి చంపారు. దీనికి నిరసనగా మైన్‌పూర్–నువపడా డివిజన్‌లో పోస్టర్‌లు, బ్యానర్‌ల ద్వారా ప్రచారం చేశారు. మార్చి 26న బోడెన్ సంతకు వెళ్లివస్తున్న సున్నబేడా గ్రామస్తులు సుమిత్ర, మోక్రమ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌లకు నిరసనగా 200 మంది ప్రజలు ధర్నా చేశారు. ఆ తదుపరి మోక్రమ్‌ను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. సుమిత్రను సరెండర్‌గా చూపించి, పోలీసులతో ఉంచుకున్నారు. ఈ బూటకపు సరెండర్‌ను వ్యతిరేకిస్తూ, సుమిత్రను విడుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. పార్టీకి సహకరిస్తున్నారనే నెపంతో సున్నబేడాలో కుడిపేను గ్రామ దుకాణదారు పచాన్‌ను 2018 మార్చి8న అరెస్ట్ చేసి జైలుకు పంపారు. జంగల్–జమీన్ కమిటీ సభ్యుడు చచేన్ మాఝీని నవంబర్ 2017లో అరెస్ట్ చేసి తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపారు. నూతనంగా వచ్చిన నువపడా యస్.పి సున్నబేడాలో 116 మంది మావోయిస్టులు ఉన్నారని ప్రకటించాడు. ఇందులో డాక్టర్లు, టీచర్లు, వ్యాపారస్తులు, యువకులు, ఇతర ప్రజా సంస్థల్లో పని చేస్తున్న వారి పేర్లను ప్రకటించి భయభ్రాంతికి గురి చేస్తున్నాడు. ఈ క్రమంలో బోడెన్ గ్రామంలో, ఇతర గ్రామాల్లో ప్రజల్ని కొట్టారు.

**సుక్కాల్‌ను పోలీసులు అరెస్టు చేసి హత్య చేసారు**

ఏప్రిల్ 19 (2018)న బైసదని గ్రామస్తుడు సుక్కాల్ సాయిని ఎస్‌పి పిలిచి అరెస్ట్ చేశారు. ప్రజలు పోలీసు అధికారులను ప్రశ్నించగా, సుక్కాల్ సాయి ఆచూకీని చెప్పకుండా, మావోయిస్టులే తీసుకువెళ్లారని ప్రచారం చేశారు. 40 సంవత్సరాల వయస్సు కలిగిన సుక్కాల్ సాయి కమ్మర్ సమాజ్ సంస్థ నాయకుడు. ఎంతో కాలంగా కమ్మర్ సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. అలాగే ప్రభుత్వం నియమించిన మలేరియా వర్కర్, ప్రజలకు వైద్యం చేసే ప్రజల డాక్టర్‌గా మన్ననలను పొందాడు. ఇతనికి భార్య, పది నెలల పాప ఉంది. సుక్కాల్‌సాయిని మాయం చేసిన పోలీసులపై ఎస్‌పిపై ఆయన కుటుంబ సభ్యులు ప్రజల సహకారంతో కేసు పెట్టారు. దీన్ని పోలీసులు స్వీకరించలేదు. సుక్కాల్‌సాయిని పోలీసులు మాయం చేయడానికి నిరసనగా, ఆయన ఆచూకీని తెలపాలనీ, చంపితే, శవాన్ని తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2018 ఏప్రిల్ 30న కమ్మర్ సమాజ్ ప్రజలు 500 మంది బోడెన్ బ్లాక్‌లో ధర్నా చేశారు. మే నెలలో నువపడలోని 5 బ్లాక్‌లకు చెందిన ప్రజలు వెయ్యి మంది నువాపడా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. జూన్ 7న ఆయన కుళ్లిపోయిన శవం సున్నబేడాలో లభ్యమయింది. పోలీసులే విపరీతంగా చిత్రహింసలు పెట్టి చంపి, పడవేశారు. ఆ తర్వాత, కూంబింగ్ సమయంలో కుళ్లిన శవం దొరికింది అని పోలీసులు ప్రకటించారు. ప్రజల ప్రతిఘటన వల్ల భీతిల్లిన పోలీసులు చివరికి సుక్కాల్ సాయి ఆచూకీ చెప్పక తప్పలేదు. ప్రజా పోరాటం ద్వారా పోలీసుల హత్యాకాండ బహిర్గతమయింది. 2017 మే 20న కోయల్‌బీతర్ (నువపడా) గ్రామ ప్రజలపై ఎస్‌ఓజి పోలీసులు విచ్చలవిడిగా కాల్పులు జరిపి ఇద్దరు గ్రామస్తుల్ని తీవ్రంగా గాయపర్చారు. వీరిని మిలీషియా కమాండర్‌లుగా తప్పుడు ప్రచారం చేశారు. బిద్యో చిందాకు ఛాతీలో, శతృఘ్న చిందాకు నడుముకు తూటా తగిలి గాయం అయ్యింది. వీరి అరెస్ట్‌కు నిరసనగా బోడెన్ బ్లాక్‌లో వందలాది మందితో నువపడాలో వెయ్యి మంది ప్రజలతో ప్రదర్శన జరిగింది.

**ప్రజల ప్రతిఘటన**

2018 ఏప్రిల్ 16వ తేదీన దోబాఘూచ్ గ్రామస్తుడు, బైసదని పంచాయితీ మాజీ సర్పంచ్ ప్రజా వ్యతిరేకి అయిన హీరా సింగ్ మాఝీని పిఎల్‌జిఎ కాల్చి చంపింది. వీడు ఆ పంచాయితీలో ఎంతో మందిని ఇన్‌ఫార్మర్స్‌గా తయారు చేసి, పోలీసులకు సమాచారం ఇచ్చే ఒక వ్యవస్థను తయారు చేశాడు. వీడి తమ్ముడు గజపతి మాజీ కూడా ఇన్‌ఫార్మర్. వీడిని 2015లో చంపారు. నిర్బంధానికి నిరసనగా, అరెస్టులు, బూటకపు హత్యలకు నిరసనగా పిఎల్‌జిఎ ప్రతిఘటించింది. ఇందులో 2018 ఫిబ్రవరి 25న కోలీభితర్‌లో ఆంబుష్ చేసింది. ఈ ఆంబుష్‌లో ఇద్దరు ఎస్‌ఓజి పోలీసులు గాయపడ్డారు. 2018 మే 1వ తేదీన ఆమమోరా ఘాటీపైన (ఛత్తీస్‌ఘడ్) పిఎల్‌జిఎ జరిపిన ఆంబుష్‌లో ఇద్దరు సీఆర్‌పిఎఫ్ పోలీసులు చనిపోయారు. 7మంది పోలీసులకు గాయాలయ్యాయి. తీవ్ర నిర్బంధం మధ్య ఈ చర్యలు ప్రజల్ని ఎంతో ఉత్తేజపరిచాయి.

బోలాంగిర్–బరగఢ్–మహాసముంద్ (బిబిఎం)

2017లో బోలాంగిర్ జిల్లా సాలేపల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కామ్రేడ్స్ అమరత్వానికి కారణం అయిన సాలేపల్లి గ్రామ దుకాణదారుడు, ఇన్‌ఫార్మర్ విజయ్ సాహును 2018 మార్చ్ 18న పిఎల్‌జిఎ కాల్చి చంపింది. రైతాంగ సమస్యలకు మద్దతుగా, నిర్బంధానికి నిరసనగా, దళితులపై బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదుల దాడులకు వ్యతిరేకంగా బోలంగిర్, బర్గఢ్, మహాసముంద్‌లో పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాల ద్వారా రాజకీయ ప్రచారం చేశారు. 2018 మే 13వ తేదీన దుదుకమల్ (బోలంగిర్

*తరువాయి... 41వ పేజీలో*

## భూముల కోసం పోరాటం



తెలంగాణలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రైతాంగం భూ పోరాట కమిటీలను ఏర్పాటు చేసుకొన్నారు. వివిధ జిల్లాలలోని (వరంగల్ అర్బన్, మంచిర్యాల, జనగామ, పెద్దపల్లి, గద్వాల) గ్రామాలైన ధర్మవరం, కాన్‌కూర్, కోల్‌కొండ, కూనవరం, కన్నారం తదితర గ్రామాలలో రైతాంగం కదిలి ప్రభుత్వ పంచరాయి, పోరంబోకు భూములలో జెండాలు పాతి అక్రమించుకున్నారు. 2018 సం॥రంలో దాదాపు 3,280 ఎకరాలను సాంప్రదాయక ఆయుధాలతో వందలాది మంది స్త్రీ, పురుషులు, పిల్లలు కదిలి ఊరేగింపుగా వెళ్లి జెండాలు పాతి అక్రమించుకున్నారు. భూములు అక్రమించుకున్న రైతాంగం మీద ఆ తర్వాత పోలీసులు అక్రమ కేసులు పెట్టి జైళ్ళకు పంపారు. అయినప్పటికీ వారు భూ పోరాటాలను కొనసాగిస్తున్నారు.

## చర్ల ఏరియాలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రచారం చేస్తూ సభను జరుపుకున్న ప్రజలు

చెన్నాపురం పంచాయితీలో 2019 మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవాన్ని జరుపుకున్నారు. సుమారు 250 మంది ప్రజలు పాల్గొన్నారు. వీరిలో 150 మంది మహిళలు వున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో సగం వున్న మహిళల బ్రతుకులు మరింత అధ్వాన్నంగా వున్నాయని ఆదివాసి ప్రాంతాల్లో రీతిరివాజుల పేరుతో తెగపెద్దల పితృస్వామ్య కట్టుబాట్లతో అణచివేస్తుంటే, దేశంలో వర్గం, కులం, మతం పేరుతో బ్రాహ్మణీయ హిందూ మతోన్మాద, భూస్వామ్య విధానం సామ్రాజ్యవాదంతో కలిసి ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా మహిళలను అణచివేస్తూనే, మహిళలకు నామమాత్రపు హక్కులు కల్పిస్తూ మహిళల భాగస్వామ్యం లేకుండా చేస్తున్నారు. ఆదివాసి ప్రాంతాలలో ఖనిజ సంపదను దోచుకొంటూ ఆదివాసి మహిళలపై అత్యాచారాలు చేస్తూ, బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్యలు చేస్తున్నారని వక్తలు ప్రసంగించారు. నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభకు హాజరైన మహిళలు బలవంతపు పెళ్లిలకు, బహు భార్యత్వానికి వ్యతిరేకంగా, ఆస్తిలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, ప్రతి పనిలో పురుషులతో పాటు సమాన హక్కులు, సమాన వేతనం ఇవ్వాలని, రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడుదామని నినాదించారు. మిలీషియా రక్షణలో ఆట పాటలతో సభను విజయవంతం చేసారు.

నేటి సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని "చిన్న పిల్లల నుంచి మొదలు ముసలి వాళ్ళపై" అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ప్రేమ, కులం, మతం పేరుతో మహిళలు మోసపోతున్నారు. హత్యలకు గురవుతున్నారు. సమాజం మారితేనే ఈ పరిస్థితులు మారుతాయంటు, ఈ రోజు కొనసాగుతున్న విప్లవంలో మహిళల భాగస్వామ్యం పెరిగినపుడే మహిళా విముక్తి జరుగుతుందని అంటూ మార్చి 8న శ్రామిక మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పత్రికలకు లేఖలు విడుదల చేశారు.